


# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 96 వెల : 4 శుక్రవారం 21 మార్చి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

# బెట్టింగ్ యాప్స్‌లో కీలక పరిణామం

## టాలీవుడ్ ప్రముఖులపై కేసు నమోదు



**హైదరాబాద్,మార్చి20:** బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటు చేసుకు ంది. ఆ యాప్‌లను ప్రమోట్ చేసిన వారిలో ఉన్న ప్రముఖ నటీనటులపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. నటీనటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు సహా మొత్తం 25 మంది ఈ జాబితాలో ఉన్నారు. సినీ ప్రముఖుల జాబితాలో రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, ప్రణీత, నిధి అగర్వాల్ ఉన్నారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లలో అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, శ్రీముఖి, వర్షిణి సౌందరరాజన్, వాసంతి కృష్ణన్, శోభా శెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పండు, పద్మావతి, ఇమ్రాన్‌ఖాన్, విష్ణు ప్రియ, హర్ష సాయి, బయ్యా సన్నీ యాదవ్, యాంకర్ శ్యామల, టేస్టీ తేజ, రీతూ చౌదరి, బండారు సుప్రీత ఉన్నారు. మియాపూర్ వాసి ప్రమోద్ శర్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. దాదాపు 25 మందిపై సైబారాబాద్‌కి చెందిన మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

మిగతా 2లో...

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

## - హరీష్ రావు,మాజీ డిసిపి రాధాకిషన్ రావుల కేసు కొట్టివేత



**/హైదరాబాద్,మార్చి20:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీష్ రావు , మాజీ డీసీపీ రాధాకిషన్ రావులకు

మిగతా 2లో...

# రెండు రోజుల పాటు తెలంగాణలో వర్షాలు

**/హైదరాబాద్,మార్చి20:** ద్రోణి కారణంగా రాగల రెండు రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో గురు, శుక్రవారాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. అంతేకాకుండా కొన్ని ప్రాంతాల్లో వడగళ్ల వాన కూడా పడే అవకాశం ఉందని హెచ్చరించింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. ఈ ద్రోణి ప్రభావం వల్ల రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు రెండు డిగ్రీల వరకు



తగ్గొచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో వర్షాలు : వాతావరణ శాఖ తెలంగాణ ప్రజలకు చల్లని కబురందించింది. ఉత్తర,

మిగతా 2లో...

# ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు




- కారుణ్యనియామకాలపై గతంలో నిర్లక్ష్యం చేశారు
- జాబ్ క్యాలెండర్‌తో పాటు..కారుణ్య నియామకాలు
- నిరుద్యోగులను మోసం చేసినందుకే బిఆర్ఎస్ ఓటమి
- మిస్ వరల్డ్ పోటీలతో హైదరాబాద్‌కు పేరుతో పాటు బిజినెస్
- బిల్డ్ నౌ పోర్టల్ ప్రారంభోత్సవంలో సిఎం

**/హైదరాబాద్,మార్చి20:**

దశాబ్ద కాలం అవకాశాల కోసం ఎదురుచూసిన మీ కల నెరవేరు తోంది. ఇదొక అనిర్వచనీయ సంద ర్భం. ఉద్యోగాల్లో చేరుతున్న మీ అందరికీ అభినం దనలు. మీరంతా తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాము లయ్యే అవకాశం వచ్చింది. జీవిత కాలం గుర్తుండిపోయే సందర్భం. తెలంగాణను ఒక అద్భుతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుకోవడంలో మీరంతా భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న అభ్యర్థులను ఉద్దేశించి పిలుపునిచ్చారు. 'ప్రజా ప్రభుత్వం-కొలువుల పండుగ' పేరిట పంచాయతీ రాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్ వ్యవహారాల శాఖల్లో కారుణ్య, ఇతర నియామకాల కింద 922 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కుటుంబ సభ్యుల నుంచి వారసత్వంగా మీకు చెందాల్సిన ప్రభుత్వ ఉద్యోగాలు గత ప్రభుత్వాలు దాదాపు 2015 నుంచి కారుణ్య నియామకాలు చేపట్టక పోవడంతో జీవితంలో అత్యంత విలువైన మీ సమయం కాలగర్భంలో కలిసిపోయింది. తెలంగాణ ఏర్పడితే ఖాళీలన్నింటినీ భర్తీ చేసి యువతలో ఒక విశ్వాసాన్ని, ఆత్మస్థయిర్యాన్ని పెంచడానికి ప్రభుత్వాలు పనిచేస్తాయని భావించారు. కానీ యువతీ యువకుల పట్ల గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే 57,924 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాం. ఉద్యోగం జీవితంలో వారికి ఒక మరుపురాని గొప్ప అనుభూతిగా మిగిలిపోతుంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఏ రాష్ట్రంలోనూ

మిగతా 2లో...

# ఛత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్లో 22 మంది మావోల హతం

- నక్సల్స్ ముక్త భారత్‌లో పెద్ద విజయమన్న అమిత్ షా



**న్యూఢిల్లీ,మార్చి 20:** ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన కాల్పుల్లో (22 మావోయిస్టులు మృతి చెందారు. దీంతో మావోలకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవలి ఎన్‌కౌంటర్లలో పదుల సంఖ్యలో మావోలు హతమవుతున్నారు. ఈ ఘటనపై కేంద్రమంత్రి అమిత్ షా స్పందించారు. భారత్‌ను నక్సల్ రహిత దేశంగా మార్చేందుకు చేపట్టిన ఆపరేషన్‌లో ఇది మరో పెద్ద విజయమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్రం

మిగతా 2లో...

# అర్హత ఉన్నవారు భరణం కోరడం తగదు

భరణం కేసులపై ఢిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు




వివరాలు 2లో

# నేటి నుంచి తెలంగాణలో టెన్త్ పరీక్షలు

- ఉదయం 9.30 నుంచి ప్రారంభం
- 5 నిముషాల గ్రేస్ పీరియడ్ ప్రకటన
- పక్కాగా ఏర్పట్లు చేసిన విద్యాశాఖ



**/హైదరాబాద్,మార్చి20:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు శు క్రవారం మార్చి 21నుంచి ప్రారంభంకాను న్నాయి. మార్చి 21న ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షల మాదిరి పదో తరగతి పరీక్షలకు కూడా ఐదు నిమిషాలు గ్రేస్-టైం ఇస్తున్నట్లు- విద్యాశాఖ ప్రకటించింది. అంటే ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభంకా నుండగా.. 9:35 వరకు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతిస్తామని, ఆ తర్వాత వచ్చే విద్యార్థులను మాత్రం ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు తెలిపారు. ఇప్పటికే హాల్‌టికెట్లు విడుదల చేశామని, విద్యార్థులు వెబ్‌సైట్ నుంచి నేరుగా డౌన్‌లోడ్

మిగతా 2లో...




# అధికారం పోయినా ప్రజల్లో అభిమానం పోలేదు

- విషప్రచారంతోనే బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది
- అభివృద్ధి పనుల ముందు విషప్రచారమే గెలిచింది
- ప్రజల పక్షాన కొట్లాడుతున్న కార్యకర్తలు వీరులు
- సూర్యాపేట సభలో కెటిఆర్ ప్రసంగం

**సూర్యాపేట,మార్చి20:** ఓ సింగర్ చెప్పినట్లుగా...అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమికి అసూయ, ద్వేషం, ఆశ కారణమైనట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొ న్నారు. ఈ మూడింటి వల్లే బీఆర్ఎస్ పార్టీ అనుకున్నన్ని సీట్లు సాధించలేకపోయిందని ఆ సింగర్ చెప్పారని కేటీఆర్ తెలిపారు.

మిగతా 2లో...



# బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట

## - జిహెచ్ఎంసి ఎన్నికల కేసు కొట్టివేత

**/హైదరాబాద్,మార్చి20:** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. గత జీహెచ్ఎంసీ ఎన్నికల ప్రచార సమయంలో మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రసంగించారనే ఆరోపణలపై సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆయనపై ఛార్జ్‌షీట్ కూడా దాఖలైంది. అయితే, తగిన ఆధారాల్లేవన్న కారణంతో హైకోర్టు ఈ కేసును కొట్టివేసింది. జీహెచ్ఎంసీ ఎన్నికల సందర్భంగా బీజేపీ నాయకుడు బండి సంజయ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మత విద్వేషాలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారని కొందరు

మిగతా 2లో...

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఛత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్లో 22 మంది మావోల హతం

(మొదటి పేజీ తరువాయి)

నక్సలైట్ల పట్ల కఠిన వైఖరి అవలంబిస్తోందని పేర్కొన్నారు. అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తున్నా కొందరు నక్సలైట్లు- లొంగిపోవడం లేదు. అలాంటి వారి పట్ల మోదీ సర్కార్ కఠిన వైఖరి అవలంబిస్తోంది. మన సైనికులు 'నక్సల్ ముక్త్ భారత్ అభియాన్' దిశలో మరో పెద్ద విజయాన్ని సాధించారు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాంకెర్‌లలో మన భద్రతా దళాలు నిర్వహించిన రెండు వేర్వేరు ఆపరేషన్లలో 22 మంది నక్సలైట్లు- హతమయ్యారు. 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుంది' అని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా అమిత్ షా పేర్కొన్నారు. కాగా.. ఒకే రోజు బీజాపుర్, కాంకెర్ జిల్లాల్లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఈ కాల్పుల్లో 22 మంది నక్సలైట్లు- ప్రాణాలు కోల్పోయారు. ఈ ఎదురు కాల్పుల్లో ఓ జవాను అమరుడయ్యారు. ఈ విషయాన్ని అధికారులు వెల్లడించారు. బీజాపుర్ - దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఉన్న గంగలూరు పరిధి అండ్రి అడవుల్లో నక్సల్స్ నక్కినట్లు- నిఘా సమాచారం వచ్చింది. దీంతో జిల్లాల నుంచి సంయుక్త బలగాలు గురువారం ఉదయం నుంచి అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య భారీ ఎదురుకాల్పులు జరిగాయి.

## బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుతో స్పందించిన సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసి, విచారణ అనంతరం ఛార్జ్‌షీట్ కూడా దాఖలు చేశారు. బండి సంజయ్‌పై నమోదైన కేసు హైకోర్టులో విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా బండి సంజయ్ తరఫున న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. బండి సంజయ్ మత విద్వేషాలను రెచ్చగొట్టారని నిరూపించే ఆధారాలు లేవని న్యాయవాది వాదించారు. ఆధారాలు లేకుండా రాజకీయం చేయడానికి కేసు నమోదయ్యిందని కోర్టుకు వివరించారు. కేవలం రాజకీయ కారణాల రీత్యా ఈ కేసును పెట్టారని, న్యాయపరంగా దీని ఆధారభూతతను పరిశీలించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ వాదనలను పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి, బండి సంజయ్‌పై నమోదు చేసిన కేసులో తగిన ఆధారాలు లేవని తేల్చారు. ఎలాంటి నేరపూరిత ప్రకటనలు లేకుండా కేసు నమోదు చేయడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించింది. అన్ని వాదనలు పరిశీలించిన తర్వాత, బండి సంజయ్‌పై నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. తగిన ఆధారాల్లేకుండా నేరపూరిత ఉద్దేశంతో కేసు నమోదు చేయడం సరికాదని కోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పుపై బండి సంజయ్ అనుచరులు హర్షం వ్యక్తం చేశారు. ఇది రాజకీయ కక్ష సాధింపుకు నిదర్శనమని, న్యాయం గెలిచిందని బీజేపీ నేతలు పేర్కొన్నారు.

## కోలపల్లి వద్ద రోడ్డు ప్రమాదం

**● ఇద్దరు మహిళలు మృతి**

/మెదక్,మార్చి20: మెదక్ జిల్లా పెద్దశంకరం పేట మండలం కోలపల్లి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. కోలపల్లి వద్ద ఆగి ఉన్న పర్యాటకుల బస్సును ఓ డీసీఎం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మహిళలు మృతిచెందగా, మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. అయితే బస్సులో ఉన్నవారు కిందకు దిగడంతో భారీ ప్రాణనష్టం తప్పింది. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం నుంచి 40 మంది పర్యాటకులు టూరిస్టు బస్సులో తీర్థయాత్ర చేస్తున్నారు. ఈ క్రమంలో షిర్డీ నుంచి శ్రీశైలం వెళ్తున్నారు. అయితే గురువారం తెల్లవారుజామున బస్సు డ్రైవర్ చాయ్ తాగేందుకు కోలపల్లిలో ఓ హోటల్ వద్ద బస్సు నిలిపారు. వెనుకనుంచి వచ్చిన ఓ డీసీఎం.. బస్సుపైకి దూసుకెళ్లింది. దీంతో బస్సు వద్దే నిల్చున్న ఓ మహిళ అక్కడికక్కడే మరణించారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను జోగిపేటలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అయితే చికిత్స పొందుతూ మరో మహిళ చనిపోయారు. మిగిలినవారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. మృతులను నారాయణమ్మ (50), సూరప్పమ్మ (62)గా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన మంత్రి సీతక్క

మహబూబాబాద్,మార్చి20: కొత్తగూడ మండలంలో బాలికల గురుకుల పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ప్రభుత్వం కల్పించిన అవకాశాలను విద్యార్థులు వినియోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సీతక్క సూచించారు. వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నట్లు- పేర్కొన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

## ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మాది

(మొదటి పేజీ తరువాయి)

తొలి ఏడాదిలో ఇన్ని ఉద్యోగాలిచ్చిన ప్రభుత్వాలు లేవు. ఉద్యోగాల నియామకాల్లో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఒక మోడల్ గా నిలబడింది. ఒక పట్టుదలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో పనిచేస్తుంటే, కొందరు సోషల్ మీడియా ద్వారా కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రుణమాఫీ చేసినందుకు రైతులు కోపంగా ఉంటారా. ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకు మహిళలు కోపంగా ఉన్నారా. స్వయం సహాయక సంఘాల ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని సంకల్పించినందుకా, మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని వెయ్యి మెగావాట్ల సోలార్ ఉత్పత్తి చేయడానికి ప్రోత్సహిస్తున్నందుకా, 50 లక్షల కుటుంబాలకు 200 లోపు యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించినందుకా. 43 లక్షల మంది ఆడబిడ్డల కోసం రూ. 500 లకే సిలిండర్ ఇస్తున్నందుకా. విద్యార్థినీ విద్యార్థుల కోసం 40 శాతం డైట్, 200 శాతం కాస్మొటిక్ చార్జీలు పెంచినందుకా, అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే 57 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసినందుకా, రోజూ 18 గంటలు పనిచేసినందుకా.. ఎందుకు కోపంగా ఉంటారని వేదిక ద్వారా సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్ రావు, ఎస్.వేణుగోపాలా చారి, పలువురు ఎమ్మెల్యేలు, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నేటి నుంచి తెలంగాణలో టెన్త్ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

చేసుకోవచ్చని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,650 సెంటర్లను ఏర్పాటు- చేశారు. మొత్తం 5, 09,403 మంది విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాయబోతున్నట్టు- తెలిపారు. కాంపోజిట్ పేపర్లకు పరీక్షరాసేవారికి మాత్రం ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:50 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామరి తెలిపారు. ఈ ఏడాది తొలిసారిగా పదో తరగతి విద్యార్థులకు 24 పేజీల బుక్‌లెట్‌ను ఇస్తున్నారు. విద్యార్థులు ఆ బుక్‌లెట్‌లోని పేజీల్లోనే ఆన్సర్లు రాయాల్సి ఉంటుంది. అడిషనల్ కావాలంటే కూడా ఇస్తారు. పేపర్లు లీకేజీని అరికట్టేందుకు ప్రశ్నపత్రాలపై మొదటి సారిగా క్యూఆర్ కోడ్‌నుముద్రిస్తున్నారు. అలాగే తొలిసారిగా ఒక్కో పేపర్‌పై ఒక యూనిక్ నంబర్‌ను సైతం ముద్రిస్తున్నారు. ఈ యూనిక్ నంబర్ ప్రశ్నపత్రంలోని అన్ని పేజీలపై ఉంటుంది. ఇక సైన్స్‌లో భౌతికశాస్త్రం, జీవశాస్త్రం పేపర్లకు పరీక్షలను వేర్వేరుగా రెండు రోజుల్లో నిర్వహిస్తారు. ఈ రెండు పరీక్షలను ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకే పరీక్ష జరుగుతుంది. గణితం పరీక్ష రోజున గ్రాఫ్ పేపర్ విడిగా ఇస్తారు.సీఎస్‌డీవో గదుల్లో సీసీ కెమెరాల నిఘాలోనే ప్రశ్నపత్రాల బండిట్స్ తెరుస్తారు. పరీక్షలకు సంబంధించి ఏమైనా సమస్యలు, సందేహాలుంటే 040-23230942 అనే ఫోన్ నంబరుకు ఫోన్ చేసి చెప్పాలని, అందుకు ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశామని అన్నారు.

## అధికారం పోయినా ప్రజల్లో అభిమానం పోలేదు

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ సభలో కేటీ-ఆర్ పాల్గొని ప్రసంగించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మెడికల్ కాలేజీలు, దామరచర్ల విద్యుత్ ప్లాంట్, యాదాద్రి ఆలయంతో పాటు- ఎన్నో ప్రాజెక్టులు నిర్మించాం కదా.. ఎందుకు ఓడిపోయామని ఓ సింగర్‌తో అంటే.. ఆయన ఇలా సమాధానం చెప్పారు. అసూయ అంటే అధికార పార్టీలోకి రాగానే ఎమ్మెల్యేలు కొత్త కారు, కొత్త ఇల్లు కట్టుకున్నాడని ప్రచారం చేశారు. ఇది వరకు అంగి లేకుండా తిరిగినట్టు- ఇవాళ కొంత మంది నాయకులు కొత్త అంగి వేసుకున్నట్టు అసూయ పడ్డారు. మరో వైపు ద్వేషం..ఈ రాష్ట్రాన్ని కుటుంబం కోసం తెచ్చినట్టు.. దొర పాలన అని ప్రజల్లో ద్వేషం నిండే విధంగా అగ్ర నాయకత్వంపై ప్రచారం చేశారు. ఇక ఆశ.. కేసీఆర్ పదివేలు ఇస్తుండు.. నేను పదిహేను వేలు వేస్తా.. ఇద్దరికీ పెన్షన్లు ఇస్తా అని ఆశ పెట్టిండు. ఎతుల వెంకట్ రెడ్డి, కోతుల ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశలు పెట్టి మోసం చేశారు. కాంగ్రెసోడు, బీజేపోడు అభివృద్ధి గురించి మాట్లాడలేదు. మెడికల్ కాలేజీ, ఎస్పీ ఆఫీసు గురించి మాట్లాడలేదు. కొత్త మండలాలు, కొత్త గ్రామ పంచాయతీల గురించి చెప్పలేదు. అసూయ, ద్వేషం, ఆశ నింపి ఓడగొట్టారని కేటీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో భూముల ధరలు పెరిగాయి. దాంతో అందరి సంపద పెరిగింది. టీఆర్ఎస్ సంపద పెరగొద్దు.. కానీ కాంగ్రెస్, బీజేపీ సంపద పెరగాలట. కేసీఆర్ దొర అని యూట్యూబ్‌లో పనికిమాలిన చెత్త మాట్లాడి తిట్టని తిట్లు- తిట్టి విషప్రచారం చేసి అధికారంలోకి వచ్చిండు. ఇవాళ అదే యూట్యూబ్ వాళ్లను గుడ్డలుడదీసి కొడుతాడట. ఆయన కాడికి వస్తే అన్ని గుర్తుకు వస్తున్నాయి. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిండు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని దేశానికి చాటింది మొదట ఎన్టీఆర్.. ఆ తరువాత కేసీఆర్ అని తెలిపారు. గులాబీ జెండా లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు అని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీగా కూడా సమర్థవంతంగా నిలబడింది.. విజయవంతంగా ఉద్యమం, సమర్థవంతమైన పాలన అందించింది బీఆర్ఎస్ పార్టీ.. తమ పాలన తెలంగాణ రాష్ట్రానికి అవసరం.. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తరువాత బీఆర్ఎస్ పని అయిపోయిందని మాట్లాడుతున్నారని కేటీఆర్ అన్నారు. అయితే, బీఆర్ఎస్ పార్టీకి పోయింది అధికారమే.. ప్రజల అభిమానం కాదు అని కేటీ-ఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణకు ఏనాటికైనా శత్రువే.. బీజేపీ నేతలు సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడరు.. కిషన్ రెడ్డి, బండి సంజయ్ రేవంత్ పై ఈగ వాలకుండా కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. బండెనక బండి కట్టి.. ఏప్రిల్ 27న వరంగల్ సభకు ప్రజలు కదిలి రావాలి.. అసెంబ్లీ లో జగదీష్ రెడ్డి మంట్లడిందాంట్లో తప్పులేదు.. స్పీకర్ కు కులం ఆపాదించడం దురదృష్టకరం.. గడ్డం ప్రసాద్ స్పీకర్ కావాలని బీఆర్ఎస్ పోటీ కూడా పెట్టలేదు.. అసెంబ్లీనీ గాంధీభవన్ తో పోల్చిన ఎంఐఎంపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్ కు లేదు అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను, జగదీశ్ రెడ్డి పదేండ్లు మంత్రిగా పని చేశాం. ఇక్కడున్న వారిలో చాలా మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు.. ఇలా రకరకాల పదవులు వచ్చాయి. ఇవాళ బీఆర్ఎస్ పార్టీ కొట్లాడుతున్నది మన కోసం కాదు.. ప్రజల కోసం. టీ-ఆర్ఎస్ పుట్టు-క చరిత్రలో అనివార్య పరిస్థితిలో వచ్చింది. ఇవాళ కూడా బీఆర్ఎస్ అధికారం కోరుకోవడం.. తెలంగాణకు చారిత్రక అవసరం. కర్కశ కాంగ్రెస్ పాలన పీడ వదిలించుకోవాలంటే గులాబీ జెండాతోని అయితదని ప్రజలు గుర్తించారని కేటీ-ఆర్ పేర్కొన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. ఒక ఫినిక్స్ పక్షిలాగా ఆకాశాన్ని అందుకునే విధంగా అద్భుతంగా తన పోరాట పటిమతో ముందుకు సాగుతదో.. అదే విధంగా ఇవాళ కదం తొక్కి అటు- కాంగ్రెస్‌కు, ఇటు- బీజేపీకి కాళరాత్రులు చూపెడుతున్న మీ అందరికి శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నాం. మేం ఒక్క నిరసనకు పిలుపునిస్తే కేసులు పెట్టినా భయపడకుండా పోరాడుతున్న మీ అందరికీ హృదయపూర్వకంగా మనస్కారం చేస్తున్నా. మీరు గొప్ప పోరాటం చేస్తున్నారు అని కేటీఆర్ ప్రశంసల వర్షం కురిపించారు. సమావేశంలో జగదీశ్ రెడ్డి పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఫోన్‌టాపింగ్ కేసులో ఎఫ్ఐఆర్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ఫోన్ టాపింగ్ కేసు నమోదు అయ్యింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు పోలీసులు. మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ డీసీప రాధాకిషన్ రావులను నిందితులుగా చేర్చారు. ఈ కేసులో ఇప్పటికే వాదనలు ముగియగా.. ఈరోజు హైకోర్టు తీర్పు వెలువరించింది. ఫోన్ ట్యాపింగ్ కేసును కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు అయిన విషయం తెలిసిందే. పంజాగుట్ట పీఎస్‌లో నమోదైన రెండో ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ తెలంగాణ హైకోర్టులో హరీష్ రావు, రాధాకిషన్‌రావు వేసిన పిటిషన్‌పై సుదీర్ఘంగా వాదనలు జరిగాయి. ఈ క్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదుపై పంజాగుట్ట పోలీసులు చేసిన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేస్తూ న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఎఫ్ఐఆర్‌లో హరీష్‌రావుతో పాటు- రాధాకిషన్‌రావును నిందితులుగా చేర్చారు. ఇప్పటికే ఇరు వాదనలు పూర్తవడంతో తీర్పును వెలువరించింది న్యాయస్థానం. ఇద్దరిపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తెలంగాణ హైకోర్టు కీలక తీర్పును వెల్లడించింది. అధికారంలో ఉన్న సమయంలో తన ఫోన్‌ను ట్యాప్ చేసి.. తనను ఇబ్బందులకు గురిచేశారని.. వారి వల్ల తనకు ప్రాణహానీ ఉందంటూ రియల్‌ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ కొంతకాలం క్రితం మీడియాతో మాట్లాడారు. చక్రధర్ ఇచ్చిన సమాచారం,

## అర్హత ఉన్నవారు భరణం కోరడం తగదు

**● భరణం కేసులపై ఢిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు**




న్యూఢిల్లీ,మార్చి 20: ఇటీవల కాలంలో విడాకులు, తప్పుడు కేసులను పేర్కొంటూ భర్తల్ని హింసించే భార్యల కేసులు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో పాటు పరిస్థితులకు అనుగుణంగా లేని భరణాన్ని డిమాండ్ చేస్తున్నారు. వీటిపై ఇటీవల సుప్రీంకోర్టుతో పాటు- పలు హైకోర్టులు కీలక వ్యాఖ్యలు చేశాయి. తాజాగా, ఢిల్లీ హైకోర్టు మహిళ దాఖలు చేసిన భరణం పిటిషన్‌పై కామెంట్స్ చేసింది. సంపాదించే సామర్థం ఉన్న, అర్హత కలిగిన మహిళలు తమ భర్తల నుంచి మధ్యంతర భరణాన్ని కోరకూడదని ఢిల్లీ హైకోర్టు పేర్కొంది. గురువారం ఓ కేసులో జస్టిస్ చంద్రధారి సింగ్ మాట్లాడుతూ.. సీఆర్‌పీసీ లోని సెక్షన్ 125(భార్యలు, పిల్లలు, తల్లిదండ్రుల పోష) జీవిత భాగస్వాముల మధ్య సమానత్వాన్ని కొనసాగించడానికి, భార్యలు, పిల్లలు, తల్లిదండ్రులకు రక్షణ కల్పించడానికి ఈ సెక్షన్ ఉద్దేశమని, 'పని చేయకుండా ప్రోత్సహించేందుకు కాదు' అని అన్నారు. దీంతో విడిపోయిన భర్త నుంచి మధ్యంతర భరణాన్ని నిరాకరిస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా మహిళ దాఖలు చేసిన పిటిషన్‌ని హైకోర్టు కొట్టివేసింది. ఆస్ట్రేలియా నుంచి మాస్టర్స్ డిగ్రీ, దుబాయ్‌లో పనిచేసిన అనుభవం కలిగిన మహిళ భరణాన్ని డిమాండ్ చేయడాన్ని కోర్టు తప్పుపట్టింది. పిటిషనర్‌గా ఉన్న మహిళలకు ప్రపంచ వ్యవహారాలపై విస్తృత అవగాహన ఉందని, బలమైన విద్య నేపథ్యం ఉందని కోర్టు వ్యాఖ్యానించింది. జీవనోపాధి కోసం భాగస్వాములపై ఆధారపడే మహిళల మాదిరిగా కాకుండా, ఆమె స్వయంగా సంపాదించే అవకాశం ఉందని, భరణంపై ఆధారపడకుండా ఉద్యోగం వెతుక్కోవాలని కోర్టు ఆమెకు సూచించింది.

## రెండు రోజుల పాటు తెలంగాణలో వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో శుక్ర, శనివారాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులతో పాటు వడగండ్ల వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ద్రోణి ప్రభావంతో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నట్లుగా పేర్కొన్నారు. ద్రోణి ప్రభావం కారణంగా ఉష్ణోగ్రతలు ఒకటి, రెండు డిగ్రీలు తగ్గే అవకాశం ఉందని వివరించారు.తెలంగాణకు వడగండ్ల వాన సూచన : తెలంగాణలో గత కొద్దిరోజులుగా భానుడు ప్రతాపం చూపించగా శుక్ర, శనివారాల్లో మాత్రం ఎండలు కాస్త తగ్గుముఖం పట్టనున్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో రానున్న రెండు రోజులపాటు వర్షాలు కురవనున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉపరితల ద్రోణి ప్రభావంతో ఈ వర్షాలు కురనున్నాయని, కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వానలు కురుస్తాయని అధికారులు వెల్లడించారు. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. అయితే గత పదిరోజుల నుంచి రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరగగా ఎండ వేడిమికి ప్రజలు అల్లాడిపోయారు. రానున్న రెండు రోజులపాటు ద్రోణి ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశంఉండటంతోఉష్ణోగ్రతలుతగ్గుముఖంపట్టనున్నట్టు వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు.

## కాటారంలో రంజాన్ శోభ: మంత్రి శ్రీధర్ బాబు ఇఫ్తార్ విందులో మైనారిటీల సంక్షేమానికి హామీ"



భూపాలపల్లి జిల్లా, మార్చ్ 20: కాటారం మండల కేంద్రంలోని BLM గార్డెన్‌లో రంజాన్ పండుగను పురస్కరించుకుని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన మంత్రి, వారికి స్వయంగా పండ్లను పంపిణీ చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అందరూ బాగుండాలి, అందరితో పాటు మనమూ బాగుండాలి" అనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ప్రతిరోజు ఉపవాసం చేస్తూ అల్లాను కొలుస్తున్న మైనారిటీ సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది. బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయించాం. రాబోయే రోజుల్లో మైనారిటీ పేదలకు ఇళ్లు, మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం" అని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. మంథని నియోజకవర్గంలోని భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాల ప్రజలందరికీ ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ యూనియన్ చైర్మన్ అయిత ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ కారే, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మంత్రి గారు మాట్లాడుతూ, సర్వమతాల ప్రజలు సోదరభావంతో మెలగాలని, మతసామరస్యం పరిఢవిల్లాలని ఆకాంక్షించారు.

# రుద్రంగి మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం

**పాల్గొన్న ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యేఆది శ్రీనివాస్**



**వేములవాడ** రుద్రంగి మండల కేంద్రంలోని రైతు వేదికలో అర్హులైన 35 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురువారంపంపిణీ చేశారు. ఈ సంధ్బంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగ, అలాగే రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లు ఆమోదం తెలపడం పట్ల ఎంతో సంతోషంగా ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో పారదర్శకంగా, నిబద్ధతతో కుల గణన నిర్వహించి విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కులగణన చరిత్రలో ఒక మైలు రాయిగా నిలుస్తుంది. ఈ ప్రక్రియలో భాగస్వాములం కావడం మాకు గర్వకారణంగా ఉంది.. బలహీన వర్గాలు తమ హక్కుల సాధన కోసం చేసే పోరాటానికి పూర్తి మద్దతుగా నిలబడుతామన్నారు.చరిత్రలో నిలిచిపోయే రెండు ప్రధాన బిల్లులు ఆమోదం తెలపడం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బిల్లు ప్రవేశపెట్టగా దాన్ని బలపరిచే అవకాశం మీ బిడ్డగా నాకు వచ్చిందన్నారు.. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి పడిపోయేలా చేసింది అన్నారు..రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పాదయాత్ర చేస్తున్న సమయంలో దేశంలో కుల గణన జరగాలని ఎవరి ఇస్సా ఎంతో తేలాలని వారికి అంత సంపద పంచాలని నిర్ణయించాడాని దానికి అనుగుణంగా రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు పెంచడం జరిగిందన్నారు..సుమారు 93 వేల మంది ఉద్యోగులతో రాష్ట్రవ్యాప్తంగా కులగణన నిర్వహించి బీసీ జనాభా 56.37% ఉందని,కామారెడ్డి లో చెప్పిన విధంగా 42% బీసీ లకు కల్పించడం జరుగుతుందన్నారు.. బీసీ బిల్లు శాసనసభలో ఆమోదం తెలపడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు..మూడు దశాబ్దాల పోరాటం చేస్తే ప్రజా ప్రభుత్వంలో సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి దేశంలోనే మొట్టమొదట తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేయడం జరుగుతుందన్నారు.. మాది, ఉపకులాల కోసం ఈ వర్గీకరణ ఉపయోగపడుతుందన్నారు ..ఎన్నో సమస్యలు ఎదురైనప్పటికీ క్రమ పద్ధతిలో షెడ్యూల్డు కులాల వర్గీకరణ అంశాన్ని ఒక కొలిక్కి తెచ్చామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారు చెప్పారు.
రాజీవ్ యువ కిరణాలు ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు..రుద్రంగి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు.. ఇప్పటివరకు రుద్రంగి మండల పరిధిలో అనేక నిధులతో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ఎమ్మార్వో శ్రీలత, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు నీలం మధుకు ఆహ్వానం



**- ఆహ్వాన పత్రికను అందజేసిన దేవస్థానం చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు**

**పటాన్‌చెరు** :పటాన్ చెరు నియోజకవర్గం గుమ్మడిదల మున్సిపాలిటీ బొంతపల్లి వీరన్నగూడెంలోని భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నీలం మధు ముదిరాజ్ కు ఆలయ కమిటీ సభ్యులతో కలిసి దేవస్థానం చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి ఆహ్వానం అందజేశారు. దేవాలయ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు గురువారం నీలం మధు ముదిరాజ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించి, బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ప్రతీ ఏడాదీ అంగరంగ వైభవంగా నిర్వహించే ఈ బ్రహ్మోత్సవాల్లో వివిధ ధార్మిక కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు, రథోత్సవం, అన్నదానం తదితర కార్యక్రమాలను వివరించారు. జాతర మహోత్సవంలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్లు, భక్తులు పాల్గొన్నారు

# సీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు చారిత్రాత్మకం

**- రాహుల్ గాంధీ హామీని నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం**
**- తెలంగాణ అసెంబ్లీలో చారిత్రాత్మక బిల్లుల ఆమోదంపై హర్షం వ్యక్తం**
**- సంగారెడ్డి జిల్లా డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు**



**రామచంద్రాపురం :** తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం చారిత్రాత్మకమైన ఘట్టమని సంగారెడ్డి జిల్లా డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు అన్నారు. ఈ సందర్భంగా తెల్లాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు చిలకమర్రి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పర్స శ్యామ్ రావు ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ, అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజా పాలనను ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. బీసీ సమాజానికి రాజకీయ, విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాలలో న్యాయం జరిగేలా బీసీ రిజర్వేషన్లు 42%కి పెంచడం, ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడం ద్వారా యావత్ బహుజన సమాజానికి మేలు చేకూర్చిందన్నారు. ఇప్పటి వరకు బీసీ, ఎస్సీ వర్గాల హక్కులను కాపాడే దిశగా ఎటువంటి చర్యలు తీసుకోని ప్రభుత్వాలతో పోల్చినప్పుడే కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయాలు ఎంత కీలకమో అర్థమవుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఈ చారిత్రాత్మక నిర్ణయాల్లో ప్రత్యేక పాత్ర పోషించారని, ఈ నిర్ణయాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని, రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ మాటలు కాదు, చేతల్లో చూపే పార్టీ అని మరోసారి నిరూపించుకుందని తెలిపారు. ఈ చారిత్రాత్మక నిర్ణయాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పర్స శ్యామ్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్.రవీందర్, శ్రీనివాస్, అరుణ్ గౌడ్, మాధవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సాయినాథ్ రెడ్డి, మహేష్, తూర్పు శ్రీనివాస్, ఎల్లయ్య, మురళి, రాములు, అక్రం, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సునీతా విలియమ్స్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు : శిఖా శాంసన్



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**తొమ్మిది నెలల పాటు అంతరిక్షంలో చిక్కుకొని భూమి మీదకు చేరుకున్న భారత సంతతికి చెందిన హెూమగామి సునీత విలియమ్స్ కు ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ గురువారం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ అంతరిక్ష పరిశోధనా రంగంలో విశేష సేవలు అందించిన సునీత విలియమ్స్ ధైర్య సాహసాలు, అంతరిక్ష ప్రయోగాల్లో వారు చూపించిన నిబద్ధత ప్రశంసనీయమని పేర్కొన్నారు. అంతరిక్ష పరిశోధనలో మహిళా శక్తికి నిలువెత్తు నిదర్శనమని శిఖా శాంసన్ అన్నారు. సునీత విలియమ్స్ భవిష్యత్తు తరాలకు ప్రేరణగా నిలుస్తారని సైన్స్, స్పేస్ టెక్నాలజీ అభివృద్ధికి ఇది స్ఫూర్తిదాయకమన్నారు. సునీత విలియమ్స్ సాధించిన ఘనత ప్రపంచవ్యాప్తంగా పరిశోధకులకు , హ్యామ గాములకు, యువతకు మార్గదర్శకంగా నిలుస్తుంది అన్నారు. అంతరిక్షంలో పలుసవాళ్లు ఎదుర్కొని విజయవంతంగా భూమికి చేరటం ప్రేరణాత్మకమని వీరి ప్రయాణం భవిష్యత్తు తరాలకు మార్గదర్శకం అన్నారు. ఇది నిజమైన సాహస యాత్ర అని, అంతరిక్షంలో ఎన్నో ఒడిదుడుకులను, శారీరకంగా, మానసి కంగా ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా సమర్థం గా ఎదుర్కొని భూమికి తిరిగి చేరటం గొప్ప ఘనత అన్నారు

# ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విద్యార్థులకు మంచి భవిష్యత్తు

**- ఆతిథ్య ఉపన్యాసంలో పేర్కొన్న స్పేస్ సిస్టమ్స్ ఇంజనీర్ ధనీష్ అబ్దుల్ ఖాదర్**





**పటాన్ చెరు** :పరిశ్రమకు అవసరాలకు తగ్గట్టు ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విద్యార్థులు నైపుణ్యాలను అలవరచుకుంటే, ఆ రంగంలోనే లెక్కకు మిక్కిలిగా ఉపాధి అవకాశాలున్నాయని బెంగళూరులోని ఎస్ఎస్ టెక్నాలజీస్ స్పేస్ సిస్టమ్స్ ఇంజనీర్ ధనీష్ అబ్దుల్ ఖాదర్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'ఏరోనాటిక్స్, స్పేస్, డిఫెన్స్ లో విజయవంతంమైన కెరీర్ కోసం డిజైన్ ఇన్నోవేషన్' అనే అంశంపై గురువారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. చైనా ఉత్పత్తులు, యాప్ లపై భారత ప్రభుత్వం నిషేధం విధించాక స్వదేశీ ఉత్పత్తికి ముందుకు రావడం ఏరోస్పేస్, రక్షణ రంగాలలో గణనీయమైన అవకాశాలను సృష్టించిందని ధనీష్ చెప్పారు. విశ్వవ్యాప్తంగా ఉన్న పలు ప్రముఖ కంపెనీలు తామే స్వయంగా, లేదా భారతీయ కంపెనీల భాగస్వామ్యంతో భారతదేశంలో తయారీ యూనిట్లను స్థాపించడాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. రక్షణ రంగ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్ డీఎల్), దాని అనుబంధ సంస్థలు దేశీయంగా రక్షణ ఉత్పత్తులను ఆవిష్కరించడానికి, తయారు చేయడానికి కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇస్తోందని ధనీష్ చెప్పారు. రానున్న ఐదేళ్లలో రక్షణ రంగంలో పరిశోధన, ఆవిష్కరణల కోసం దాదాపు రూ.499 కోట్ల బడ్జెట్ ఆమోదించినట్టు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. సాంకేతిక భాగస్వామ్యం ద్వారా మనదేశంలో రక్షణ ఉత్పత్తుల ఉత్పత్తిని సులభతరం చేయడానికి ప్రభుత్వం ఇతర దేశాలతో అనేక అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకుందన్నారు. దీంతో దేశవ్యాప్తంగా రక్షణ కారిడార్లు, ఏరోస్పేస్ పార్కులు నెలకొల్పుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. బోయింగ్, ఎయిర్ బస్, లాక్ హీడ్ మార్టిన్, సఫ్రాన్ వంటి ప్రముఖ ఏరోస్పేస్, రక్షణ సంస్థలతో అనేక రాష్ట్ర ప్రభుత్వాలు అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకున్న విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. గుజరాత్లో ప్రతిపాదిత ఎయిర్ బస్-టాటా విమానాల తయారీ సౌకర్యం, రక్షణలో భారతదేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని (ఎఫ్డీఐ) పొందే ధీరూభాయ్ అంబానీ ఏరోస్పేస్ పార్క్, హైదరాబాద్ లో తయారవుతున్న బోయింగ్ విడిభాగాలు, జీఎంఆర్ ఏరోస్పేస్ పార్కులో దేశంలోనే అతి పెద్ద విమాన ఇంజన్ నిర్వహణ, మరమ్మతు, ఓవర్ హాలింగ్ (ఎంఆర్వో) సౌకర్యాన్ని ఫ్రెంచ్ ఏరోస్పేస్ దిగ్గజం సఫ్రాన్ ఏర్పాటు చేయడం, ఏరోస్పేస్-రక్షణ రంగ తయారీకి ప్రధాన కేంద్రంగా తెలంగాణ ఎదుగుతున్న కీలక పరిణాలను ధనీస్ వివరించారు. ఈ పరిణామాలు ఏరోస్పేస్, రక్షణ రంగాలలో నైపుణ్యం కలిగిన నిపుణులకు పెరుగుతున్న డిమాండ్ ను సూచిస్తోందని చెప్పారు. తొలుత, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎండీ.అక్తర్ ఖాన్ అతిథిని పరిచయం చేసి, సత్కరించారు. ఈ ఉపన్యాస కార్యక్రమంలో ఏరోస్పేస్ ఇంజనీరింగ్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఈకేవైసీ నమోదు చేయించుకోవాలి: తాసిల్దార్



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** కారంపూడి మండలంలో రేషన్ కార్డు కలిగిన కార్డుదారులు అందరూ ఈ కేవైసీ నమోదు చేయించుకోవాలని తాహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ మాట్లాడుతూ కారంపూడి మండల పరిధిలోని అన్ని గ్రామాలలో రేషన్ కార్డు కలిగి ఉన్న కార్డుదారులు ఈ కేవైసీ నమోదు చేయించుకోవాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. దీనికి సంబంధించి ఇప్పటివరకు మండల పరిధిలో రేషన్ కార్డు ఈకేవైసీ నమోదు కానీ 60
00కి పై గా జాబితాను సంబంధిత రేషన్ డీలర్లకు అందజేయడం జరిగిందని తెలిపారు.. రేషన్ డీలర్ల వద్ద ఉన్న లిస్టులో తమ పేరు ఉందో లేదో చూసి.. ఈ కేవైసీ నమోదు చేయించుకొనని వారు త్వరితగతిన ఈ కేవైసీ సంబంధిత రేషన్ డీలర్లు వద్ద నమోదు చేయించుకోనవలసినదిగా ఆయన ఆదేశించారు. ఎవరైనా ఈ కేవైసీ చేయించుకోకపోతే.. వారి రేషన్ కార్డు తొలగిపోయే అవకాశం ఉందని తెలిపారు. అలానే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు కూడా రావని తెలియజేశారు. మండలంలో రేషన్ కార్డుకలిగి వారు ... తప్పనిసరిగా ఈ కేవైసీ నమోదు చేయించుకోవాలని తాహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ కోరారు.

# డిఇ విజయలక్ష్మీ కి వినతిపత్రం ఇస్తున్న రైతులు, రైతు సంఘాల నాయకులు

## సాగు నీరు ఇచ్చి మిర్చి రైతులను కాపాడండి.వీరవట్నం గ్రామ మిర్చి రైతులకు అండగా రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
పల్నాడు జిల్లాలో వారాబందీ అమలులో ఉన్న నేపథ్యంలో ఎండ తీవ్రతకు మిర్చి పంట ఎండిపోతుందని నీరు విడుదల చేసి పంటలను రక్షించాలని రొంపిచర్ల మండలం వీరవట్నం గ్రామానికి చెందిన మిర్చి రైతులు ఏపి రైతు, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో నరసరావుపేట లింగంగుంట్ల గ్రామంలో గల నాగార్జున సాగర్ సంతగుడిపాడు సర్కిల్ డిఇ ఎస్.విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. పంటకు నీరు ఇవ్వకపోతే తీవ్రంగా నష్టపోతామని వాపోయారు. ఈ సందర్భంగా రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ లక్షల రూపాయల పెట్టుబడులు ఒకవైపు చీడపీడల బెడద మరోవైపు ధరలు లేమితో తీవ్ర ఆందోళనలో ఉన్న రైతులకు నీటి కష్టాలు తోడు కావడంతో మరింత ఉక్కిరిబిక్కిరి అవుతున్నారన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసల మధ్య పంటలు సాగు చేస్తున్న రైతులు పంటను కాపాడుకునేందుకు సాగు నీటి కోసం ఆందోళన చెందడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు.నాగార్జున సాగర్ జలాశయంలో గతంలో డెడ్ స్టోరేజ్ ఉన్న సమయంలో కూడా సాగుకు సరిపడా నీరు విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తక్షణమే రైతుల అవసరం మేరకు సాగు నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులను ఏకం చేసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. కౌలు రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కామినేని రామారావు మాట్లాడుతూ రైతులు ఏయే పంటలు సాగు చేశారు, ఎన్ని రోజులు పాటు ఎంత మేర నీటి అవసరాలు ఉన్నాయో ఎన్ఎస్.పి అధికారుల దగ్గర వివరాలు లేకపోవడం వారి నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమన్నారు. ప్రస్తుతం సాగులో ఉన్న మిర్చి, మొక్కజొన్న, దాల్వా వరిసాగు ఇతర కూరగాయ పంటలు సాగు చేస్తున్న రైతులు నష్టపోకుండా ఉండాలంటే ఏప్రిల్ 20 వరకు సాగునీరు ఇవ్వాల్సిందేనన్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ లక్షల రూపాయల పెట్టుబడులు ఒకవైపు చీడపీడల బెడద మరోవైపు ధరలు లేమితో తీవ్ర ఆందోళనలో ఉన్న రైతులకు నీటి కష్టాలు తోడు కావడంతో మరింత ఉక్కిరిబిక్కిరి అవుతున్నారన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసల మధ్య పంటలు సాగు చేస్తున్న రైతులు పంటను కాపాడుకునేందుకు సాగు నీటి కోసం ఆందోళన చెందడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారుస్పందించిన డిఇ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని తక్షణమే నీరు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రైతులు ఎం వెంకట్రావు, నరేష్ , వెంకట సుబ్బారావు, ఆంజనేయులు, వెంకటాద్రి, హరిబాబు, అప్పారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా కూటమి

## ప్రభుత్వం:గురజాలఎమ్మెల్యేయరపతినేని




**న్యూస్9పల్నాడ జిల్లా ప్రతినిధి:-**
ఈరోజుఅసెంబ్లీలో రైతుల కొరకు మిర్చి, ఇతర పంటల రైతులకు అండగా నిలవాలని శాసనసభ వేదికగా కోరిన గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు .నాగార్జునసాగర్ కుడికాల్వకు సంబం ధించిన గురజాల నియోజకవర్గంలోని మేజర్ మరియు మైనర్ కాల్వలను వైసీపీ పాలనలో పట్టించుకునే వారే లేరు . కానీ మన ఏర్పడిన రెండు నెలల్లోనే ఆ కాల్వలన్నీటిని వాటిని పూర్తిగా రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చాం. అందువల్ల నాగార్జున సాగర్ కుడి కాల్వ నుండి నీటి సరఫరాను మిర్చి రైతుల కోసమేకాక, వాణిజ్య పంటలు ఎక్కువగా ఉన్న ందున ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించాలని శాసనసభలో కోరడమైనది ఎమ్మెల్యే.ఈ సందర్భంగా గురజాల నియోజకవర్గం రైతులందరూ ఎమ్మెల్యేగారికిధన్యవాదాలుకృతజ్ఞతలుతెలిపారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పదవ తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించాలి.



**సుల్తానాబాద్,మార్చి20():** ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని డాక్టర్ ఆరే సతీష్ అన్నారు. సుల్తానాబాద్ మండలం గట్టపెల్లి గ్రామ జిల్లా ఉన్నత ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో డాక్టర్ ఆరే సతీష్ పాల్గొని విద్యార్థులకు పెన్నులు,పరీక్ష ప్యాడ్లు, స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని,గట్టేపల్లి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి అన్నపూర్ణ, ఉపాధ్యాయ బృందం రవికుమార్, రవీందర్రావు , సమ్మిరెడ్డి, ప్రణయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు జామెంట్రీ కిట్ పంపిణీ



### ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
**మార్చి 20.**కొత్తగూడెం లోని హేమచంద్రాపురం పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న 35 మంది విద్యార్థిని, విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు జామెంట్రీ కిట్ విద్యార్థులకు పరీక్షకు కావలసిన అన్ని రకాల సామాగ్రిని అందిచడం జరిగిందికొత్తగూడెం డీస్పీ షైక్ అబ్దుల్ రహమాన్ చేతుల మీదుగా అందిచడం జరిగింది. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో మంచిగా రాసి రాష్ట్రానికి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని డీస్పీ ఆకాంక్షించారు. భావి భారత పౌరులుగా ఔన్నత్యాన్ని కాపాడాలని జీవితంలో తొలిమెట్టు ఎక్కబోతున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు మరియు ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఫౌండర్ శ్రీకాంత్ లడ్డు గౌతమ్ అర్జున్ కుమార్ చింటూ ఏషావర్ ఉదయ్ సత్యసాయి శ్యామ్ మొయిన్ కౌశిక్ శశి ఫ్రెండ్స్ ఫౌండేషన్ మిత్రబృందం

## మిర్యాలగూడలో బహుజన ముక్తి పార్టీలో నూతన చేరికలు

**బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శిరిశాల శ్రీనయ్య ఆధ్వర్యంలో నియామక పత్రాలు అందజేత**



**మిర్యాలగూడ 20 మార్చి,( న్యూస్ : 9 )**నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని బహుజన ముక్తి పార్టీ కార్యాలయంలో తెలంగాణ బి.ఎం.పి రాష్ట్ర కార్యదర్శి శిరసాల శ్రీనయ్య ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం నుండి ఇద్దరు సభ్యులు బహుజన ముక్తి పార్టీలో చేరడం జరిగింది. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు బహుజనుల పట్ల అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలపై నిరసిస్తూ ఆయా రాజకీయ పార్టీలకు రాజీనామా చేసి ఈ పార్టీలో చేరడం జరిగిందని పత్రిక ముఖంగా తెలియజేయడం జరిగింది.వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్నా నేటికీ ఇంకా ప్రభుత్వాలు పంచే రేషన్ బియ్యం కొరకు బార్లు తీరాల్సి వస్తుందని ఆ దీనా పరిస్థితికి నెట్ట వేయబడ్డారని విమర్శిస్తూ బహుజనులకి ఇప్పటి వరకు పరిపాలించిన ప్రభుత్వాలలో ఎటువంటి సముచిత న్యాయం జరగలేదని గుర్తించి బహుజనుల అభ్యున్నతి కొరకు పాటుపడుతున్న బహుజన ముక్తి పార్టీ ద్వారా అది సాధ్యమవుతుందని భావించి ఈ పార్టీలో చేరడం జరిగిందని తెలియజేస్తూ బహుజనుల అభ్యున్నత కొరకు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఆ దిశగా మా వంతుగా భవిష్యత్తులో పనిచేస్తూ ముందుకు సాగుతామని తెలియజేయడం జరిగింది.

## నవ్వులు పూయించిన 'ఇదీ సంగతి' స్కిట్

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**ఎన్డీఏ ప్రభుత్వం ఆధ్వర్యంలో విజయవాడ ఏ-కన్వెన్షన్ సెంటర్ నందు ఏపీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు గురువారం ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉత్సాహభరితంగా సాగాయి. ఎమ్మెల్యే జూలకంటి, చిప్ విప్ జీవి "ఇదీ సంగతి" అనే స్కిట్ లో అద్భుతంగా నటించి చూపర్లను ఆకట్టుకున్నారు. ఈ స్కిట్ అసాంతం చూస్తున్న ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి నారా లోకేష్ పడిపడి నవ్వుకుంటూ.. ఉల్లాసంగా తిలకించారు. ఈ స్కిట్ కు జీవి మంత్రి పదవిలో నటించగా.., పలువురు



ఎమ్మెల్యేలు కార్యకర్తలుగా నటించి, స్కిట్ ను అద్భుతంగా పండిచారు.

# కొత్తగూడెం బస్ స్టాండ్ కు మరమ్మత్తులు చేపట్టాలని కోరుతూ బస్టాండ్ ముందు న్యూడెమోక్రసీ ధర్నా

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
జిల్లా కేంద్రంలో ఉన్న కొత్తగూడెం బస్టాండ్ కు మరమ్మత్తులు చేపట్టాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో బస్టాండ్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది అనంతరం ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ కొత్తగూడెం బస్టాండు పాతకాలం నాటిదని ఇది స్థితిలో వస్తాకు చేరుకొని వర్షం వస్తే కురుస్తుంది కింద మొత్తం ఫ్లోరింగ్ పగిలిపోయి కూర్చోడానికి వీలు లేకుండా ఉన్నదని జిల్లా కేంద్రం కావడంతో బస్టాండ్ విస్తీర్ణం కూడా పెంచాలని కొద్ది ప్లేసులలో ఆ హోటల్ లో పార్కింగ్ ల వల్ల బస్సులకు ఇబ్బంది కలుగుతుందని ప్రయాణికులు గురవుతున్నారని ప్రయాణికులు కూర్చోవడానికి బల్లాలు కూడా సరిపోవడం లేదని మంచినీటి సౌకర్యం కూడా లేదని వేలమంది రోజు వచ్చి పోతుంటే నీళ్లు లేక ఇబ్బంది



పడుతున్నారని అంతేకాకుండా ఏమైనా కొందామంటే బస్టాండ్ లో ఎక్కువ ధరతో అమ్ముతున్నారని ఈ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కేంద్రమైన బస్టాండ్ కు నిధులు కేటాయించి కొత్తగా మరమ్మతులు చేపట్టాలని హోటల్ పార్కింగ్ ప్లేస్ ని తీసివేయాలని వారి డిమాండ్ చేశారు.అనంతరం డిపో మేనేజర్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకురాలు బూరుగడ్డ వెంకటమ్మ, ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ సంజీవ్,కోశాదీకారి మోత్కూరి మల్లికార్జునరావు, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు వి.సురేష్,పి డి ఎస్ యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.శ్యామ్,ప్రణయ్ కుమార్ వివిధ ప్రజాసంఘాల నాయకులు ఏ వెంకన్న, బ్రహ్మానందం, లింగయ్య ,రఘు, జస్వంత్,సిద్ధార్థ,మనోహర్ తది తరులు పాల్గొన్నారు.జ

## పార్టీ కోసం కష్టపడితే పదవులు అవే వస్తాయి



**కాంగ్రెస్ లో ప్రతి కార్యకర్తకు గుర్తింపు అదనపు జిల్లా పబ్లిక్ ప్రసిక్యుటర్ ఆత్మ రాములు కు ఘనసన్మానం డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్**

**సిద్దిపేట :**కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని ,ఎవరికి ఏ పదవి ఎవరికిఇవ్వాలో అధిష్టానానికి తెలుసని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ అన్నారు .ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన జిల్లా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాధుల ఆత్మ రాములు కు జిల్లా కాంగ్రెస్ పార్టీ పక్షాన మీసం ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మీసం నాగరాజ్ యాదవ్ మాట్లాడుతూ ఆత్మ రాములు కాంగ్రెస్ పార్టీలో లో క్రియాశీలకంగా పనిచేస్తూ ,గతంలో ఎన్ ఎస్ యు ఐ ,యూత్ కాంగ్రెస్ ,కాంగ్రెస్ పార్టీలో పనిచేసిరని గుర్తు చేశారు .న్యాయవాధీ వృత్తిలో ఉండీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనపుడు కాంగ్రెస్ కార్యకర్తలపై అధికార పార్టీ కేసులు పెడితే వారికీ అండగా ఉండి పలు కేసుల్లో వాదనలు వినిపించి కార్యకర్తలకు ధైర్యాన్నిచ్చారన్నారు .ఆత్మ రాములును పార్టీ అధిష్టానం గుర్తించి ఈ పదవి కట్టబెట్టడాని చూస్తే కష్టపడ్డా ప్రతి కార్యకర్తకు గుర్తింపు వస్తుందన్నదానికి ఇది నిదర్శనం అన్నారు .త్వరలోనే అధిష్టానం అన్ని నామినేటెడ్ పదవులు ఇస్తుందని కష్టపడ్డ ప్రతి కార్యకర్త గుర్తింపు ఇస్తుందని ధీమా వ్యక్తం చేసారు .ఈ కార్యక్రంలో నాయకులూ సాయిబాబా ,కొమ్ము ఎల్లయ్య ,మందపల్లి సంపత్ ,కోరిమి రాజు ,కల్లూరి నర్సయ్య ,పొన్నాల రాజు ,సాధుల పవన్ ,చెరియల రామకృష్ణ , కనకయ్య , గౌస్ ,కురాటి రాజాం తదితరులు పాల్గొన్నారు..

# పాలన చేతకాకపోతే రాజీనామా చేయండి బిఆర్ఎస్ మండల నాయకులు

**తంగళ్ళపల్లి మార్చి 20** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు న్యాయం జరుగక నానా ఇబ్బందులూ పడుతున్నారంటూ ఆరోపణలు చేశారు. మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ పెట్టీ మాట్లాడిన నాయకులు. అనంతరం డైరీ ఆవిష్కరణ చేసిన గులాబి నేతలు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ రాష్ట్ర ప్రజలను నిరాశ మిగిలించింది. ప్రజలు మీపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేశారు.ఆరు గ్యారంటిలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం. ఆరు గ్యారంటిలకు నిధులు కేటాయించలేదు. రైతు భరోసా,రైతు బంధు ,మహాలక్ష్మి, పెన్షన్ల పెంపు వంటి పథకాలను పక్కకు పెట్టీ నిధులు కేటాయించలేదు. మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ కేటాయింపులో సిరిసిల్లకు మొండిచేయి చూపారు.రాష్ట్రంలో 1160 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తామని చెప్పి వాటికి బడ్జెట్ లో 25% మాత్రమే కేటాయించండం శోచనీయం. అందులో కొన్ని మాత్రమే నిర్మాణం పూర్తిచేసి మిగితా వాటిని గాలికి వదిలే ప్రయత్నం చేస్తున్నారు. సిరిసిల్లకు ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అయ్యేలా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి చొరవ చూపాలి. అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టాం, మా పని అయిపోయింది అంటే కుదరదు. పార్లమెంట్ లో బీసీ కులగణన బిల్లును ఆమోదించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలి. నిధులు లేక గ్రామాల్లో జరగవలసిన అభివృద్ధి పనులు ఆగిపోయాయి. ఇప్పటికీ స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ చేతగాని తనమే అవుతుంది. వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపాలి.పాలన చేతగాక పోతే రాజీనామా చేయాలి మాజి ఎంపీపీ మానస రాజుప్రజలకు సంక్షేమ పథకాలను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయిందని పైర్. రాష్ట్రానికి గుండి సున్న బడ్జెట్ ఆరు గ్యారంటిలు 420 మాటలు మహిళలకు రూ.2500 ఇస్తామని చెప్పి మొండిచెయ్యి చూపారు. కళ్యాణ లక్ష్మి, షాది



ముభారక్ ద్వారా పనిరుపేద ఆడబిడ్డల కుటుంబాలకు అండగా అన్న నాయకుడు కేసీఆర్. నిరుపేద ఆడ బిడ్డల పెళ్ళిలకు ఇస్తానన్న తులం బంగారం ఏది,స్కూటీలు ఏవి. కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో ప్రజలు సంతోషంగా లేరు.ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రజలను మోసం చేయడమా మాజి ఎంపీటీసీ కోడి అంతయ్యసంక్షేమ పథకాలు గత బడ్జెట్ లో రూ.49 వేల కోట్లు రిలీజ్ చేస్తే కేవలం రూ.29 వేల కోట్లు ఖర్చు చేశారు.గత మా ప్రభుత్వ హయంలో అన్ని వర్గాల వారికి న్యాయం చేస్తే. మీరు ఇప్పుడు ప్రజలను మోసం చేస్తున్నరు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి రూ.250 కోట్లను అందాల పోటీలు నిర్వహించడానికి కేటాయించడం సిగ్గుచేటు. అలవిగాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధిచెప్పడం ఖాయం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో చేనేత కార్మికులకు అండగా ఉన్నాం. ఇప్పుడు చేనేత రంగాన్ని నిర్వీర్యం చేసి నేతన్నలకు పని లేకుండా చేస్తున్నారు. బడ్జెట్ లో రూ.370 కోట్లను చేనేత రంగానికి కేటాయించడం హేయం. మా ప్రభుత్వ హయంలో చేనేత రంగానికి రూ.1200 కోట్లను కేటేయించి నేతన్నను అన్ని రకాలుగా ఆదుకున్నం. రైతాంగానికి మొండిచేయి ప్యాక్స్ వైస్ చైర్మన్ వెంకట రమణా రెడ్డిరాష్ట్ర బడ్జెట్ లో రైతాంగానికి సరైన నిధులు కేటాయించక పోవడం బాధాకరం, కాళేశ్వరం కట్టి రాష్ట్రాన్ని సస్యశామలం చేసిన ఘనత మాజి సీఎం కేసీఆర్ కు దక్కుతుంది. కాళేశ్వరంలో చిన్న రిపేర్లు ఏర్పడితే దాన్ని రిపేర్ చేయకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారు. నీళ్లు లేక పంటలు ఎండిపోయి పరిస్థితి ఏర్పడింది. దీనికి మూల కారణం కాంగ్రెస్ ప్రభుత్వ చేతగాని తనమే మా ప్రభుత్వ హయంలో రైతు బంధు,రైతు భీమ అందించి అన్నదాతలకు అండగా ఉన్నాం. రాష్ట్రంలో 3 వేల మంది రైతులు చనిపోతే వారి కుటుంబాలు అగమయ్యే పరిస్థితి ఏర్పడింది. రైతులకు రైతు బంధు,రైతు భీమా అందివ్వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గజాభింకర్ రాజన్న, మాజీ ఎంపీపీ మానస రాజు, మాజీ ఫ్యాక్స్ వైస్ చైర్మన్ రమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ కోడి అంతయ్య, జవహర్ రెడ్డి, మల్లారపు నరేష్, గుండు ప్రేమ్ కుమార్, అబ్బాడి అనిల్ రెడ్డి, బండి జగన్, క్యారం జగత్, కొయ్యడ రమేష్, కురుమ రాజయ్య మరియు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## భద్రాచలం కేంద్రంగా ఆదిమ జాతుల కోసం ఒక న్యాయ కళాశాల ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం సొరవ సూపాలి



### పాయం రాష్ట్ర అధ్యక్షులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
**మార్చి 20.**భద్రాచలం ఐటిడిఏ ధర్నా చౌక్ వద్ద జరిగిన సమావేశం సున్నం సుబ్బయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతం అంటేనే పూర్తి అటవీ ప్రాంతం ఈ ఐదవ షెడ్యూల్ బూభాగంలో గడిచిన 76 ఏళ్ల స్వతంత్ర ఫలాలు అన్ని రంగాల్లో ఆదివాసులకు అందడం లేదని ఆరోపించారునేడు ప్రపంచవ్యాప్తంగా దారుణమైన అన్యాయానికి దోపిడీకి గురవుతున్న వర్గం ఏదైనా ఉంటే అది ఆదివాసులేనని గుర్తు చేశారు మెడికల్ ఇంజనీరింగ్ ఐఐటి జేఈఈ వంటి ఉన్నత చదువులు చదివే స్తోమత ఆదివాసీల యువతకు లేనందున మన్యం ప్రాంతంలో ఒక న్యాయ షెడ్యూల్డ్ ప్రాంతం అంటేనే పూర్తి అటవీ ప్రాంతం ఈ ఐదవ షెడ్యూల్ బూభాగంలో గడిచిన 76 ఏళ్ల స్వతంత్ర ఫలాలు అన్ని రంగాల్లో ఆదివాసులకు అందడం లేదని ఆరోపించారునేడు ప్రపంచవ్యాప్తంగా దారుణమైన అన్యాయానికి దోపిడీకి గురవుతున్న వర్గం ఏదైనా ఉంటే అది ఆదివాసులేనని గుర్తు చేశారుకళాశాల ఏర్పాటు చేస్తే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద విద్యార్థులు న్యాయ శాస్త్రం విద్యను అభ్యసించి కొంతమేరకైన చట్టాల పైన అవగాహన చేసుకుని స్వయం ఉపాధి కొరకు సమాజంలో భాగస్వాములు అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు మే మొదటి వారంలో చర్లలో న్యాయ చైతన్య సదస్సును ఏర్పాటు చేస్తామని అన్నారుఈ కార్యక్రమంలో పాయం సన్యాసి కారం సాయమ్మ కారం సుజాత కొమరం నాగమణి తుర్రం నాగలక్ష్మి తెల్లం రాణి తదితరులు పాల్గొన్నారు

# ఆత్మవిశ్వాసం తో పరీక్ష వ్రాయండి

**మీరు చదువుకున్న పాఠశాల కు, సిద్దిపేట జిల్లా కు మంచి పేరు తేవాలి.ఉపాధ్యాయుల కృషి ని , మీ అమ్మ నాన్న ల ఆశయాలు నెరవేర్చండి."పది" ఫలితాల్లో అగ్రస్థానాన్ని నిలబెట్టాలి 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు శుభాశీస్సులు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**



**సిద్దిపేట : :**రేపటి నుండి ప్రారంభం అయ్యే పదవతరగతి పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థిని,విద్యార్థులకు మాజీ మంత్రి ఎమ్మెల్యే, హరీష్ రావు శుభాశీస్సులు తెలిపారు... ఈ సందర్భంగా మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలాల్లో 100% ఉత్తీర్ణత సాధించాలని ఆశిస్తున్నా. సిద్దిపేట నియోజకవర్గం లో ప్రభుత్వ పాఠశాలలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించామని.. ఇందుకు విద్యా శాఖ యంత్రాంగం తో కలసి సమీక్ష నిర్వహించి, అన్ని వసతులు కలిపించామని చెప్పారు మీరు కూడా కష్ట పడి చదివారు..మీ కష్టం వృధా కాదు... మీ భవిష్యత్తు పునాది పదవ తరగతే అని... ఇష్టపడి... ఆత్మవిశ్వాసం తో పరీక్షలు వ్రాయండి... ఉత్తమ ఫలితాలు సాధించి సిద్దిపేట నియోజకవర్గం 100శాతం ఉత్తిర్ణత సాధించాలని ఆకాంక్షించారు.మీ అమ్మ నాన్నల ఆశయాలను నెరవేరుస్తారని ఆశిస్తున్నాను. మీరు విజేతలుగా నిలవాలని ఆశీర్వాధిస్తూ నేను ఉత్తరాలు పంపించాను, టెలికాన్ఫరెన్స్ నిర్వహించాను, వాటికి మీ నుంచి, మీ తల్లిదండ్రుల నుంచి విశేషమైన స్పందన రావడం నాకు ఆనందాన్ని కలిగించింది. అదేవిదంగా మీకు ప్రతి రోజు సాయంత్రం వేళ ప్రత్యేక తరగతులు నిర్వహించి అల్పాహారం ఏర్పాటు చేపించాను, డిజిటల్ కంటెంట్ బుక్స్ పంపించాను, మీరు మంచి ఉత్తిర్ణత సాధించేల ఎప్పటికప్పుడు విద్యా అధికారులతో మాట్లాడాను.. మంచి మార్కులు సాధించిన వారికి బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు పొంది ఉన్నత విద్య చదువుతున్నారు. గత రెండేళ్లలో ఉత్తీర్ణత లోనూ, ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించడంలో మన జిల్లా అగ్రస్థానంలో నిలిచింది. ఈ స్థానాన్ని నిలబెట్టుకొని ముందు తరాలకు ఆదర్శంగా నిలవాలి. మీరంతా ఏకాగ్రత తో పరీక్షలు రాసి అద్భుతమైన ఫలితాలు సాధించాలని కోరుతూ శుభాశీస్సులు...

# వన్ నేషన్ , వన్ ఎలక్షన్ విధానం 1967లోనే ఉంది..





**దేశవ్యాప్తంగా ఒకేసారి జమిలి ఎన్నికతో అనేక ప్రయోజనాలుదేశ భవిష్యత్తు కోసం నేడు జమిలి ఎన్నికలే శ్రేయస్కరంబిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**కరీంనగర్ జిల్లా :**వన్ నేషన్ , వన్ ఎలక్షన్ విధానం (జమిలి ఎన్నికల) 1967 లోనే ఉందని , ఆ రోజున దేశవ్యాప్తంగా లోక్ సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరిగాయని , జమిలి ఎన్నిక విధానం కొత్తేమీ కాదని , ప్రస్తుత పరిస్థితుల్లో దేశ భవిష్యత్తు కోసం జమిలి ఎన్నికలే శ్రేయస్కరమని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం రోజున జమ్మికుంట బిజెపి శాఖ ఆధ్వర్యంలో వన్ నేషన్ , వన్ ఎలక్షన్ వర్క్ షాప్ ప్రోగ్రాం జరిగింది. ఈ వర్క్ షాప్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ వన్ నేషన్ , వన్ ఎలక్షన్ తో ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు వస్తాయని , లోక్ సభ, అసెంబ్లీలకు కలిపి దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే భారీగా ప్రభుత్వ ధన వృధా ఖర్చులుతగ్గుతాయన్నారు.కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే సమయం ఆదాతో పాటు పదేపదే పలుమార్లు ఎన్నికలు జరగకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలనపై దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలకు తరుచూ ఎన్నికల కోడ్ అడ్డంగా మారడం కూడా తగ్గుతుందన్నారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఓటర్ల పోలింగ్ శాతం కూడా గణనీయంగా పెరుగుతుందన్నారు. ముఖ్యంగా స్వాతంత్రం వచ్చిన తర్వాత 1967 వరకు దేశంలోని అన్ని రాష్ట్రాలకు, లోక్ సభకు ఒకేసారి ఎన్నికలు జరిగేవని, ఆ తర్వాత కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు రద్దు కావడం, 1970 లో ఏడాది ముందే లోక్ సభ రద్దు చేయడంతో ఈ విధానం మారిపోయిందన్నారు. 1983లో ఎన్నికల కమిషన్ మరోసారి జమిలి ఎన్నికల ప్రతిపాదనను తెరపైకి తెచ్చిందని , 1999లో లా కమిషన్ నివేదిక ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని లేవనెత్తిన అది ఆచరణలోకి రాలేదన్నారు. రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్ సభ ఎన్నికల కోసం కేంద్ర ప్రభుత్వం భారీగా ఖర్చులు చేస్తుందని , వేర్వేరు సమయాల్లో ఎన్నికలు నిర్వహించడం వల్ల జరుగుతున్న భారీ ఖర్చులను అరికట్టడానికి, ప్రజా ధనాన్ని వృధా కాకుండా, ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు చేపట్టడానికి జమిలి ఎన్నికలను తీసుకురావాల్సిన అవసరం ఉందని మోడీ ప్రభుత్వం భావించిందన్నారు. ఆదిశగానే 2016 లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జమిలి ఎన్నికల ఆలోచనలను ప్రతిపాదించగా, దీనిపై 2017లో నీతి ఆయోగ్ కసరత్తు చేసిందన్నారు. 2022 డిసెంబర్లో జెమిని ఎన్నికలపై లా కమిషన్ వివిధ పార్టీలు, ఈసీ, అధికారులు ,విద్యావేత్తలు, నిపుణుల, అభిప్రాయాలను ఆహ్వానించిందన్నారు. ఆ తదనంతరం కేంద్ర ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీని కూడా ఏర్పాటు చేసిందన్నారు. దీనిపై కమిటీ కేంద్ర ప్రభుత్వానికి నివేదిక కూడా అందజేసిందన్నారు. ప్రధానంగా ఈ నివేదికలో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేందుకు అవసరమైన రాజ్యాంగ సవరణలు, చట్టపరమైన మార్పులను సూచించిందని , అలాగే ఈ జమిలి ఎన్నికల విధానం ద్వారా ఎన్నికల నిర్వహణ ఖర్చులు తగ్గించి, అభివృద్ధి, సామాజిక ఐక్యతను పెంపొందించవచ్చని కమిటీ పేర్కొందన్నారు. కమిటీ నివేదికను కేంద్ర కేబినెట్ ఆమోదించిందని తెలిపారు. ఈ ప్రతిపాదన చట్టంగా మారితే, లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరుగుతాయని, . అనంతరం 100 రోజుల్లోగా నగర, పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలనే యోచన ఉంద న్నారు.కమిటీ సిఫార్సులను అమలు చేయడానికి పార్లమెంట్ ఆమోదంతో పాటు, కొన్ని రాజ్యాంగ సవరణలకు రాష్ట్రాల అసెంబ్లీలు కూడా ఆమోదం తెలపాలని, ఈ ప్రతిపాదనపై రాజకీయ పార్టీల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నాయని, కొన్ని పార్టీలు జమిలి, ఎన్నికలపై మద్దతు తెలుపుతుంటే, మరికొన్ని వ్యతిరేకిస్తు, పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నాయన్నారు. జమిలి ఎన్నికలపై ప్రజల్లో చర్చ జరగాలన్నారు. ఈ ప్రోగ్రాం లో జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు , వన్ నేషన్ వన్ ఎలక్షన్ జమ్మికుంట పట్టణ కన్వీనర్ ఆకుల రాజేందర్, కో కన్వీనర్ జీడిమల్లేష్ , జడల శ్రీనివాస్, కోరే రవీందర్, కేతు పెల్లి రమాదేవి , పోలింగ్ బూత్ అధ్యక్షులు, కుల సంఘ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వేములవాడ కోర్టులో చలివేంద్రాన్ని ప్రారంభించిన న్యాయమూర్తి.




**వేములవాడ** వేములవాడ కోర్టులో న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోర్టుకు వచ్చే కక్షి దారుల దాహార్తించడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ సందర్భంగా చలివేంద్రాన్ని ఏర్పాటుచేసిన న్యాయవాదుల సంఘాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం సీనియర్ సివిల్ కోర్టు ఏజీపీ బొడ్డు ప్రశాంత్ కుమార్ , ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, విద్యాసాగర్ రావు, గడ్డం సత్యనారాయణ రెడ్డి, గోగికారి శ్రీనివాస్, పెంట రాజు, నక్క దివాకర్, బీమా మహేష్, గొంటి శంకర్, మాదాసు దేవయ్య, రేగుల రాజ్ కుమార్, బొడ్డు గంగరాజు, బొజ్జ మహేందర్, మహేష్, నాగేంద్రబాబు, మహిళా న్యాయవాదులు అన్నపూర్ణ సుజాత తదితరులున్నారు.

# మహిళలు డ్రోన్ టెక్నాలజీ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

## -జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.




**పటాన్‌చెరు, :** డ్రోన్ దిది /కిసాన్ డ్రోన్ ఆపరేటర్ శిక్షణా కార్యక్రమముస్థానిక ఆందోల్ మండల మహిళా సమాఖ్య కార్యలయములో డ్రోన్ దిధీ /కిసాన్ డ్రోన్ అపరేటర్ శిషణ కార్యక్రమాన్నిజిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంబించారు.ఈ శిక్షణ కార్యక్రమానికి 10 మండలాల నుండి ఎంపిక చేయబడిన ఆసక్తి మహిళా 54 మంది సభ్యులకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఇది మహిళాల చేత శిక్షణా ఇవ్వబడుతున్న రాష్టంలో మొదటి శిక్షణా కార్యక్రమని వ్యవసాయ సేవలను అందించడానికి డ్రోన్ టెక్నాలజీతో సన్నద్ధం చేయడం ద్వారా మహిళాల నెత్రుత్వంలోని స్వయం సహాయక బృందాలకు సాధికారత కల్పిచడం రైతులకు సేవలు అందించడానికి డ్రోన్లను అందించడం లక్ష్యంగా పెట్టుకున్నమన్నారు. ఈ శిక్షణ ద్వారా కి సం,,రానికి కనీసం లక్ష రూపాయలు అదనపు ఆదాయాన్ని ఉత్పతి చేస్తుందిఅని,ఇదిఆర్థిక సాధికారతకు మరియు సుస్తిరమైన జీవనోపాధికి దోహదం చేస్తుందని జిల్లా కలేక్టర్ తెలియజేసారు.మహిళాకు స్వయం ఉపాధి సాంకేతిక పరిజ్ఞానం అభివ్రుది సురక్షితంగాఉండడం ,ప్రమాదాల నుండి రక్షణ పొందడం మహిళా సాధికారత మహిల సాధికారత కొరకు డ్రోన్ టెక్నాలజీ ప్రతేక శిక్షణ అందించి ఆధునిక వ్యవసాయంలో విలువైన ఆధునిక నైపుణ్యలతో మహిళా సన్నధం చేస్తుందాని ఈ శిక్షణ వల్ల పంటల పర్యవేక్షణ నేల విశ్లేషణ ,ఖచితమైన వ్యవసాయం వంటి పనులను సమర్దవంతంగా నిర్వహించడానికి వీలుకల్పిస్తుంది అని జిల్లా కలెక్టర్ తెలిపారు.డ్రోన్ టెక్నాలజీ పురుగు మందులు ఎరువులు యొక్క ఖచితమైన అనువర్ధనాన్ని పెంచుతుందని సంప్రదాయ వ్యవసాయ పద్ధతులు మారుస్తుంది .ఇది రసాయనల అధిక వినియోగన్ని తగ్గిస్తుందని పర్యావరణ ప్రభావాన్ని కాపాడుతుందని రైతుల ఖర్చను తగ్గిస్తుంది. నైపునన్యాభివ్రుది జ్ఞాన విస్తరణ . ఈ పథకం డ్రోన్ టెక్నాలజీలో ప్రతేక శిక్షణను అందిస్తుంది ,ఎరువులు పురుగుల మందులు మరియు కలుపు మందులను ఖచితంగ వర్తిపజేస్తుంది ,సమన పంపిణీ మరియు సరైన వినియోగాన్ని నిర్ధరించడం వంటి ఆధునిక వ్యవసాయ పదతుల్లో మహిళలు అధునాతన నైపుణ్యాలను పొందేందుకు వీలు కల్పిస్తుందన్నారు.నేల క్షేత్ర విశ్లేషణ డ్రోన్లతో క్రమబదికరించడం ,వివరాత్మక సర్వేలు మరియు సంతనోత్పతి అంచనాలను అనుమతుస్తుంది .ఎక్కువ లేదా తక్కువ నీరు అవసరమయ్యే ప్రాంతాలనుగుర్తించడం ,లికేజిలను గుర్తించడం మరియు నీటి వనరులను సమర్ధవంతంగా నిర్వహించడం ద్వారా మహిళలు నీటిపారుదల నిర్వహణ కూడా మెరుగుపరచవచ్చు కమ్యూనిటి మరియు నెట్వర్కింగ్ అవకాశాలుబీమహిళలు తోటి పాలుగొనే వారి సహాయక నెట్వర్క్ కన్నేట్ అవ్వ వచ్చును, సమాజం మరియు సహకార భావాని పెంపోదిన్వావచ్చును, వారియొక్క అనుభవాలు,సవాళ్ళు,మంచి పద్దతులు నేర్చుకోవచ్చునని తెలిపారు.కార్యక్రమములో సుధాకర్ హెటిరో ,శివప్రసాద్ జిల్లా వ్యవసాయ అధికారి, జంగారెడ్డి వివిధ మండల ,గ్రామాల మహిళా సభ్యులు పాలగోన్నారు..

# ఆరోగ్యమే మహాభాగ్యం



**- కార్మికులు ఆరోగ్యంగా జీవించాలి-కిర్బీ పరిశ్రమ ఉపాధ్యక్షులురాజమహేంద్ర,యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజయ్య చనిపోయిన కార్మికకుటుంబానికి రూ. 26,31,708 చెక్కు అందజేత**

**పటాన్ చెరు :** ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. కార్మికులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆ పరిశ్రమ మెరుగ్గా ఉంటుందని కిర్బీ పరిశ్రమ ఉపాధ్యక్షులు రాజమహేంద్ర, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజయ్యలు అన్నారు. గురువారం పటాన్ చెరు మండలం పాశమైలారం పారిశ్రామికవాడలో లోని కిర్బీ పరిశ్రమలో 6 నెలల క్రితం అనారోగ్యంతో కార్మికుడు శ్రీనివాస్ చనిపోయాడు. పరిశ్రమకు చెందిన కార్మికుడు శ్రీనివాస్ కుటుంబానికి 2631,708 రూపాయల చెక్కును పరిశ్రమ ఉపాధ్యక్షులు రాజమహేంద్ర, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.రాజయ్యలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వేతన ఒప్పందం ప్రకారం పరిశ్రమకు చెందిన కార్మికుడు అనారోగ్యంతో చనిపోయినందున కార్మికుల ఒకరోజు వేతనంతో పాటు రెండింతలు యజమాన్యం తరపున చనిపోయిన కార్మికుని కుటుంబానికి అందజేయడం జరిగిందన్నారు. కార్మికులు ఆరోగ్యాలను జాగ్రత్తగా చూసుకోవాలని వారు కోరారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, చిన్నచిన్న సమస్యలు ఉన్నప్పుడే హాస్పిటల్ కి వెళ్లాలని, నిర్లక్ష్యం చేయకూడదని వారు అన్నారు. కార్మికులకు అండగా కిర్బీ యజమాన్యం ఎప్పుడూ ఉంటుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి విఎస్ రాజు, మల్లేష్, నాగప్రసాద్, తలారి శ్రీనివాస్, మహేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, కవిత, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఇంటర్ ద్వితీయ సంవత్సర జనరల్ పరీక్షలు.



**వేములవాడ** తెలంగాణలో మార్చి 6వ, తేదీన ప్రారంభమైన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర జనరల్ విద్యార్థులకు పరీక్షలు ఈరోజుతో ముగిసాయి.. నేడు జరిగిన రసాయన శాస్త్రం, వాణిజ్యశాస్త్రం, ఒకేషనల్ బ్రిడ్జి కోర్సు పరీక్షలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో 5984 విద్యార్థులకు గాను 5848 విద్యార్థులు హాజరైనారు 136 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు..ఈ పరీక్షలలో విద్యార్థులు అనుకున్న విధంగా మార్కులు స్కోరు చేయలేము అనుకుంటే రాబోయే మే నెలలో జరిగే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల్లో మంచి మార్కులు పొందే అవకాశం ఉంది. కావున సమయాన్ని వృధా చేయకుండా ఆయా సబ్జెక్టులు ప్రిపేర్ కావలసిందిగా ఇంటర్ విద్య జిల్లా నోడల్ అధికారి మరియు పరీక్షల కన్వీనర్ బి నారాయణ ఇంటర్ విద్యార్థులకు తెలియజేశారు..

# కీలక బిల్లుల ఆమోద సమయంలో అసెంబ్లీలో సభ్యుడిగా ఉండడం నా అదృష్టంగా భావిస్తున్న





**ఆర్థిక కష్టాలతోనే 4000 రూపా" పెన్షన్లు పభుత్వం ఇవ్వలేకపోతుందినియోజకవర్గంలోని 5000 మంది నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం కింద లబ్దివేములవాడలో చెక్కుల పంపిణీ కార్య క్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యేఆది శ్రీనివాస్**

**వేములవాడ**తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లు, కీలకమైన ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోద సమయంలో శాసనసభ సభ్యుడిగా ఉండటం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు ప్రభుత్వ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడలో గురువారం అర్బన్ మండల పరిషత్ కార్యాలయంలో అర్బన్ మరియు రూరల్ గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన 40 చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరి కొద్ది రోజుల్లోనే రాజీవ్ యువ వికాసం కింద నియోజకవర్గానికి 5 వేల యూనిట్లు వస్తున్నట్లు ప్రతి ఒక్కరికి 50 వేల నుంచి 4 లక్షల వరకు దీని ద్వారా లబ్ధి పొందవచ్చునని తెలిపారు. అంతేకాకుండా ఇస్తామన్న 4000 రూపాయల పెన్షన్లు ప్రభుత్వం ఆర్థిక కష్టాలతోనే ఇవ్వలేకపోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, అర్బన్ రూరల్ మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిల్లి కనకయ్య, పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వక్లాభరణం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# మంత్రి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలిపిన గాలి అనిల్ కుమార్



**పటాన్ చెరు :** బీసీ కులగరణ పూర్తి చేసి అసెంబ్లీలో బిల్లును ఆమోదించడంతో గురువారం సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాలి అనిల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ.. యావత్ తెలంగాణ బీసీ ప్రజల తరపున శాలువ కప్పి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగిందన్నారు. పకడ్బందీగా కులగణన పూర్తి చేశారని అన్నారు. బీసీ జనాభా లెక్క పక్కాగా తేల్చి విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి, ఆ కోటాకు చట్టబద్ధత కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర శాసనసభలో బిల్లును ఆమోదించిన నేపథ్యంలో మంత్రిని కలిసి ధన్యవాదాలు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు

## రోజూ గోధుమ గడ్డి జ్యూస్‌ను తాగితే

# ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసా..?

ఆరోగ్యంగా ఉండాలని చెప్పి చాలా మంది రాత్రి పూట చపాతీలను తింటుంటారు. పుల్కాల రూపంలో వాటిని కాల్చి తింటారు. దీని వల్ల బరువు తగ్గడంతోపాటు ఇంకా ఎన్నో ప్రయోజనాలు కూడా కలుగుతాయి. గోధుమల్లో ఉండే ఫైబర్ జీర్ణ సమస్యలను తగ్గించడంతోపాటు షుగర్‌ను కూడా అదుపు చేస్తుంది. కనుకనే డయాబెటిస్ ఉన్నవారిని కూడా రాత్రి పూట చపాతీలను తినాలని చెబుతుంటారు. అయితే గోధుమలు మాత్రమే కాదు, వాటి గడ్డి కూడా మనకు ఎంతో ఉపయోగపడుతుంది. గోధుమలను మొలకెత్తించి అనంతరం వాటిని చిన్న కుండీలో నాటితే అవి కొద్ది రోజులకు చిన్న మొక్కలుగా మొలుస్తాయి. అలా మొలిచిన మొక్కలను కాస్త కట్ చేసి అనంతరం వాటి నుంచి జ్యూస్ తీసి తాగాలి. ఇలా గోధుమ గడ్డి జ్యూస్‌ను తాగితే అనేక లాభాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.రక్తహీనతకు..గోధుమ గడ్డిలో ఐరన్ అధికంగా ఉంటుంది. కనుక రక్తహీనత ఉన్నవారికి ఇది మంచి ఔషధంగా పనిచేస్తుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పదవ తరగతి పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించడానికి

### ఏర్పాట్లు పూర్తి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు





**మెదక్ మార్చి 20** పరీక్షలు జరిగే ప్రదేశాలలో ఆ సమయానికి (163) బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలుజిల్లాలో మొత్తం (68) పరీక్ష కేంద్రాల ఏర్పాటుపది వార్షిక పరీక్షలకు మొత్తం (10,388) మంది విద్యార్థుల హాజరుజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌జిల్లాలో పదవ తరగతి పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.గురువారం హవేలీ ఘన్పూర్ మండలం సర్దన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే పది పరీక్షలకు (68) సెంటర్లలో (10388) మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి 12:30గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. 03 ఫ్లైయింగ్ స్క్వాడ్. (17) సిట్టింగ్ స్క్వాడ్ లు, (68) చీఫ్ సూపరింటెండెంట్ లు, (70) డిపార్ట్మెంటల్ అధికారులు, 590 మంది ఇన్విజిలేటర్స్ నియమించామన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ఒక ఏఎన్ఎం, ఒక ఆశా ఉంటారని, ఫ్లయింగ్ స్క్వాడ్ లు రెండు బృందాలుగా, ఒక్కో బృందంలో ముగ్గురు చొప్పున, ఆ ఆరుగురిలో ఇద్దరు రెవెన్యూ నుంచి, ఇద్దరు విద్యా శాఖ నుంచి, ఇద్దరు పోలీసులు ఉంటారన్నారు. మూడు రూట్లలో ముగ్గురు రూట్ అధికారులను కేటాయించామని వెల్లడించారు.పరీక్ష కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు తాగునీరు, బెంచీలు, బల్లలు, కుర్చీలు, మూత్రశాలల సౌకర్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో నిర్దేశించిన ఆయా రూట్లలో మాత్రమే పరీక్ష పేపర్లను పరీక్ష కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హాల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు కానిస్టేబుళ్ళతో బందోబస్తు నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు కాంపౌండ్ వాల్ లేని వాటికి బారికేడ్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లు, ఔషధాలు, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్ లు సరిపడా అందుబాటులో ఉండాలని, పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. అలాగే ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల పని తీరును సరిచూసుకోవాలని తెలిపారు. అలాగే ప్రతి విద్యార్థిని నిశితంగా పరిశీలించిన తర్వాతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని పేర్కొన్నారు. ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఎవరికీ కూడా మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతి లేదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా పరీక్ష ప్రశ్న పత్రాలను, ఓఎంఆర్ షీట్ ల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలని, పరీక్ష పూర్తయిన తర్వాత సంబంధిత జవాబు పత్రాలను అత్యంత జాగ్రత్తగా పటిష్ట భద్రత నడుమ నిర్దేశిత ప్రాంతాలకు పోస్టల్ అధికారులు చేరవేయాలని సూచించారు.అనంతరం విద్యార్థులు తమ సందేహాల నివృత్తికి- జిల్లా విద్యా కార్యాలయాల్లో 9491676947, 9502494882! కంట్రోల్ రూం నంబర్ లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశం ఎన్నికల విధానంలో సమూల మార్పులు జరగాలి



**కరీంనగర్ :**భారతదేశ ఎన్నికల విధానంలో ఒకే దేశం ఒకే ఎన్నిక ( జమిలి ఎన్నికలు) విధానం అత్యవసరమని నగర పశ్చిమ జోన్ వన్ నేషన్, వన్ ఎలక్షన్ వర్క్ షాప్ కన్వీనర్ నరహరి లక్ష్మారెడ్డి అన్నారు నగర పశ్చిమ జోన్ పరిధిలోని డివిజన్ల రాష్ట్ర, జిల్లా ,జోన్ల బిజెపి నాయకులు, శక్తి కేంద్రం ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులతో వన్ నేషన్ వన్ ఎలక్షన్ వర్క్ షాప్ వెస్ట్ జోన్ కన్వీనర్ నరహరి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించారు, సమావేశంలో బిజెపి నాయకులు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో, పార్లమెంటుకు శాసనసభకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఎన్నికల ఖర్చు బాగా తగ్గుతుందని, తరచుగా వివిధ కారణాలతో ఎన్నికలు జరగడం వల్ల దేశం ,రాష్ట్రం అభివృద్ధిలో కుంటు పడుతుందని, ప్రస్తుతం ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానంలో ఎన్నికలు నిర్వహించాలని అన్నారు, ఇట్టి ఎన్నిక విధానంపై అన్ని డివిజన్లకూడలిలో సమావేశాలు నిర్వహించి ప్రజలకు తెలియ జేయాలని అన్నారు, సమావేశంలో ఒకే దేశం ఒకే ఎన్నిక జిల్లా కన్వీనర్ సాయిని మల్లేశం, నాయకులు దూబాల శ్రీనివాస్, జాడి బాల్ రెడ్డి, బండ రమణారెడ్డి,ఎన్నం ప్రకాష్, వాసు, కో కన్వీనర్ ఎలకపల్లి రమేష్, తిరుమల్ రెడ్డి, ప్రసన్నారెడ్డి సిద్ధి సంపత్, ఉప్పరపల్లి శ్రీనివాస్, పర్వత మల్లేశం, కర్ర ప్రభాకర్ రెడ్డి ,నరోత్తం రెడ్డి, బండారి శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు





**మెదక్ మార్చి 20** 88కోట్ల రూపాయలతో...మెదక్ పట్టణంలో అభివృద్ధి పనుల పరుగులునేటి వరకు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 5 కోట్ల 33 లక్షల రూపాయల చెక్కుల అందజేతత్వరలో 25 ఏకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ భవన నిర్మాణంకు శ్రీకారంవిద్యా, వైద్యానికి మొదటి ప్రాధాన్యతగా సెంట్రల్ మెడికల్ స్టోర్ ఏర్పాటుమైనంపల్లి స్వచ్ఛంద సంస్థ నిరంతరం ప్రజాశ్రేయస్సుకు కట్టుబడి ఉంటుందిప్రభుత్వ అధికారులు కమీషన్ లు అడిగితే నిలదీయండిమెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్‌మెదక్ పట్టణంలో పలు అభివృద్ధి పనులు 88 కోట్ల రూపాయలతో పరుగులు పెడుతుందని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. గురువారం మెదక్ పట్టణంలోని స్టేడియం దగ్గరలోని విద్యుత్ భవనం లో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా మెదక్ ఎంఆర్ఓ పుష్పగుచ్ఛం అందజేసి ఆయన స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లలకు దాదాపు 66 మంది కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు 66 లక్షల రూపాయల 7 వేల రూపాయల చెక్కులను అందజేశారు. నేటి వరకు మొత్తంగా 5 కోట్ల 33 లక్షల రూపాయల చెక్కులను అందజేసి ఆదుకోవడం జరిగిందని పేర్కొన్నారు. అంతే కాకుండా ముఖ్యంగా ప్రజలకు కావాల్సింది విద్యా, వైద్యం అని.... అందుకోసం విద్యా కోసం గత పదేండ్లు బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టని మెడికల్ కళాశాలతో పాటు నర్సింగ్ కళాశాలను తెచ్చుకోవడమే కాకుండా తరగతులను కూడా ప్రారంభించుకున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అంతే కాకుండా గతంలో ఏ చిన్న వ్యాది సోకిన ఆ వ్యాదికి సంబంధించి మందులు లేవని చెప్పి రోగులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఇందుకు ఏ ఒక్క రోగి కూడా ఇబ్బంది పడకుండా మెదక్ లోనే సెంట్రల్ మెడికల్ స్టోర్ ను తీసుకువచ్చిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఇదిలా ఉండగా ప్రభుత్వం పరంగానే కాకుండా మైనంపల్లి స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజేషన్ ద్వారా ఎన్నో రకాల సేవలందిస్తున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఎం.ఎస్.ఎస్.ఓ. స్వచ్ఛంద సంస్థ నిరంతర ప్రక్రియ అని, పేద ప్రజల పక్షాన ఎల్లప్పుడు నిలుస్తుందని ఆయన గుర్తుచేశారు. అంతే కాకుండా ప్రభుత్వ శాఖల అధికారులు ఏదైనా పనికోసం కమీషన్ లు అడిగితే అక్కడే నిలదీయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మధుసూదన్ రావు, మాజీ తాజా కౌన్సిలర్ లు దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, ప్రవీణ్ గౌడ్, దాయర రాజలింగం, లక్ష్మినారాయణ, ఆవారి శేఖర్, వసంత్, గోదల సాయి, రాగి అశోక్, గాడి రమేశ్, దేవుల, ప్రవీణ్, పద్మ మనోజ్ కుమార్, ఉమర్, వెంకట నారాయణ, శివరామక్రిష్ణ, మెదక్ మండల నాయకులు శ్రీనివాస్ చౌదరి, రాజు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.ఇలియాజ్ మెడికల్ స్టోర్ ప్రారంభం...మెదక్ పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలోని ఇలియాజ్ మెడికల్ స్టోర్ ను మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దుకాణ యాజమాన్యం శాలువాతో ఘనంగా సత్కరించారు.

# తాను మరణించినా నేత్రాలు సజీవం.



**కరీంనగర్ జిల్లా :** తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన కిన్నెర మల్లయ్య (56) బుధవారం రాత్రి మానకొండూర్ మండలం శంషాబాద్ వద్ద జరిగిన రోడ్ ప్రమాదం లో మృతి చెందారు.కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు మృతుని నేత్రాలను ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి కి దానం చేసారు.తన తండ్రి చనిపోయినా మరొకరి జీవితానికి నేత్రాలు ఉపయోగపడాలనే ఆశయం తో తన తండ్రి నేత్రాలను దానం చేసినట్లు మల్లయ్య కొడుకు అనిల్ పేర్కొన్నారు. అనిల్ చేసిన ఈ గొప్ప కార్యక్రమం అవయవ దానం స్ఫూర్తి ని కలిగిస్తుందని గ్రామస్తులు అభినందించారు .గురువారం జరిగిన అంత్యక్రియల కార్యక్రమంలో గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రస్తుతం అనిల్ బీజేపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గా వ్యవహారిస్తున్నారు.

# నేటి నుండి పది పరీక్షలు

### వేములవాడలోఅన్ని ఏర్పాట్లుపూర్తి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయండి మండల విద్యాధికారి భూక్య బన్నాజి



**వేములవాడ :**వేములవాడ మండల కేంద్రంలోని గర్ల్స్ హైస్కూల్, హంసిని, గౌతం, కిడ్స్ కాన్వెంట్, శ్రీ చైతన్య, బాయ్స్ హైస్కూల్ ఆరు పరీక్షా కేంద్రాలలో శుక్రవారం నుండి నిర్వహించే పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని మండల విద్యాధికారి భూక్యబన్నాజి తెలిపారు. 1243 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారని, ఈ పరీక్షలు శుక్రవారం నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఉదయం 9:30 నుండి 12.30 నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలను గురువారం ఆయన తనిఖీ చేశారు. మంచినీటి , వైద్య సౌకర్యం అందుబాటులో ఉంటాయని, అలాగే విద్యార్థినీ విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని హాల్ టికెట్ , బ్లూ, బ్లాక్ పెన్ ,లాంగ్ స్కేల్ తమ వెంట తెచ్చుకోవాలని, విద్యార్థులు పరీక్ష కేంద్రంలో నిర్ణీత సమయానికి 5 నిమిషాలు గ్రేస్ పీరియడ్ ఉంటుందని , ఆ తరువాత ఎట్టి పరిస్థితుల్లో పరీక్ష కేంద్రలోకి అనుమతించరని విద్యాధికారి బన్నాజి తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాలలో చీఫ్ సూపర్డెంట్ బూర సదానందం, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ లక్ష్మణ్, పట్టణ సిఆర్ సి ఆకుల శ్రీనివాస్ పరీక్ష ఏర్పాట్లను పరిశీలించారు

# తైబజార్ రుసుము నిర్ణయించిన ప్రకారం వసూలు చేయాలి

- **తై బజార్ ఎక్కువ వసూలు చేస్తే చర్యలు ..**
- **రశీదు తప్పని సరిగా ఇవ్వాలి ..**
- **మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి ..**



**తూప్రాన్, మార్చి 20,** తూప్రాన్ మున్సిపల్ పరిధిలో తైబజార్ రుసుమును మున్సిపల్ కార్యాలయం నిర్ణయించిన ప్రకారం వసూలు చేయాలని, ఏమైనా డబ్బులు ఎక్కువగా వసూలు చేసినట్లు ఫిర్యాదులు వస్తే మాత్రం గు త్తేదారుపైన చర్యలు తీసుకొని లైసెన్సును రద్దుచేస్తామని మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి హెచ్చరించారు. గంపకు 1 నుంచి 15 బాక్సుల వరకు 100 రూపాయల, 15 నుంచి 50 బాక్సుల వరకు 250 రూపాయ లు, 51 నుంచి అంతకన్నా ఎక్కువ బాక్సులుంటే 500 రూపాయలు, నేలపై కూరగాయలు పెట్టుకొని అమ్మితే 30 రూపాయలు, అరటిపండ్ల బండికి 25 రూపాయలు, సైకిలు పై పెట్టుకొని అమ్మితే 20 రూపాయలు, ఆటోదారుని నుంచి టాటాఎస్ వాహన దారుడి నుంచి 100 రూపాయలు, లారీ,వ్యాను,డీసీఎం వాహనం నుంచి 200 రూపాయలు, ఇటుక,కంకర,ఇసుక లారీకి 120 రూపాయలు, ఎండు మిర్చి,పండు మిర్చి అమ్మేవారి నుంచి 60 రూపాయలు, పచ్చి మిర్చి సంచికి 30 రూపాయలు, బండిదారుని నుంచి 30 రూపాయల చొప్పున తైబజార్ రుసుమును వసూలు చేయాలని కమిషనర్ గుత్తేదారు కు సూచించారు. తీసుకున్న రుసుము డబ్బులకు కశ్చితంగా రశీదును ఇవ్వాలని ఆయన గుత్తేదారుకు సూచించారు.అలాగే అమ్మకం దారులు కూడా ఇచ్చిన డబ్బులకు రసీదును అడిగి తీసుకోవాలని కమిషనర్ సూచించారు. తాము నిర్ణయించిన తైబజారు రుసుముకన్నా రూపాయి ఎక్కువ తీసుకున్నట్లు తెలిస్తే మాత్రం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని కమిషనర్ తెలిపారు. యేడాది కాలం గడువు పీరియడ్ లో వ్యాపారుల దగ్గర నుంచి ఎలాంటి ఫిర్యాదులు గాని. గొడవలు కానీ లేకుండా తైబజారు ఫీజును వసూలు చేసుకోవాలని కమిషనర్ గణేష్ రెడ్డి గుత్తేదారుకు సూచించారు.

# బీసీ రిజర్వేషన్ కల్వకుంట్ల కవిత గారి పోరాట ఫలితం.

### - పుల్కల్ మండల యూత్ అధ్యక్షుడు హర్షత్



**సంగారెడ్డి** :తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో 42% బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదించడాన్ని టిఆర్ఎస్ యూత్ పుల్కల్ మండల అధ్యక్షుడు హర్షత్ హర్షం వ్యక్తం చేశారు.ఈ విజయానికి ప్రధాన కారణం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కృషి అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి అనేక రౌండ్ టేబుల్ సమావేశాలు, సభలు, సదస్సులు, చర్చలు, ధర్నాలు నిర్వహించడం ద్వారా బీసీ హక్కుల సాధనకు కవితక్క గారు నిరంతరం శ్రమించారనిగుర్తుచేశారు.తెలంగాణ ప్రభుత్వం ఈ బిల్లును ఆమోదించడం బీసీ వర్గాల సమగ్ర అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుంది. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం లభించేందుకు ఇది ఒక గొప్ప ముందడుగు అని హర్షత్ పేర్కొన్నారు.ఈ చారిత్రక నిర్ణయానికి కృషి చేసిన కవితక్క కు జిల్లా ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# నేటి నుంచి పది పరీక్షలు

### రాజన్న సిరిసిల్ల జిల్లాలో35 కేంద్రాలు ఏర్పాటు

**వేములవాడ.** రాజన్న సిరిసిల్ల జిల్లాలోజిల్లాలో ఈ నెల 21వ తేదీ (శుక్రవారం) నుంచి 04 ఏప్రిల్ 2025 వరకు పదోతరగతి పరీక్షలు నిర్వహించనున్నారు.ఆ తరువాత ఎట్టి పరిస్థితుల్లో పరీక్ష కేంద్రలోకి అనుమతించరని విద్యాధికారి బన్నాజి తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాలలో పదోతరగతి లో 3051 బాలురులు, 3717 బాలికలు మొత్తం 6768 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు వీటి నిర్వహణకు 36 పరీక్షా కేంద్రాలను, ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపర్డెంట్ ఒక డిపార్ట్మెంటల్ ఆఫీసర్ స్టేట్ లెవెల్ అబ్జర్వర్ ఫ్లయింగ్ వర్డ్ సిట్టింగ్ స్క్వేర్ లను నియమించడం జరిగిందని ఉ. 9.30 నుండి మ.12.30 వరకు పరీక్షలు జరుగుతాయని జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రావు తెలిపారు.

# అదనపు ఇంటి పన్ను సమస్యను పరిష్కరించాలి.



**దుండిగల్, మార్చి 20 :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విధించిన అదనపు పన్ను సమస్యను పరిష్కరించాలని 18వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలను వీరేందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల ప్రజలు అదనపు ఇంటి పన్ను విధింపుతో మధ్యతరగతి కుటుంబాలు ఆ భారాన్ని చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నామని డివిజన్ మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో సమస్యపై వెంటనే స్పందించిన మాజీ కార్పొరేటర్ కాలనీ ప్రజలతో కలిసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ )లోపు సమస్యను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ వీరేందర్ రెడ్డితో పాటు కాలనీ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎం.సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డితో పాటు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో విద్యారంగం అంటే ఎందుకు ఇంత చిన్నచూపు

**రాష్ట్ర బడ్జెట్ ను సవరించి విద్యారంగానికి 30% నిధులను కేటాయించాలిజిల్లా కార్యదర్శి గజ్జల శ్రీకాంత్**



**కరీంనగర్, మార్చి 20** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి తక్కువ ప్రాధాన్యత ఇస్తూ కేటాయించిన బడ్జెట్ ను నిరసిస్తూ గురువారం ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీగా తెలంగాణ చౌరస్తా వద్ద బడ్జెట్ పత్రాలను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గజ్జల శ్రీకాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పూర్తిగా విద్యారంగాన్ని విస్మరిస్తున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో కనిపిస్తుంది. రోజురోజుకు విద్యారంగం పూర్తిగా సమస్యలతో సతమతమవుతున్న కానీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా ఈ బడ్జెట్ పెట్టడం జరిగింది. రాష్ట్ర బడ్జెట్లో కేవలం విద్యారంగానికి కేటాయించింది 23108 కోట్లు మాత్రమే కేటాయించారు, ఇప్పటికే పెండింగ్లో దాదాపు 8,000 కోట్లకు పైగా స్కాలర్షిప్లు రియంబర్స్మెంట్లు విద్యార్థులకు రావాల్సి ఉంది. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా కనిపిస్తుంది గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ రోజురోజుకు పెరిగిపోయి చాలామంది విద్యార్థులు అస్తవ్యస్తకు గురై చనిపోతున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో చాలా ఘటనలు చూసాం. అదేవిధంగా సంక్షేమ హాస్టళ్లు అద్దె భవనాలలో కొనసాగుతూ అరకుల వసతులతో కనీస మూత్రశాలలు మరుగుదొడ్లు సరిగా లేని పరిస్థితి ఉంది. పాఠశాలల్లో, జూనియర్ కళాశాలలో సరియైన అధ్యాపకులు, ప్రయోగ శాలలు లేని పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉంది. వీటన్నిటిని పట్టించుకోకుండా విద్యారంగాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుప్పట్లో పెట్టుకొని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్న పరిస్థితి కనిపిస్తుంది. అదేవిధంగా కరీంనగర్ జిల్లాలో చదువుకొని ఈరోజు బీసీ సంక్షేమ మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ అసెంబ్లీ సమావేశాల్లో కనీసం సంక్షేమ హాస్టళ్లపైన మాట్లాడిన పరిస్థితి లేదు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్ లు అన్ని అద్దె భవనాల్లో కొనసాగుతున్నా కానీ ఈరోజు సంక్షేమ మంత్రి పట్టించుకున్న పరిస్థితి లేదు. అదేవిధంగా అసెంబ్లీ సమావేశంలో ఉన్న ఎమ్మెల్యేలు మంత్రులు కనీసం విద్యార్థుల సమస్యల పైన మాట్లాడిన పరిస్థితి కనబడలేదు. కావున ఇప్పటికైనా రాష్ట్ర బడ్జెట్ సవరించి విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేయడం జరుగుతుంది. లేనియెడల రానున్న రోజుల్లో ఎమ్మెల్యేల, మంత్రుల కార్యాలయాలు, సెక్రటేయట్ ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆసంపల్లి వినయ్ సాగర్, సహాయ కార్యదర్శి ఇషాక్క, దుర్గం బొగేశ్వర్ జిల్లా కమిటీ సభ్యులు రత్నం సురేష్, తిప్పరపు రోహిత్, సందేశ్, రాకేష్, మానస, నాయకులు అక్షయ్, రాకేష్, విష్ణు, అజయ్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు..

# నీటి శుద్ధికరణ యంత్రము ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి



**నాగల్ గిద్ద, మార్చ్ 20** నాగల్ గీద్ద మండల పరిధిలోని కరస్ గుత్తి గిరిజన గురుకుల పాఠశాలలో నీటి శుద్ధికరణ యంత్రము ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి వారు మాట్లాడుతూ యంత్రము 2 లక్షల రూపాయలు విలువగల నీటి శుద్ధి కరణ యంత్రము విరాళంగా ఇచ్చిన మండల తాసిల్దార్ శివకృష్ణ ఉద్యోగం చేసుకుంటూ గిరిజన పిల్లల కోసం అందించడంతో శివకృష్ణ కు ఎమ్మెల్యే సంజీవరెడ్డి అభినందించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు తెలిపారు. పాఠశాల హైమస్ట్ లైట్ త్వరలో ఏర్పాటు చేస్తానని డార్మెటరీ గదులు త్వరలో పూర్తి చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ధైర్యంగా చదివి ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మన్మధ కిషోర్, తాసిల్దార్ శివకృష్ణ, ఎస్ఐ సాయిలు, ప్రిన్సిపల్ ఇంద్రజ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సచిన్ పటేల్ ఎస్టీ సెల్ నాయకులు నారాయణ యాదవ్ మాజీ ఎంపిటిసి పండరినాథ్, మాజీ సర్పంచ్ గుండె రావు పాటిల్,అనిల్ పాటిల్, అంబ్రేష్ గడ్డే, సురేష్ జాదవ్,అబ్దుల్ రహీం, సోపాన్ రావు పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి

**బి కె యం యు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్**



**కరీంనగర్, మార్చి 20 :** ఉపాధిహామీ కూలీలు పని చేస్తున్న పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించి కూలీలకు రక్షణ కల్పించాలని బి కె యం యు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ కోరారు. గురువారం బి కె యం యు ఆధ్వ ర్యంలో ఉపాధిహామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ డిఆర్ డివో శ్రీధర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో పని చేస్తున్న మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు, మౌళిక వసతులు లేక తీవ్ర ఎండ ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పని ప్రదేశాల్లో మంచినీటి సౌకర్యం, నీడ సౌకర్యం ఏర్పాటు చేయాలని, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని,వో ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణి చేయాలని, దూర ప్రదేశాలకు వెళ్లే కూలీలకు రవాణా సౌకర్యం కల్పించాలని అన్నారు. గ్రామ సభలో గుర్తించిన పని ప్రదేశాలు కూలీలకు అనువుగా లేక పోవ డం వల్ల మేటి పెట్టిన కోలుతలకు అనుగుణగా పని చేయలేక పోతున్నారని, గడ్డ పారలతో తవ్విన మట్టి రావడం లేదని దీనివల్ల రోజుకు 100 రూపాయలు కూలీ పడడం లేదని అన్నా రు. కూలీలకు గడ్డపార, పార పదును చేయించడానికి డబ్బులు చెల్లించాలని, అధికారుల పర్యవేక్షణ ఎల్లవేళలా ఉం డాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ రెట్లను 600 రూ పాయలకు పెంచాలని, 200 రోజులు కూలీలకు పని కల్పి ంచాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు బోయిని అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు ఎగుర్ల మల్లేశం,నాయకులు నల్లగొండ శ్రీనివాస్, రాజయ్య పాల్గొన్నారు.

# అసెంబ్లీలో బిల్లు పాస్,

**బీసీలకు 42% రిజర్వేషన్ ఆమోదం చేసినముఖ్యమంత్రి, మంత్రి వర్గాని కిధన్యవాదములు!!రావుల శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్, బీసీ సంక్షేమసంఘం నాయకులు.**



**కరీంనగర్/తిమ్మాపూర్, మార్చి 20:** తిమ్మాపూర్ మండలం..తెలంగాణ రాష్ట్రములో గత కొన్ని సంవత్సరాల నుండి బీసీలు రిజర్వేషన్ కొరకు పోరాటం చేస్తున్నారాని, కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ఎన్నికలలో బీసీలకు మాటభారత్ జోడో యాత్రలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ, 42% బీసీలకు రిజర్వేషన్ కల్పించారాని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుల గణన చేసి బీసీలు 56.36 % లెక్క తెలిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రత్యేక చోరువతో అసెంబ్లీలో బీసీ బిల్లు 42% రిజర్వేషన్ ప్రవేశపెట్టి బిల్ పాస్ చేసినందుకు తిమ్మాపూర్ మండలం బీసీ సంక్షేమ సంఘం, కాంగ్రెస్ నాయకులు రావుల శ్రీనివాస్ గౌడ్ కీ, మంత్రి వర్గానికి ప్రత్యేక ధన్యవాదములు తెలియచేస్తున్నాము. గత ప్రభుత్వాలు మాయ మాటలు చెప్పి బీసీలను మోసం చేసారని రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి కుల గణన చేసి బీసీ లా మన్ననలు పొందారు. కావ్వంపల్లి సత్యనారాయణకి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**-నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**



**నాగల్ గిద్ద, మార్చ్ 20 :** నాగల్ గీద్ద మండల కేంద్రంలో గురువారం మండల పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పాటిల్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు మరియు తెలంగాణలో ఓబీసీ రిజర్వేషన్ పెంచుతామని బీసీ డిక్లరేషన్ సభ కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ మాట ఇచ్చిన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నెరవేరుస్తామని అన్న సందర్భంగా అట్టి బిల్లును అసెంబ్లీలో ఆమోదించి అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలపడం జరిగింది అందుకుగాను బీసీలకు రాజకీయంగా విద్యా, ఉద్యోగ బీసీ రిజర్వేషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని మరియు భారతదేశంలో ఏ రాష్ట్రం కూడా చేయని ఇట్టి కులగలణ చేసి తెలంగాణ రాష్ట్రం చరిత్ర సృష్టించిందని ఎమ్మెల్యే సంజీవ రెడ్డి అన్నారు. అందుములంగా ప్రజల మధ్యలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చిత్రపటాలకు పాలభిషేకం నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి చేశారు. ఈ కార్యక్రమంలో వారితో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పాటిల్, పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంతోష్ పాటిల్, మండల ఎస్టీ సెల్ నాయకులు నారాయణ జాదవ్, మాజీ ఎంపీటీసీ పందరినాథ్, సంజీవ్ పాటిల్, బీసీ సెల్ ఎస్సీ సెల్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రేవంత్ రెడ్డి పాపమే రైతన్నకు శాపంలా మారింది : కేటీఆర్



సూర్యాపేట : ఇవాళ తెలంగాణ వ్యాప్తంగా పంటలు ఎండుతున్నాయి అంటే కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి పాపమే రైతన్నకు శాపంలా మారిందని పేర్కొన్నారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.రైతులకు రావాల్సిన 37 వేల కోట్ల రూపాయలు ఢిల్లీలో రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ఖర్గే ఖాతాల్లో టింగు టింగు మనీ పడుతున్నాయి. కేసీఆర్ కాంగ్రెస్ సన్నాసులను నమ్మితే రైతుబంధుకి రామ్ రామ్ అయితదని ముందే చెప్పిండు. అదే ఇవాళ జరిగింది. నీళ్ల మంత్రి నల్లగొండలోనే ఉన్నా చుక్కనీరు తేలేకపోతున్నారు. ఎస్ఎల్బీసీ ప్రమాదం జరిగితే ఒక మంత్రి పోయి చాపల కూర చేపించుకొని తిన్నాడు అని కేటీఆర్ విమర్శించారు.అధికారం మాత్రమే పోయింది ప్రజల్లో అభిమానం మాత్రం అలాగే ఉంది. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుంది గాడిదని చూస్తేనే గుర్రం విలువ తెలుస్తుంది. అట్లనే కాంగ్రెస్ కంచర గాడిదలను చూసిన తర్వాతనే ప్రజలకు కేసీఆర్ గొప్పతనం తెలిసి వచ్చింది. కేసీఆర్ ఉన్నప్పుడు వచ్చిన నీళ్లు కాంగ్రెస్ ఉన్నప్పుడు ఎందుకు రావడం లేదని అడిగితే ఏ ఒక్క కాంగ్రెస్ నేత సమాధానం చెప్పడం లేదు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం నుంచి నీళ్ళు రాకపోతే మరిప్పుడు కాంగ్రెస్ కట్టిన ఎస్సారెస్పీ నుంచి నీళ్లు ఎందుకు రావడం లేదు. కేసీఆర్ మీద ఉన్న గుడ్డి ద్వేషంతో మేడిగడ్డ చిన్న పర్రెను రిపేరు చేయించకుండా గోదావరి నీళ్లను ఆంధ్రకు వదిలేస్తున్నారు. కృష్ణానదిలో 36 శాతం నీళ్లను కేసీఆర్ ప్రభుత్వం వాడుకుంది. కానీ ఈ కాంగ్రెస్ సన్నాసుల ప్రభుత్వం 24 శాతం నీళ్లను కూడా వాడుకోలేదు. నీళ్లు వాడుకునే తెలివి లేదు. నీటిని పొదుపు చేసుకునే తెలివి లేదు. చెరువులనునింపే తెలివి లేదు. భూగర్భ జలాలను పెంచే తెలివి లేదు అని కేటీఆర్ మండిపడ్డారు.కాంగ్రెస్ వైఫల్యాలను బిజెపి ప్రశ్నించదు. బడే భాయ్ మోడీ చోటే బాయ్ రేవంత్ మధ్య ఆ అండర్‌స్టాండింగ్ ఉంది. తెలంగాణకు గొంతుగా బిఆర్ఎస్ ఉండొద్దని కాంగ్రెస్ బీజేపీల ఉమ్మడి లక్ష్యం. కేసీఆర్ తెలంగాణ పక్షం కాంగ్రెస్ బిజెపి ఢిల్లీ పక్షం. రేవంత్ రెడ్డి అవినీతిని ఆధారాలతో సహా కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన ఇప్పటివరకు ఎలాంటి చర్య తీసుకోవడం లేదు. ఒక్కొక్క గ్రామం నుంచి బండ్లు కట్టుకుని వరంగల్ సభకు సూర్యాపేట, ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి ప్రజలు తరలి రావాలి. కాంగ్రెస్, బిజెపి గుండెల్లో రైళ్లు పరిగెత్తించాల్సిన సందర్భం ఏప్రిల్ 27.. రొక్కసారి గులాబీ సైన్యం కదం తొక్కాలి అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# యాసంగి సీజన్ లో ధాన్యం కొనుగోలు చేసేందుకు పకడ్బందీ చర్యలు

**అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**



**రాజన్న సిరిసిల్ల, మార్చి 30 :** జిల్లాలో యాసంగి మార్కెటింగ్ సీజన్ 2024-25 లో పండిన నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ ఖిమ్యా నాయక్ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ ఖిమ్యా నాయక్ రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ తన చాంబర్ లో యాసంగి మార్కెటింగ్ సీజన్ 2024-25 ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. వరి కోతల వివరాలు, గన్ని సంచుల లభ్యత, వరి సాగు విస్తీర్ణం, రైతుల సంఖ్య, పంట దిగుబడి, వాటిని ఏ రైస్ మిల్లులకు పంపుట మొదలగు వివరాలను కొనుగోలు కేంద్రాల వారిగా అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖిమ్యా నాయక్ మాట్లాడుతూ, జిల్లాలో 2 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందనే అంచనా ఉందని, వీటి కొనుగోలుకు అవసరమైన కొనుగోలు కేంద్రాల తుది జాబితా సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. యాసంగి ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏ మాసం ఎంత ధాన్యం దిగుబడి కొనుగోలు కేంద్రాలకు వస్తుందో మండలాల వారిగా ముందస్తుగానే ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. హార్వెస్టర్లతో సమావేశం నిర్వహించి టోకెన్ పద్ధతి ప్రకారం క్రమ పద్ధతిలో పంట కోతలు జరిగి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం చేరుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుత యాసంగి కొనుగోలు సీజన్ లో వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల కేంద్రాలను తగ్గించి వాటి స్థానంలో ఐకేపి కేంద్రాలు ఎక్కువ ఏర్పాటు చేయాలని అన్నారు. ఆకస్మిక వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు.జిల్లాలో అందుబాటులో ఉన్న ఎలక్ట్రానిక్ వేయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు , ప్యాడి క్లీనర్లు, టార్ఫాలిన్ లు కొనుగోలు కేంద్రాలకు ఎన్ని అందిస్తున్నారు. పూర్తి వివరాలు నివేదిక అందజేయాలని పౌరసరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖిమ్యా నాయక్ మాట్లాడుతూ, జిల్లాలో 2 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందనే అంచనా ఉందని, వీటి కొనుగోలుకు అవసరమైన కొనుగోలు కేంద్రాల తుది జాబితా సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసే ధాన్యం కొను గోలు కేంద్రాల్లో వేయింగ్ యంత్రాలను పరీక్షించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు దాన్యం వచ్చే షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు దగ్గరే ధాన్యం నాణ్యతను కట్టుదిట్టంగా పరిశీలించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు ఉండడానికి వీలు లేదని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి అధికారులు, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందజేయాలని తెలిపారు.ఈ సమావేశంలో డిఎం సివిల్ సప్లై అధికారి రజిత, డిసిఎస్ఓ వసంత లక్ష్మి, జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్, అదనపు డిఆర్డిఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ చేస్తే చర్యలు తప్పవు.. టీఎఫ్‌సీసీ వార్నింగ్.

తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ వ్యవహారం హాట్‌టాపిక్‌గా మారింది. యాప్స్ వ్యవహారంలో పలువురు నటీనటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లపై పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా ఈ వ్యవహారంపై తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ సైతం ప్రకటన విడుదల చేసింది. కొందరు తెలియక.. మరికొందరు తెలిసే ప్రమోషన్స్ చేస్తున్నారని అభిప్రాయపడింది. సినీ ఇండస్ట్రీకి చెందిన వారైనా.. మరొకరైనా చట్టానికి, న్యాయానికి కట్టుబడి ఉండాల్సిందేనని పేర్కొంది. రెండురోజులు బెట్టింగ్ యాప్ కేసుల వ్యవహారంపై సినీ ఇండస్ట్రీలోనూ చర్చ జరుగుతుందని.. యాప్‌ల కారణంగా సమాజానికి చెడు జరుగుతుంటే.. అది ముమ్మాటికి తప్పేనని.. ఈ విషయంలో రెండురోజుల్లో 'మా'కు లేఖ రాయనున్నట్లు చెప్పింది. యాప్స్ ప్రమోషన్స్ నిర్వహించే నటీనటులపై చర్యలు తీసుకోవాలని 'మా'ను కోరనున్నట్లు టీఎఫ్‌సీసీ పేర్కొంది.ఈ విషయంలో సభ్యులకు అవగాహన కల్పించాలని కోరింది. డబ్బుల కోసం.. రాత్రికి రాత్రే ఫేమ్ అయ్యేందుకు బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ చేస్తున్నారని.. వాటిని ప్రోత్సహించడం తప్పని.. సమాజానికి హాని చేసే వాటిపై విచక్షణతో వ్యవహరించాలని సూచించింది. మీకు సెలబ్రిటీ హోదా ఎవరు ఇచ్చారు? ఆ హోదా ఇచ్చినందుకు ప్రజలకు చెడు చేయాలనుకుంటే ఎలా? అని ప్రశ్నించింది. ఈ విషయంలో తెలుగు ఫిల్మ్ చాంబర్ బాధ్యతగా అవగాహన కల్పిస్తామని.. అయినా యాప్‌ల కోసం ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. చాలా మంది అగ్ర నటీనటులకు పలు సంస్థలు అవకాశాలు ఇచ్చాయని.. రూ.కోట్లు ఆఫర్ చేసినా ప్రచారం చేసేందుకు అంగీకరించలేదని గుర్తు చేసింది. బెట్టింగ్ యాప్స్ ప్రోత్సహించడం వల్ల యువత వాటికి బానిసవుతున్నారని.. ఇండస్ట్రీకి చెందిన వారైనా.. యూట్యూబర్స్ అయినా యువత చెడిపోయేందుకు కారకులు కాకూడని టీఎఫ్‌సీసీ అభిప్రాయపడింది.

తెలుగు చలనచిత్ర పరిశ్రమ

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఏపీకి వచ్చిన కాదంబరీ జెత్వానీ.. వైసీపీలో టెన్షన్



**ముంబై :**ముంబైకి చెందిన సినీ నటి కాదంబరీ జెత్వానీ ఏపీకి వచ్చారు. డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాను కలిశారు. గత ప్రభుత్వంలో ఆమెపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేశారని ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులపై అభియోగాలు ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమె డీజీపిని కలిసి తనపై నమోదైన కేసులను రద్దు చేయాలని కోరారు. మరోవైపు జెత్వానీ రావడంతో ఏం జరుగుతోందని వైసీపీ నేతలు టెన్షన్ పడుతున్నట్లు చెబుతున్నారు.ముంబైకి చెందిన సినీ నటి కాదంబరి జెత్వానీపై అక్రమ కేసులు బనాయించారనే ఆరోపణలతో వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్ అరెస్టు అయ్యారు. ఈ కేసులో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారనే ఆరోపణలతో సీనియర్ ఐపీఎస్ అధికారులు పీఎస్ఆర్ ఆంజనేయులు, కాంతిరాణా టాటా, విశాల్ గున్నీని సస్పెండ్ చేశారు. ఇటీవలే వారి సస్పెన్షన్ ను మరో ఆరు నెలలు పొడిగించారు.వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్ స్థలానికి సినీ నటి కాదంబరి జెత్వానీ తప్పుడు పత్రాలు క్రియేట్ చేసి విక్రయించాలని చూశారని ఆమెపై గత ప్రభుత్వంలో కేసు నమోదైంది. ఈ కేసులో పోలీసులు ఆమెను అరెస్టు చేశారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తనకు జరిగిన అన్యాయంపై బాధితురాలు కాదంబరి జెత్వానీ పోలీసులను ఆశ్రయించారు. ఆమె ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు సంచలన విషయాలు బయటపెట్టారు. ఆమె తప్పుడు కేసు పెట్టారని తేల్చారు. ఈ కేసులో వైసీపీ నేత విద్యాసాగర్ అరెస్టు కాగా, ఐపీఎస్ అధికారులపైనా ఎఫ్ఐఆర్ నమోదైంది. అయితే తనపై తప్పుడు కేసు పెట్టారని తేల్చిన పోలీసులు, ఆ కేసులను ఇంతవరకు ఎత్తివేయలేదని కాదంబరి జెత్వానీ చెబుతున్నారు. తప్పుడు కేసులను వెంటనే తీసివేయాలని డీజీపీని కలిసి కోరారు.

# బుచ్చయ్యా... ఎనిమిది పదుల వయసులో ఈ ఫిట్ నెస్ ఏందయ్యా



**రాజమండ్రి :**ఏపీలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు క్రీడా పోటీలు జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఈ క్రీడల్లో హెూదాలు, వయసు అన్నీ పక్కనపెట్టి తగ్గేదేలే అంటూ దుమ్మురే పుతు న్నారు. గ్రౌండ్ లోకి అడుగుపెట్టిన తర్వాత చిన్న పిల్లల్లాగా కేరింతలు కొడుతూ.. ఒక్క సారిగా చిన్ననాటి రోజుల్లోకి వెళ్లిపోయినట్లు కనిపిస్తున్నారు. ఈ క్రమంలో గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.అవును... ఏపీలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు క్రీడాపోటీల్లో దుమ్మురేపుతున్నారు. వీరిలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి. ఎనిమిది పదుల వయసులోనూ ఆయన సరికొత్త సందడి చేశారు. ప్రత్యేకంగా.. అటు కబడ్డీలోనూ, ఇటు 100 మీటర్ల పరుగుపందెంలోనూ పాల్గొనడం గమనార్హం.ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్రీడా పోటీల్లో గోరంట్ల బుచ్చయ్య చౌదరి 100 మీటర్ల పరుగు పందెంలో పాల్గొనడమే కాకుండా.. లక్ష్యాన్ని చేరుకుని అందరినీ ఆశ్చర్యపరిచారు. దీంతో.. బుచ్చయ్య చౌదరి ఫిట్ నెస్ ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. వాస్తవానికి ఇటీవలే బుచ్చయ్య చౌదరి బర్త్ డే ని కార్యకర్తలు ఘనంగా సెలబ్రేట్ చేశారు.ఎనిమిది పదుల వయసులోనూ ఆయన ప్రజాసేవ చేస్తూ.. ఈ వయసులోనూ ప్రజల వద్దకు తిరుగుతూ.. చిన్నపాటి కార్యకర్తకు కూడా టచ్ లో ఉంటూ.. ఎవరినీ మరిచిపోకుండా ఉంటూ.. ఈ వయసులో తాజాగా కబడ్డీ పోటీల్లో పాల్గొనడం గమనార్హం. దీంతో... బుచ్చయ్య మరోసారి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశాలను కొట్టిపారేయలేమని అంటున్నారు ప్రజానికం!ఇదే సమయంలో... ఎనిమిది పదుల వయసులో ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి కూడా ఈ క్రీడల్లో పాల్గొన్నారు. ఆయన పంచె కట్టుకుని షాట్ పుట్ విభాగంలో పాల్గొన్నారు.ఆటలో గాయాలు!:ఆటలో భాగంగా పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు గాయాలయ్యాయి. ఇందులో భాగంగా... కబడ్డీలో ప్రత్యర్థి టీం సభ్యులు కూతకు వచ్చినప్పుడు తప్పించుకునే ప్రయత్నంలో వెనక్కి వెళ్తూ బుచ్చయ్య చౌదరి కిందపడిపోయారు. దీంతో.. ఆయన తలభాగంలో కుర్చీ తగిలి గాయమైంది. ఇదే సమయంలో.. రైల్వే కోడూరు ఎమ్మెల్యే శ్రీధర్ కూడా కాలికి దెబ్బతగిలి ఇబ్బందిపడ్డారు.

# సభ్యులు దొంగల్లా మారారు: ఏపీ స్పీకర్ సంచలన వ్యాఖ్యలు

**అమరావతి :**ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. కొందరు ప్రజా ప్రతినిధులు దొంగల్లా మారారు. గుట్టు చప్పుడు కాకుండా.. ఎవరికీ కనిపించకుండా అసెంబ్లీ సెక్రటేరియె ట్కు వచ్చి అటెండెన్స్‌లో సంతకాలు చేస్తున్నారు. ఆ తర్వాత.. సభకు రాకుండా సొంత వ్యవహారాలు చూసుకుంటున్నారు. అని వ్యాఖ్యానించారు. గురువారం అసెంబ్లీ ప్రారంభం కాగానే స్పీకర్.. స్పందించారు.సభలో సభ్యులు పలచగా ఉండడంతో విస్మయం వ్యక్తం చేశారు. ఆ వెంటనే అసెంబ్లీ సెక్రటేరియెట్ అదికారులను ఆయన రిజిస్టర్ తీసుకురావాలని ఆదేశించారు. దీంతో బుధవారం నాటి అటెండెన్సు రిజిస్టర్‌ను అధికారులు స్పీకర్ అయ్యన్న ముందు పెట్టారు. దీనిని చూసిన ఆయన.. అటెండెన్సు 80 శాతం



ఉందని.. కానీ సభ్యులు మాత్రం 50 శాతానికి మించి సభలో లేరని అన్నారు. దీనిని చాలా సీరియస్‌గా పరిగణిస్తున్నట్టు చెప్పారు.సభకు వచ్చి సంతకాలు చేసి వెళ్లిపోవడం కాదన్న అయ్యన్న.. ప్రజలు ఎన్నుకున్న సభ్యులు సభకు వచ్చి ప్రజల సమస్యలపై స్పందించాలని, చర్చల్లో పాల్గొనాలని సూచించారు. ఇకపై ఇలాంటి ఘటనలు ఎదురైతే.. తీవ్రంగా స్పందించాల్సి ఉంటుం దన్నారు. కాగా.. ఈ వ్యాఖ్యలు.. వైసీపీ సభ్యులను ఉద్దేశించి స్పీకర్ చేశారంటూ.. సోషల్ మీడియాలో వైరల్ అయింది. అయితే.. అసెంబ్లీ సెక్రటేరియెట్ వెంటనే దీనిపై వివరణ ఇచ్చింది.వైసీపీకి చెందిన 11 మంది సభ్యుల గురించే కాదని.. మొత్తం సభ గురించి స్పీకర్ వ్యాఖ్యానించారని తెలిపింది. సభ్యుల హాజరు శాతం.. అటెండెన్సు శాతానికి సంబంధం లేకపోవడంతోనే స్పీకర్ ఇలా స్పందించారని సెక్రటేరియెట్ వ్యాఖ్యానించింది. ఇదిలావుంటే.. వైసీపీ సభ్యులు అసెంబ్లీకి రాకపోవడం లేదన్న విషయం తెలిసిందే. అయితే.. వారు సభకు రావాలని ఉన్నా.. వైసీపీ కార్యాలయం నుంచి అధినేత ఆదేశాల పేరుతో నోట్లు వెళ్తున్నాయని తెలిసింది.

# హెచ్-1బీ వీసాలో కీలక మార్పులు

**అమెరికా :**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వలస విధానాలపై ప్రత్యేక దృష్టి సారించారు.. ఈ క్రమంలో భాగంగానే వీసా జారీ ప్రక్రియను మరింత పటిష్టం చేసేందుకు ఆయన ప్రభుత్వం తాజాగా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే వీసా దరఖాస్తుల పరిశీలన కోసం ఉపయోగిస్తున్న ఫారిన్ లేబర్ యాక్సెస్ గేట్‌వే వ్యవస్థలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి.

మార్చి 20 (అమెరికా కాలమానం ప్రకారం) నుంచి ఈ వ్యవస్థలోని ఐదేళ్ల కంటే పాతవైన రికార్డులు, దరఖాస్తు లన్నింటినీ తొలగించనున్నారు. దీంతో హెచ్-1బీ వీసా ప్రోగ్రామ్‌లో గణనీయమైన మార్పులు రానున్నాయి.

కొత్త ఆదేశాల ప్రకారం, మార్చి 20వ తేదీ నుంచి ఐదు సంవత్సరాల కన్నా ముందు నాటి అన్ని డాక్యుమెంట్లు సిస్టమ్ నుంచి శాశ్వతంగా తొలగించబడతాయి. ఉదాహరణకు, ఒక దరఖాస్తుకు సంబంధించి 2020 మార్చి 22న తుది నిర్ణయం వెలువడి ఉంటే, ఆ రికార్డును ఈ ఏడాది మార్చి 22న తొలగిస్తారు. ఈ నేపథ్యంలో, ఉద్యోగులకు సంబంధించిన ఐదేళ్ల కంటే పాతవైన వీసా రికార్డులను మార్చి 19వ తేదీలోగా తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని సంబంధిత సంస్థలకు




ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. అలా చేయని పక్షంలో ఆ రికార్డులను కోల్పోవాల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు.ఈ రికార్డుల తొలగింపు హెచ్-1బీ వీసాలతో పాటు అన్ని రకాల తాత్కాలిక లేబర్ కండిషన్ అప్లికేషన్స్ , శాశ్వత లేబర్ సర్టిఫికేట్ అప్లికేషన్స్ పై కూడా ప్రభావం చూపనుంది. ఈ మేరకు ఆఫీస్ ఆఫ్ ఫారిన్ లేబర్ సర్టిఫికేషన్ విభాగం అధికారికంగా నోటీసులు జారీ చేసింది. వీసాల జారీ ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు యూఎస్ ఇమిగ్రేషన్ విభాగం త్వరలోనే కొత్త దరఖాస్తు విధానాన్ని ప్రారంభించనుంది. దరఖాస్తుదారులందరికీ మరింత పారదర్శకంగా సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ట్రంప్ ప్రభుత్వం వెల్లడించింది. అందుకే పాత రికార్డులను తొలగిస్తున్నట్లు తెలిపింది.

ఇదిలా ఉండగా, ఈ సంవత్సరం నుంచి హెచ్-1బీ వీసాల జారీలో అమెరికా ప్రభుత్వం నూతన విధానాన్ని అమలు చేస్తున్నారు. ఇకపై, ఒక లబ్ధిదారుడు ఎన్ని దరఖాస్తులు చేసుకున్నా వాటిని ఒకే అప్లికేషన్‌గా పరిగణించనున్నారు. రిజిస్ట్రేషన్ల సంఖ్యతో సంబంధం లేకుండా, అర్హులైన దరఖాస్తుదారులందరికీ సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ 'కేంద్రీకృత-ఎంపిక ప్రక్రియ' ను ప్రవేశపెట్టారు. గతంలో కొన్ని సంస్థలు ఒకే లబ్ధిదారుని తరఫున అనేక రిజిస్ట్రేషన్లు సమర్పించి లాటరీ విధానంలో అక్రమంగా లబ్ధి పొందేవారు. ఈ తరహా మోసాలను అరికట్టేందుకే ఈ తాజా నిబంధనలను తీసుకువచ్చినట్లు అమెరికా పౌరసత్వ , వలస సేవల విభాగం స్పష్టం చేసింది. ఈ మార్పుల నేపథ్యంలో హెచ్-1బీ వీసా ప్రక్రియలో రానున్న రోజుల్లో మరిన్ని కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉంది.

# మహిపాల్ రెడ్డి పీచేముడ్




**హైదరాబాద్ :**పటాన్‌చెరు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ కు ప్రాతినిధ్యం వహిస్తున్న గూడెం మహిపాల్ రెడ్డి తన పార్టీ అనుబంధంపై స్పష్టతనిస్తూ సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పించారు. అఫిడవిట్‌లో తాను ఎల్లప్పుడూ బీఆర్ఎస్ లోనే కొనసాగుతున్నానని, మరే ఇతర రాజకీయ పార్టీలోకి మారలేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఇటీవల ఇతర పార్టీలకు ఫిరాయించిన ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ స్పీకర్‌ను ఆదేశించాలని కోరుతూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ దాఖలు చేసిన కేసుపై సుప్రీంకోర్టు జారీ చేసిన నోటీసుకు ప్రతిస్పందనగా ఈ పరిణామం చోటుచేసుకుంది. జులై 15, 2024న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో ఆయనను రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కలిసిన తర్వాత మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారని మీడియాలో కథనాలు రావడంతో ఈ వివరణ అవసరం ఏర్పడింది.అయితే మహిపాల్ రెడ్డి తన అఫిడవిట్‌లో ముఖ్యమంత్రిని కలవడం కేవలం వ్యక్తిగత మర్యాదపూర్వకమైన సందర్శన అని, తనకు రాజకీయ ఉద్దేశాలు లేదా పార్టీ మారే ప్రణాళికలు లేవని పేర్కొన్నారు. మీడియా ఈ సమావేశాన్ని సంచలనాత్మకంగా చిత్రీకరించిందని, తాను కాంగ్రెస్‌లో చేరినట్లు తప్పుడు కథనాలు ప్రచారం చేసిందని ఆయన ఆరోపించారు.ఈ మీడియా కథనాల ఆధారంగా, భారాస నాయకుడు చింతా ప్రభాకర్ జూలై 16, 2024న తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌కు మహిపాల్ రెడ్డిపై అనర్హత పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టుకు సమర్పించిన తన అఫిడవిట్ ద్వారా, గూడెం మహిపాల్ రెడ్డి తన నిబద్ధతను భారాస పార్టీకి కొనసాగిస్తున్నానని నొక్కిచెప్పడం ద్వారా పార్టీ ఫిరాయింపు ఆరోపణలను ఖండించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రాష్ట్రంలో ఎమ్మెల్యేల ఫిరాయింపులకు సంబంధించిన కొనసాగుతున్న న్యాయ ప్రక్రియల నేపథ్యంలో ఈ స్పష్టత చాలా కీలకం.

మహిపాల్ రెడ్డి 2014, 2018 , 2023 ఎన్నికల్లో పటాన్‌చెరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా కొనసాగుతున్నారని మీడియాలో వార్తలు వస్తున్నాయి. అయితే ఆయన ప్రస్తుత అఫిడవిట్ లో భారాసతో తన అనుబంధం కొనసాగుతోందని పేర్కొంది.2023లో జరిగిన సాధారణ ఎన్నికల్లో మహిపాల్ రెడ్డి భారత రాష్ట్ర సమితి పార్టీ తరఫున పోటీ చేసి మూడోసారి శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. అయితే, రాజకీయ సమీకరణాల నేపథ్యంలో ఆయన 2024లో తిరిగి కాంగ్రెస్ పార్టీకి దగ్గరయ్యాడు. ప్రస్తుతం ఆయన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి చెందిన అనుబంధ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నాడు.

2025 జనవరిలో మహిపాల్ రెడ్డి గాంధీ భవన్‌ను సందర్శించడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఆయన తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారనే ఊహాగానాలకు ఇది మరింత ఊతమిచ్చింది. అంతేకాకుండా, 2025 మార్చిలో ఆయన బిఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావును కలవడం కూడా రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది. అయితే ఇది కేవలం కుటుంబ

# అప్రూవర్ గా మారిపోతా.. వివేకా కేసులో ఏ2 సునీల్ యాదవ్ మరో సంచలనం

**చంచల్ గూడ :**మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక పరిణామాం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ2గా ఉన్న సునీల్ యాదవ్ కూడా అప్రూవర్ గా మారిపోతాననే సంకేతాలిస్తున్నాడు. వివేకానందరెడ్డి హత్య ఎందుకు జరిగింది? ఈ హత్యకు కుట్ర పన్నింది ఎవరు? అన్న విషయాలు తనకు పూర్తిగా తెలుసునని, అవన్నీ కోర్టులో చెప్పేస్తానని గురువారం మీడియాకు వెల్లడించాడు సునీల్ యాదవ్. తనకు ప్రాణ హాని ఉందని చెబుతున్న సునీల్ యాదవ్ ఈ రోజు కడప ఎస్పీ కార్యాలయానికి వచ్చారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిన్నాన్న, మాజీ మంత్రి వివేకానందరెడ్డి ఆరేళ్ల క్రితం హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ కేసులో ఇప్పటివరకు సీఐడీ చార్జిషీటు వేయకపోవగా, ఈ ఆరేళ్ల కాలంలో ఆరుగురు కీలక సాక్ష్యులు మరణించారు. ఇదే సమయంలో తనకు ప్రాణహాని ఉందంటూ నిందితులు, అప్రూవర్ గా మారిన సాక్షి దస్తగిరి చెబుతున్నాడు.ఇక ఏ2 సునీల్ యాదవ్ ను కూడా పులివెందులకు చెందిన కొందరు వైసీపీ నేతలు బెదిరిస్తున్నట్లు ఆరోపిస్తున్నాడు. చంచల్ గూడ జైలులో కూడా తనను హతమార్చేందుకు ప్లాన్ చేశారని, తనకు ప్రాణభయం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. తనకు రక్షణ కల్పించాలని పోలీసులను వేడుకుంటున్నాడు.వివేకా హత్య వెనుక చాలా కుట్ర ఉందని, దీనిపై తాను ఇన్నాళ్లు మౌనంగా ఉన్నానని, అనేక బాధలు పడ్డానని సునీల్ యాదవ్ చెబుతున్నాడు. అయితే ఇప్పుడు తననే బెదిరిస్తున్న పరిస్థితి ఎదురవుతోందని అన్నాడు. వివేకా దారుణ హత్య వెనుక కుట్ర చేసింది ఎవర్నది త్వరలోనే చెబుతానని సునీల్ యాదవ్ ప్రకటించాడు. దీంతో వైసీపీ శ్రేణులు ఉలిక్కిపడుతున్నాయి. కాగా, వివేకా హత్య కేసు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. మాజీ ముఖ్యమంత్రి జగన్ కు స్వయంగా చిన్నాన్న అయినప్పటికీ




గత ఐదేళ్లలో నిందితుల అరెస్టు, కేసు విచారణకు అనేక సమస్యలు ఎదురయ్యాయని విమర్శలు ఉన్నాయి. దీంతో కూటమి ప్రభుత్వమైన తమకు న్యాయం చేయాలని వివేకా కుమార్తె సునీత కోరుతున్నారు. ఇక ఇదే కేసులో అప్రూవర్ గా మారిన భయపడుతున్నాడు.

# రామానాయుడు స్టూడియో భూమి తీసుకోవాల్సిందే

## – టీడీపీ ఎమ్మెల్యే

**విశాఖ :**విశాఖ నుంచి భీమిలీ వైపు వెళ్ళే మార్గంలో ఉన్న రామానాయుడు స్టూడియోలో మిగులు భూమి మీద చాలా కాలంగా వివాదం ఉంది. ఈ భూమిని ఇపుడు రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని టీడీపీకి చెందిన ఎమ్మెల్యే వెలగపూడి రామక్రిష్ణబాబు కోరుతున్నారు. శాసనసభలో ఏపీలో సినీ పరిశ్రమ అభివృద్ధి విషయం మీద జరిగిన చర్చలో ఆయన పాల్గొంటూ ఈ సంచలన వ్యాఖ్యలు చేసారు.రామానాయుడు స్టూడియోకు ప్రభుత్వం దాదాపుగా 35 ఎకరాల భూమిని ఇస్తే అందులో మిగులు భూమిగా 15 ఎకరాలు ఉందని దానిని స్టూడియో అభివృద్ధి కోసం కాకుండా వేరే విధంగా వాడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఆ భూములను లే అవుట్లు వేసి విక్రయించాలని గత ప్రభుత్వంలో ప్రయత్నించారని ఆయన చెప్పారు. అయితే ఈ విషయంలో తాను సుప్రీమ్ కోర్టు దాకా వెళ్ళి ఆపించాను అని ఆయన చెప్పారు.ఇదిలా ఉండగా ఇన్నేళ్ళ కాలంలో రామానాయుడు స్టూడియోలో ఈ భూమిని సినీ కార్యకలాపాల కోసం వాడలేదని ఆయన గుర్తు చేశారు.



అందువల్ల ఏ ప్రయోజనాల కోసం అయితే ప్రభుత్వం ఆ భూమిని ఇచ్చిందో దానిని అలా వాడకపోతే వెనక్కి తీసుకోవాలని ఆయన కోరారు.ఇదిలా ఉంటే 2000 ప్రాంతంలో తెలుగుదేశం ఉమ్మడి ఏపీలో అధికారంలో ఉన్నపుడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే విశాఖలో ఈ భూమిని రామానాయుడు స్టూడియో కోసం ఇచ్చారు. అందులో దాదాపుగా ఇరవై ఎకరాల వరకూ స్టూడియో కోసమే వినియోగించారు. మిగులుగా మరో 15.17 ఎకరాలు ఉంది.దీని విషయంలో వైసీపీ అధికారంలో ఉన్నపుడు అనుమతులు తీసుకుని లే అవుట్లు వేసేందుకు ప్రయత్నించారు అని ప్రచారం లో ఉంది. అయితే దీని మీద అపుడే టీడీపీ నేతలు విమర్శలు చేశారు. మొత్తానికి ఇది ఆగింది. ఇపుడు ఈ భూమిని ప్రభుత్వం తిరిగి తీసుకోవాలని వెలగపూడి ఎమ్మెల్యే హెూదాలో కోరుతున్నారు. ప్రభుత్వం ఈ భూమి తీసుకుంటుందా లేక స్టూడియో యాక్టివిటీని ప్రారంభించాలని కోరుతుందా అన్నది చూడాలి. కారణాలు ఏమైనా ఒకసారి ఒకరికి భూమి ఇచ్చినపుడు తిరిగి తీసుకున్న సందర్భాలు అరుదుగానే ఉన్నాయి. దాంతో పాటు సినీ పరిశ్రమను విశాఖ తో పాటు ఏపీకి రప్పించాలని ప్రభుత్వం చూస్తోంది అని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కోరినట్లుగా ప్రభుత్వం ఆలోచిస్తుందా అన్నదే చూడాల్సి ఉంది. ఏది ఏమైనా రామానాయుడు స్టూడియో ఒక్కటే ఏపీలో అందునా విశాఖలో ఉంది.

# ఛత్తీస్ గఢ్ లో భారీ ఎన్ కౌంటర్... షాకింగ్ గా మావోయిస్టుల మృతుల సంఖ్య

**ఛత్తీస్ గఢ్ :**2026 నాటికి దేశంలో మావోయిస్టు అనే మాట వినిపించదని, వారందరినీ తుడిచిపెడతామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా జనవరి 6న ప్రకటించిన సంగతి తెలిసిందే. నాటి నుంచి దండకారణ్యాల్లో ఆపరేషన్స్ అవిరామంగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 9న ఛతీస్ గఢ్ చరిత్రలోనే రెండో భారీ ఎన్ కౌంటర్ జరగగా.. అందులో 31 మంది మావోయిస్టులు మృతి చెందారు!ఇందులో భాగంగా... బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయని.. ఈ ఘటనలో 31 మంది మావోయిస్టులు మృతి చెందగా.. పలువురు గాయపడ్డారని తెలిపారు! ఈ విషయం ఒక్కసారిగా సంచలనంగా మారింది. ఇదే క్రమంలో... అదే ఛత్తీస్ గఢ్ లో తాజాగా మరోసారి భారీ ఎన్ కౌంటర్ జరిగింది.

అవును... ఛత్తీస్ గఢ్ దండకారణ్యంలో మరోసారి కాల్పుల మోత మోగింది. తాజాగా బీజాపూర్, కాంకేర్ జిల్లాల్లో ఒకేరోజు



వేర్వేరు ఎన్ కౌంటర్లు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో 22 మంది మావోయిస్టులు మరణించారని అధికారులు తెలిపారు. ఇదే సమయంలో బీజాపూర్ లో జరిగిన ఎదురుకాల్పుల్లో ఓ జవాన్ కూడా అమరుడైనట్లు అధికారులు వెల్లడించారు.ఈ సందర్భంగా స్పందించిన అధికారులు... బీజాపూర్ - దంతెవాడ జిల్లాల సరిహద్దుల్లో ఉన్న అడవుల్లో నక్సల్స్ నక్కినట్లు తమకు నిఘా సమాచారం అందిందని.. దీంతో జిల్లాల సంయుక్త బలగాలు గురువారం ఉదయం 7 గంటల నుంచి అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయని.. ఈ సమయంలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టులకు భారీ నష్టం వాటిల్లిందని తెలిపారు!ఈ ఘటనాస్థలంలో పెద్ద ఎత్తున ఆయుధాలతో పాటు పలు పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. మరోపక్క కాంకెర్ జిల్లాలోనూ ఇదే సమయంలో ఎన్ కౌంటర్ జరిగిందని.. ఇక్కడ నలుగురు మావోయిస్టులు మృతి చెందారని అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అంటున్నారు.

కాగా... ఈ ఏడాది ఇప్పటికే రెండు వరుస భారీ ఎన్ కౌంటర్లు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... జనవరి 20న ఛత్తీస్ గఢ్ - ఒడిశా సరిహద్దుల్లోని నౌపాడ, గరియాబంద్ జిల్లాల్లో జరిగిన ఎన్ కౌంటర్లో 20 మంది మావోలు చనిపోగా.. ఫిబ్రవరి 9న బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో 31 మంది నక్సలైట్లు మృతి చెందారు.

# ఫ్యాక్ట్ చెక్ విశాఖ స్టీల్ ప్లాంట్ ను అమ్మేస్తున్నారు




**విశాఖ:**'ఎన్నికల సమయంలో కూటమి నేతలు విశాఖ ఉక్కును ప్రైవేటు పరం కానివ్వమని గట్టిగా ఉపన్యాశాలు ఇచ్చారు.. తీరా అధికారంలోకి వచ్చాక ఆ విషయాన్ని పక్కనపెట్టేశారు.. నిన్నగాక మొన్న జరిగిన జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలో ఈ విషయంపై పవన్ ఒక్క మాట కూడా మాట్లాడలేదు.. అంటే.. వీళ్లపై ప్రధాని మోడీ ఒత్తిడి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు' అంటూ ఓ మీడియాలో కథనం ప్రచురిత మైంది!ఇదే సమయంలో... 'స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకుంటాం అంటూ కూటమి నేతలు ఇన్నాళ్లూ చెప్పినవన్నీ పచ్చి అబద్ధాలేనని మరోమారు స్పష్టమైంది.. ఈ విషయంలో వెనకడుగు వేసేది లేదని, ప్రైవేటీకరణ అంశంలో తమ నిర్ణయంలో మార్పు లేదని, కేంద్రం మరోమారు స్పష్టం చేసింది.. అంటే ఈ కూటమి నేతలు ఓట్లకోసం జనాన్ని బురిడీ కొట్టించినట్లు ఇప్పుడు స్పష్టంగా తెలుస్తోంది' అని వైసీపీ ఎక్స్ వేదికగా వెల్లడించింది.అదే విధంగా... 'చాపకింద నీరులా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు చంద్రబాబు, పవన్ కల్యాణ్ సాయం చేస్తున్నారని.. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయంపై క్లారిటీ కోసం పబ్లిక్ గ్రీవెన్స్ కు మాజీ ఉద్యోగి పాడి త్రినాథ్ లేఖ రాశారని.. ఆ లేఖపై స్పందిస్తూ.. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయంలో మార్పు లేదంటూ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సమాధానం ఇచ్చిందని' 'మరో పోస్ట్ లో తెలిపింది.దీంతో... ఈ వ్యవహారంపై 'ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్' స్పందించింది. ఇందులో భాగంగా... ప్రాంతీయ భావోద్వేగాలను రెచ్చగొట్టేందుకు విషప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని.. ఎన్డీయే ప్రభుత్వం శక్తివంచన లేకుండా విశాఖ ఉక్కు పరిరక్షణకు కృషి చేస్తోందని ఎక్స్ వేదికగా వెల్లడించింది.ఈ సందర్భంగా... విశాఖ ఉక్కును కేంద్రం అమ్మేస్తుందనే ప్రచారం పూర్తిగా అవాస్తవమని చెప్పిన ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్... స్టీల్ ప్లాంటును ప్రైవేటీకరణ చేసే ప్రసక్తి లేదని.. ఇప్పటికే కేంద్రమంత్రి దీనిపై స్పష్టత ఇచ్చారని.. విశాఖ ఉక్కు పునరుజ్జీనానికి కేంద్రం వేలకోట్ల ప్యాకేజీ ప్రకటించిందని.. ఎన్డీఏ ప్రభుత్వం శక్తి చేసింది.

# ప్రపంచంలోనే ఇది హ్యాపీయెస్ట్ కంట్రీ... భారత్ స్థానం కాస్త మెరుగే కానీ..!

**హైదరాబాద్ :**ఈ ప్రపంచంలో మనిషికి అన్ని సదుపాయాలు, అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంటున్నా.. భూతల స్వర్గంగా కొంతమంది పరిస్థితి ఉంటున్నా.. చేతి నిండా డబ్బులు, సకల సౌకర్యాలు ఉంటున్నా.. సంతోషంగా ఉండలేకపోతున్నాడని అంటున్నారు. దానికి కారణం ప్రధానంగా... పని ఒత్తిడి, తెలియని అసంతృప్తి, అర్థంకాని ఆందోళన అని చెబుతుంటారు.అందుకే మనిషిలో మనస్ఫూర్తిగా నవ్వుకునే భాగ్యం కూడా కరువై.. పార్కుల్లో లాఫింగ్ క్లబ్బుల్లో చేరి ఆర్టిఫిషియల్ ఆనందాన్ని చూపిస్తున్నారని అంటున్నారు. అయితే... ఒక దేశంలో మాత్రం ప్రజలు చాలా సంతోషంగా ఉంటున్నారు. ఫలితంగా... ప్రపంచంలోనే హ్యాపీయెస్ట్ కంట్రీస్ లో ఆ దేశం వరుసగా ఎనిమిదోసారి అగ్రస్థానంలో నిలిచింది.అవును... ప్రపంచంలో మనస్ఫూర్తిగా సంతోషంగా, సంతృప్తిగా, ఆనందంగా, ఆందోళన లేకుండా ఉన్న మనుషుల సంఖ్య రోజు రోజుకీ తగ్గిపోతుందని చెబుతోన్న తరుణంలో... ఒక దేశం మాత్రం నిత్యం ఆనందంలో మునిగితేలుతోంది. ఫలితంగా... ప్రపంచంలోని సంతోషకరమైన దేశాల్లో



ఎనిమిదోసారి ఫస్ట్ ప్లేస్ లో నిలిచింది. దాని పేరే... ఫిన్లాండ్!ఇంటర్నేషనల్ డే ఆఫ్ హ్యాపీనెస్ (మార్చి 20) ని పురస్కరించుకొని ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీలోని వెల్ బీయింగ్ రీసెర్చ్ సెంటర్... వరల్డ్ హ్యాపీనెస్ రిపోర్ట్ - 2025ను విడుదల చేసింది. ఈ జాబితాలో మరోసారి, వరుసగా ఎనిమిదోసారి ఫిన్లాండ్ ఫస్ట్ ప్లేస్ సంపాదించుకొంది. దీని తర్వాత స్థానాల్లో వరుసగా డెన్మార్క్, ఐస్ లాండ్, స్వీడన్ దేశాలున్నాయి.ఈ జాబితాలో గత ఏడాది 126వ స్థానంలో ఉండగా.. ఈ ఏడాది జాబితాలో మాత్రం కాస్త మెరుగుపడి 118వ ర్యాంక్ దక్కించుకుంది. ఇక పక్కనున్న చైనా.. 68వ స్థానంలో కొనసాగుతుండగా.. దాయాదీ పాకిస్థాన్ 109వ స్థానంలో భారత్ కంటే మెరుగైన స్థితిలో ఉందని నివేదిక పేర్కొంది. ఇక పెద్దన్న అమెరికా 12ఏళ్ల క్రితం 11వ స్థానంలో ఉండగా.. ఇప్పుడు 24వ స్థానంలో నిలిచింది.కాగా... కేవలం సంపద, వృద్ధినే పరిగణలోకి తీసుకోకుండా... మనుషుల మధ్య సంబంధాలు, నమ్మకాలు, ఆత్మ సంతృప్తి, లైఫ్ స్టైల్, సేచ్ఛ, దాతృత్వం, అవినీతి మొదలైన అంశాల ఆధారంగా ఈ జాబితాను రూపొందించారు. దీంతో... అమెరికా 24వ స్థానం లోనూ నిలిచింది. కారణం... అమెరికాలో సుమారు 53% మంది గత రెండు దశాబ్దాలుగా ఒంటరిగానే భోజనం చేస్తు న్నారంట.ఇక తాలిబన్ల పాలనలో తీవ్ర సంక్షోభం ఎదురొ్కంటూ, భూమిపై నరకం చూస్తోన్న ప్రాంతంగా విమర్శలు ఎదుర్కొంటున్న ఆఫ్ఘనిస్తాన్ ఈ జాబితాలో అట్టడుగన నిలవగా... హమాస్ తో నిలిచింది.

# భారత్ లో సీఐఏ డెన్ లు.. ఆ 2 నగరాల్లో పాగా



**అమెరికా :**గత 190 ఏళ్లలో హత్యకు గురైన అమెరికా అధ్యక్షులు నలుగురు. వీరిలో మొదటివారు అబ్రహం లింకన్ (1865), తర్వాతి జేమ్స్ గారీఫీల్డ్ (1881), విలియం మెకిన్లీ (1901), చివరగా జాన్ ఎఫ్ కెన్నడీ (1963). అంటే 62 ఏళ్ల కిందట జరిగింది కెన్నడీ హత్య. ఆ తర్వాత మరెప్పుడు అమెరికా అధ్యక్షుడు హత్యకు గురికాలేదు. 1981లో రోనాల్డ్ రీగన్ పై హత్యాయత్నం జరిగినా ఆయన బతికి బట్టకట్టారు. అయితే, ప్రస్తుతఅధ్యక్షుడు ట్రంప్ మాత్రం.. మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెన్నడీ హత్య కేసు ఫైల్స్ ను బయటపెట్టాలనే లక్ష్యంతో ఉన్నారు. గత ఏడాది జరిగిన ఎన్నికల ప్రచారంలోనూ ఈ విషయాన్నే గట్టిగా ప్రస్తావించారు.కెన్నడీ హత్యకు సంబంధించిన కీలకమైన ఫైల్స్ ను తాజాగా ట్రంప్ సర్కారు బయటపెట్టేసింది. అయితే, ఇందులో అమెరికన్ సీక్రెట్ సర్వీస్ (సీఐఏ) పాత్ర ఉందని పేర్కొనడంతో కలకలం రేగుతోంది. అంతేకాదు..భారత్ లో అమెరికా ఒకప్పుడు సీఐఏ స్థావరాలను కూడా నిర్వహించిందని బయటపడింది. దీనిని రష్యాకు చెందిన ఆర్టీ మీడియా హౌస్ ఎక్స్ లో పోస్ట్ చేసింది.రాజధానితో పాటు..దేశ రాజధాని న్యూ ఢిల్లీతో పాటు మరో ప్రధాన నగరః, కోల్ కతాలో సీఐఏ స్థావరాలు ఏర్పాటు చేసిందట. వీటిని బ్లాక్ సైట్స్ అని పిలిచేవారట. వీటిని అనుమానాస్పద వ్యక్తులను బంధించడంతో సహా పలు రహస్య ఆపరేషన్లకు వాడేవారట.కాగా, రష్యా సంస్థ విడుదల చేసిన జాబితా ప్రకారం చూస్తే భారత్‌లోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా పలు నగరాల్లో సీఐఏకు గతంలో స్థావరాలున్నట్లు తేలింది.మరీ ముఖ్యంగా పాకిస్థాన్ కు చెందిన రావల్పిండి, శ్రీలంకలోని కొలంబో, ఇరాన్ రాజధాని టెహ్రాన్, దక్షిణ కొరియాలోని సియోల్, జపాన్‌లోని టోక్యో వంటి నగరాల పేర్లున్నాయి. కాగా, 2013లోనూ సీఐఏకు సంబంధించి భారత్‌లో కార్యకలాపాలు జరిగినట్లు కథనాలు వచ్చాయి. భారత ప్రభుత్వమే ఒడిశాలోని చార్బాటియా ఎయిర్ బేస్ ను వాడుకొనేందుకు అమెరికాకు అనుమతించినట్లు చెప్పారు. అయితే, చైనాతో యుద్ధం సమయంలో 1962లో చైనా భూభాగంపై నిఘా కోసం సీఐఏకు చెందిన యూ-2 విమానం రీఫ్యూయలింగ్ కోసం దీనిని వాడారని పేర్కొంది. వాస్తవానికి ఆ ఎయిర్‌బేస్‌ను రెండో ప్రపంచ యుద్ధ సమయంలో వాడారు.ట్రంప్ ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు విడుదల చేసిన కెన్నడీ హత్య దర్యాప్తు ఫైల్స్ లో సీఐఏ పాత్రపై పలు ఆసక్తికర విషయాలు ఉన్నాయి. మొత్తం 63 వేల పేజీలు 2,200 ఫైల్స్ రూపంలో ఉన్న వీటిని అమెరికా నేషనల్ ఆర్కీవ్స్ అండ్ రికార్డ్స్ అడ్మినిస్ట్రేషన్ బయటపెట్టింది.ఇంతకూ ఎవరీ కెన్నడీ?జాన్ ఎఫ్ కెన్నడీ 1961లో అమెరికా 35వ అధ్యక్షుడు అయ్యారు. రెండేళ్లకే 1963 నవంబరు 22న డాలస్ లో హత్యకు గురయ్యారు. కారులో ఉన్న ఆయనపై లీ హార్వే ఓస్వాల్డ్ కాల్పులు జరిపాడు. కెన్నడీ చనిపోగా.. దర్యాప్తు సమయంలో హార్వే కూడా హత్యకు గురయ్యాడు. హార్వేను చంపిన వ్యక్తికి శిక్ష వేయగా.. కొంతకాలం తర్వాత అతడు క్యాన్సర్‌తో చనిపోయాడు. దీంతో కెనడీ హత్య ఘటన రహస్యంగానే ఉంది.

# తిరుపతి తొక్కిసలాట ఘటనలో మలుపు

**తిరుమల:** తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనం కోసం తిరుపతిలో టోకెన్ల జారీ కౌంటర్ల వద్ద చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ ఏడాది జనవరి 8వ తేదీన తిరుపతి పద్మావతి పార్క్, విష్ణు నివాసంలల్లో ఏర్పాటు చేసిన కౌంటర్లల్లో సంభవించన ఈ తొక్కిసలాటలో ఆరుమంద దుర్మరణం పాలయ్యారు. 45 మందికి పైగా గాయపడ్డారు.మృతుల్లో అయిదుమంది మహిళలు ఉన్నారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నానికి చెందిన బీ



నాయుడు బాబు, విశాఖపట్నానికి చెందిన రజిని, లావణ్య, శాంతి, బళ్లారికి చెందిన నిర్మల, సేలం ప్రాంతానికి చెందిన మల్లిక.. ఈ తొక్కిసలాట ఘటనలో మృతి చెందినట్లు అప్పట్లో వార్తలొ చ్చాయి. వారందరికీ తిరుమల తిరుపతి దేవస్థానం 25 లక్షల రూపాయల నష్ట పరిహారాన్ని అందజేసింది.బాధితులు, మృతుల కుటుంబాల వారిని అప్పట్లో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రెవెన్యూ-తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జి పరామర్శించారు.

# ఈ సంపన్న దేశంలో ఆర్మీ లేదు ఎయిర్ పోర్ట్ లేదు... ఏమిటీ స్పెషల్?

**వాడుజ్ :**సాధారణంగా ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలు, శక్తివంతమైన దేశాలు అని చెప్పడానికి ఆ దేశం కలిగిఉన్న అధునాతన ఆయుధాలు, నైపుణ్యం కలిగిన దళాలను కూడా పరిగణలోకి తీసుకుంటారని అంటారు! అయితే... ఇప్పుడు చెప్పుకోబోయే దేశానికి ఆర్మీనే లేదు.. దానికి తోడు ఆ దేశంలో విమానాశ్రయం కూడా లేదు. అలా అని అదేమీ పేద దేశం కాదు సుమా... అత్యధిక తలసరి ఆధాయం ఉన్న దేశాల్లో ఒకటి!అవును... స్విట్జర్లాండ్, ఆస్ట్రియా దేశాల మధ్య దాగి ఉన్న.. రైల్ లోయ పైన ఉన్న పర్వత వాలులతో కూడిన ఒక చిన్న దేశం పేరు "లిచ్టెన్ స్టెన్".. ఈ దేశ రాజధాని పేరు వాడుజ్. ఈ దేశ వైశాల్యం 160 చదరపు కి.మీ కాగా.. జనాభా 2023 అధికారిక లెక్కల ప్రకారం 39,850 కాగా.. ప్రస్తుతం కాస్త అటు ఇటుగా 40,000 అని అంటున్నారు! వీరు జర్మన్ భాష మాట్లాడతారు.ఈ దేశానికి ఉన్న ప్రత్యేకతల్లో ఒకటి.. ఈ దేశానికి ఆర్మీ లేకపోవడం కాగా.. రెండోది విమానాశ్రయం కూడా లేకపోవడం. అంతకంటే ముందు.. ఈ దేశం ఆర్థికంగా ప్రపంచంలో అత్యధిక తలసరి స్థూల దేశీయ ఉత్పత్తి (జీడీపీ) కలిగి ఉన్న దేశాల్లో ఒకటిగా ఉంది. ఇక్కడ ప్రజలు 100శాతం ఇంటర్నెట్ వాడతారు. ఈ దేశ జనాభా ప్రపంచంలోని అత్యున్నత జీవన



ప్రమాణాలను అనుభవిస్తున్నారని చెబుతారు.ఈ దేశంలో ఎలక్ట్రానిక్స్, విద్యుత్ ఉపకరణాలు, వస్త్రాలు, యాంకర్ బోల్టులు, కాలిక్యులేటర్లు, ఫార్మాస్యూటికల్స్, ఆహార ఉత్పత్తులు వంటి పరిశ్రమలు ఉన్నాయి. ఇదే సమయంలో... గోదుమ, మొక్కజొన్న, బార్లీ, పాల ఉత్పత్తులు, వైన్ లను ఉత్పత్తి చేస్తున్నారు. ఇక లిచ్టెన్ స్టెయిన్ ఆర్థిక వ్యవస్థలో పర్యాటక రంగం పెద్ద భాగాన్ని కలిగి ఉంది.ఇక, దేశంలో శాంతిభద్రతలను కాపాడటానికి లీచ్టెన్ స్టెయిన్ జాతీయ పోలీసులు విభాగం ఉంది. ఇందులో మొత్తం 125 మంది ఉద్యోగులు ఉన్నారు. ఈ దేశంలో ప్రపంచంలోనే అత్యల్ప నేరాల రేటు ఉండగా.. లీచ్టెన్ స్టెయిన్ జైలులో ఖైదీల సంఖ్య 15 వరకూ ఉంటారు! మరో ఆసక్తికర విషయం ఏమిటంటే... ఇక్కడ జనాభా కంటే ఉద్యోగాల సంఖ్య ఎక్కువ!ఇదే సమయంలో... 1866 ఆస్ట్రో-ప్రష్యన్ యుద్ధం తర్వాత ఆర్థిక కారణాలతో ఈ దేశం సైన్యాన్ని రద్దు చేసింది. ఇప్పుడు ఇక్కడ ఆర్మీ ఉండదు. అయినప్పటికీ... పోలీసు దళం ప్రిన్స్లీ లీచ్టెన్ స్టెయిన్ సెక్యూరిటీ కార్ప్స్ అనే పారామిలటరీ దళం మాత్రం ఉంటుంది.. దేశంపై దండయాత్ర జరిగితే ఈ సంస్థ దాని వాస్తవ సైన్యంగా పనిచేయగలదు!మరో ఆసక్తికర విషయం ఏమిటంటే... ఈ దేశానికి సొంత విమానాశ్రయం లేదు. ఈ దేశం చిన్న పరిమాణం, పర్వత భూభాగం కారణంగా పూర్తి స్థాయి విమానాశ్రయాన్ని నిర్మించడం, నిర్వహించడం సాధ్యం కాలేదని చెబుతారు. అయితే... స్విట్జర్లాండ్, జర్మనీలోని ప్రధాన అంతర్జాతీయ విమానాశ్రయాలకు సమీపంలో ఈ దేశం ఉండటంతో ఆ అవసరం తీరిపోతోందని అంటారు.ఇదే సమయంలో... జ్యూరిచ్ విమానాశ్రయానికి, ఫ్రెడ్రిచ్ షాఫెన్ ఎయిర్ పోర్ట్ కి ఈ దేశం నుంచి కారు లేదా రైలు ద్వారా సులభంగా చేరుకోవచ్చు. అయితే... ఈ దేశానికి సొంత విమానాశ్రయం లేకపోయినా... బాల్సర్స్ లో ప్రైవేటుగా నిర్వహించబడే హెలికాప్టర్ ఎయిర్ ఫిల్డ్ ను కలిగి ఉంది.

# భారత్ లో ట్రంప్ టవర్.. ఏ నగరంలో అంటే?

**అమెరికా :**ప్రపంచానికి పెద్దన్న అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి పదవీ బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ ను ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ట్రంప్ రాజకీయ నేత మాత్రమే కాదు.. ఆయన వివిధ వ్యాపారాలుచేస్తారన్న సంగతి తెలిసిందే. ఆయన చేసే వ్యాపారాల్లో రియల్ ఎస్టేట్ చాలా కీలకమైనది. ఇదిలా ఉంటే తాజాగా ట్రంప్ రియల్ ఎస్టేట్ సంస్థ భారత్ లోకి అడుగు పెట్టేందుకు రంగం సిద్ధమైంది.ఈ కొత్త ప్రాజెక్టు మహారాష్ట్రలోని పూణె నగరం వేదిక కానుంది. ఐటీ రంగంలో నొయిడా.. బెంగళూరు.. హైదరాబాద్ తర్వాత




పూణె కీలక భూమిక పోషిస్తుంది. అలాంటి ఆ నగరానికి ట్రంప్ రియల్ సంస్థ అడుగు పెట్టటం ఆసక్తికరంగా మారింది. పూణెలోని నార్త్ మొయిన్ రోడ్ జిల్లాలో రెండు అత్యాధునిక ఆఫీస్ టవర్ల సముదాయాన్ని సిద్ధం చేయనున్నట్లుగా చెబుతున్నారు. మన దేశంలో ట్రంప్ రియల్ సంస్థ షురూ చేస్తున్న తొలి ప్రాజెక్టుగా దీన్ని చెప్పాలి. ఈ ప్రాజెక్టును ట్రిబెకా డెవలపర్స్.. కుందన్ స్పేసెస్ సహకారంతో డెవలప్ చేస్తున్నారు.ట్రంప్ సంస్థ కొన్ని దశాబ్దాలుగా భారత్ లో తన మార్కెట్ కు ప్రాధాన్యత పెంచుకోవటానికి ప్రయత్నిస్తోంది. ఇప్పటికే భారత్ వెలుపల ట్రంప్ బ్రాండ్ కు ఉన్న ప్రాధాన్యత తెలిసిందే. ఇక.. భారత్ లో అడుగు పెడుతున్న ట్రంప్ సంస్థ జత కడుతున్న ట్రిబెకా డెవలపర్స్ విషయానికి వస్తే.. ఇప్పటికే ఆ సంస్థ దేశంలోని నాలుగు నగరాల్లో లగ్జరీ నివాస ప్రాజెక్టులను డెవలప్ చేసిన ట్రాక్ రికార్డు ఉంది.ఈ కొత్త ప్రాజెక్టు పేరు ట్రంప్ వరల్డ్ సెంటర్ గా పేర్కొంటున్నారు. దీన్ని 4.3 ఎకరాల్లో డెవలప్ చేయనున్నారు. స్థానికంగా రియల్ ఎస్టేట్ వాల్యూ ఉన్న ప్రాంతంలో ఈ ప్రాజెక్టును డిజైన్ చేశారు. మొత్తం 27 అంతస్తుల్లో 1.6 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో దీన్ని నిర్మించనున్నారు. వ్యాపార.. కార్యాలయ స్పేస్ కు ఉపయోగపడేందుకు వీలుగా ఈ ప్రాజెక్టును డిజైన్ చేసినట్లుగా చెబుతున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయ్యేందుకు దాదాపు నాలుగేళ్ల సమయం పడుతుందని చెబుతున్నారు. ఈ ఈ ప్రాజెక్టుకు రూ.1700 కోట్ల వరకు పెట్టుబడి పెట్టనుండగా.. అమ్మకాలు దాదాపు రూ.2500 కోట్ల వరకు ఉంటాయని చెబుతున్నారు. ప్రాజెక్టు ప్రారంభానికి ముందే.. ప్రాఫిట్ ప్రాజెక్టును చేపట్టనున్న విషయం అర్థమవుతుంది.

ఆలస్యంగా వెళ్లినా విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. అయితే విద్యార్థులు కనీసం అరగంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకునేలా ఏర్పాటు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.ఆలస్యంగా వెళ్లి టెన్షన్‌తో పరీక్ష రాసే కన్నా, అరగంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకుని ప్రశాంతంగా పరీక్ష రాయవచ్చని అధికారులు చెబుతున్నారు.

# జగన్ హయాంలో ట్రాన్స్‌ఫార్మర్ కొనుగోళ్లన్నీ ఒక్క కంపెనీకే కట్టబెట్టారు..



**అమరావతి :**వైసీపీ ప్రభుత్వ హయాంలో 90 శాతం ట్రాన్స్‌ఫార్మర్ల కొనుగోళ్లన్నీ ఒక్క కంపెనికే కట్ట బెట్టరారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. శాసన సభలో గురువారం నాడు.. ఎమ్మె ల్యేలు బత్తుల బలరామకృష్ణ, కాల్వ శ్రీనివాసులు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి లు అడిగిన ప్రశ్నలకు మంత్రి గొట్టిపాటి సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వచ్చే వ్యవసాయ సీజన్ నాటికి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ట్రాన్స్‌ఫార్మర్లను అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఒక్క విద్యుత్ స్తంభాన్నీ మార్చలేదనీ, మరమత్తులకు గురైన ట్రాన్స్ ఫార్మర్లనూ బాగు చేయలేదని మంత్రి గొట్టిపాటి విమర్శించారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాతే... విరిగిన విద్యుత్ స్తంభాలను మార్చడంతో పాటు పాడైన ట్రాన్స్ ఫార్మర్లకు మరమత్తులు చేయిస్తున్నట్లు ఆయన వివరించారు. రాజా నగరం నియోజకవర్గ పరిధిలో అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లను ఈ వేసవిలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా వైసీపీ ప్రభుత్వ హయాంలో కేవలం ఒక్క కంపెనీకే 90 శాతం కొనుగోళ్లను అప్పగించారని వెల్లడించారు. ఏపీ ఎస్పీడీసీఎల్ పరిధిలో టెండర్ పిలిచిన 10,000 ట్రాన్స్ ఫార్మర్ల కొనుగోళ్లలో ఎమ్ఎస్ఎస్ఈ లను ప్రోత్సహిస్తామన్నారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చేయడానికి... ఎస్పీడీసీఎల్ పరిధిలో 22 సబ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నామని, దీనికి సంబంధించిన టెండర్లనూ పిలుస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి ప్రకటించారు. అదే విధంగా టెండర్లలో ఎక్కువమంది పాల్గొనే విధంగా చూస్తామన్నారు. లోడ్ ఆధారంగా రైతులకు ట్రాన్స్ ఫార్మర్లు అందజేస్తామని తెలిపారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## చర్లపల్లి- కన్యాకుమారి ప్రత్యేక రైళ్లు ఏపీలో హాల్ట్ స్టేషన్లు అరుణాచలం సహా అన్నీ కవర్

**చర్లపల్లి :**వేసవి సెలవుల్లో ఏర్పడే ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే అధికారులు రంగంలోకి దిగారు. చర్లపల్లి నుంచి కన్యాకుమారికి ప్రత్యేక రైళ్లను నడిపించనున్నారు. మొత్తం 26 ప్రత్యేక రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి. ఏప్రిల్ 2వ తేదీన తొలి రైలు పట్టాలెక్కనుంది.చర్లపల్లి నుంచి..దీనికి సంబంధించి పూర్తి వివరాలతో కూడిన ప్రకటనను దక్షిణ మధ్య రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ఏ శ్రీధర్ విడుదల చేశారు. వివరాలిలా ఉన్నాయి. ఏప్రిల్ 2 నుంచి జూన్ 25వ తేదీ వరకు ప్రతి బుధవారం రాత్రి 9:50 నిమిషాలకు చర్లపల్లి నుంచి బయలుదేరే నంబర్ 07230 ప్రత్యేక రైలు రెండో రోజు మధ్యాహ్నం 2:30 గంటలకు కన్యాకుమారికి చేరుకుంటుంది.తిరుగు ప్రయాణంలో ఏప్రిల్ 4వ తేదీ నుంచి జూన్ 23వ తేదీ వరకు ప్రతి శుక్రవారం తెల్లవారు జామున 5:15 నిమిషాలకు కన్యాకుమారి నుంచి బయలుదేరే నంబర్ 07229 ప్రత్యేక రైలు మరుసటి రోజు ఉదయం 11:40 నిమిషాలకు చర్లపల్లికి చేరుకుంటుంది.హాల్ట్ స్టేషన్లు ఇవే..నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట, తిరుత్తణి, కాట్పాడి, తిరువణ్ణామలై, విల్లుపురం, తిరుప్పడిరిపులియూర్, చిదంబరం, మైలాడుథురై, కుంభకోణం, తంజావూరు, తిరుచిరాపల్లి, దిండగల్, కొడైకెనాల్ రోడ్, మధురై, విరుధునగర్, సత్తూరు, కోవిల్‌పట్టి, తిరునెల్వేలి, వల్లియూర్, నాగర్‌కోయిల్ మీదుగా రాకపోకలు సాగిస్తాయి .అరుణాచలం సహా..ఈ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ వల్ల అరుణాచలాన్ని దర్శించాలనుకునే భక్తులకు మంచి రవాణా సదుపాయం అందుబాటులోకి వచ్చినట్టయింది.



అలాగే- చిదంబరేశ్వరుడిని దర్శించుకోవడానికీ ఉపయోగపడుతుంది. తంజావూరు, మధుర మీనాక్షి అమ్మవారిని దర్శించుకోవడానికీ వెసలుబాటు ఉంటుంది. అలాగే- వేసవిలో కొడైకెనాల్, ఊటీ వెళ్లాలనుకునే వారు కూడా ఈ ఎక్స్‌ప్రెస్ వల్ల లబ్దిపొందగలరు.గ్లాస్ బ్రిడ్జి..వేసవి సీజన్‌లో పలు ఆధ్యాత్మిక ప్రాంతాలు, పర్యాటక ప్రదేశాలను సందర్శిస్తుంటారు చాలామంది. ఈ క్రమంలో దక్షిణాన చిట్టచివరి ప్రాంతం కన్యాకుమారికి వెళ్లాలనుకునే వారికి శుభవార్త వినిపించింది తమిళనాడు ప్రభుత్వం. కన్యాకుమారి వద్ద కొత్తగా నిర్మించిన గ్లాస్ బ్రిడ్జిని అందుబాటులోకి తీసుకొచ్చింది.ఈ గ్లాస్ బ్రిడ్జిని కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని జనవరిలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్.. ప్రారంభించిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి కన్యాకుమారికి వెళ్లే పర్యాటకులు గ్లాస్ బ్రిడ్జిపై బంగాళాఖాతం అందాలను ఎంజాయ్ చేస్తోన్నారు.37 కోట్లతో..ప్రతిష్ఠాత్మక తిరువళ్లువర్ విగ్రహం- వివేకానంద రాక్ మెమోరియల్‌ను కనెక్ట్ చేస్తూ నిర్మితమైన అద్దాల వంతెన ఇది. దీని నిర్మాణ వ్యయం 37 కోట్ల రూపాయలు. బంగాళాఖాతం- హిందూ మహా సముద్రం సంగమించే ప్రదేశంపై ఇది నిర్మితమైంది. దీని పొడవు 77 మీటర్లు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే ప్రభుత్వం దీన్ని నిర్మించింది.తిరువళ్లువర్ విగ్రహం..133 అడుగుల ఎత్తు ఉన్న తిరువళ్లువర్ విగ్రహాన్ని నెలకొల్పి 25 సంవత్సరాలవుతోంది. 2000 సంవత్సరంలో తమిళనాడు ప్రభుత్వం దీన్ని ఏర్పాటు చేసింది. అప్పటి ముఖ్యమంత్రి కరుణానిధి దీన్ని ప్రారంభించారు.

## వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగలేదా ఏపీ ప్రభుత్వం క్లారిటీ ఇదే



**వైజాగ్ :**ఏపీలో మరోసారి వైజాగ్ స్టీల్ ప్రైవేటీకరణ అంశం తెరపైకి వచ్చింది. తాజాగా కేంద్రం వైజాగ్ స్టీల్ ప్రైవేటీకరణపై వెనక్కి తగ్గబోదని ఓ క్లారిటీ ఇచ్చింది. కార్మిక నేత పాడి త్రినాథ్ రాసిన ఓ లేఖకు స్పందిస్తూ కేంద్ర ఉక్కు మంత్విత్వశాఖ వివరణ ఇచ్చింది. ఇందులో ఆర్ఐఎన్ఎల్ ప్రైవేటీకరణ విషయంలో ఎలాంటి మార్పూ లేదని స్పష్టత ఇచ్చేసింది. దీంతో మరోసారి కార్మిక సంఘాలు స్వరం పెంచుతున్నాయి.ఈ నేపథ్యంలో ప్రభుత్వం వైజాగ్ స్టీల్ ప్రైవేటీకరణపై ఫ్యాక్ట్ చెక్ ద్వారా క్లారిటీ ఇచ్చింది. విశాఖ ఉక్కును కేంద్రం అమ్మేస్తుందనే ప్రచారం పూర్తిగా అవాస్తవమని ఇందులో తెలిపింది. స్టీల్ ప్లాంటును ప్రైవేటీకరణ చేసే ప్రసక్తి లేదని, ఇప్పటికే కేంద్రమంత్రి దీనిపై స్పష్టత ఇచ్చారని వెల్లడించింది. విశాఖ ఉక్కు పునరుజ్జీనానికి కేంద్రం వేలకోట్ల ప్యాకేజీ ప్రకటించిందని, ఎన్డీఏ ప్రభుత్వం శక్తి వంచన లేకుండా విశాఖ ఉక్కు పరిరక్షణకు కృషి చేస్తోందని తెలిపింది.విశాఖ ఉక్కును కేంద్రం అమ్మేస్తుందనే ప్రచారం పూర్తిగా అవాస్తవం. స్టీల్ ప్లాంటును ప్రైవేటీకరణ చేసే ప్రసక్తి లేదని, ఇప్పటికే కేంద్రమంత్రి దీనిపై స్పష్టత ఇచ్చారు. విశాఖ ఉక్కు పునరుజ్జీనానికి కేంద్రం వేలకోట్ల ప్యాకేజీ ప్రకటించింది. ఎన్డీఏ ప్రభుత్వం శక్తి వంచన లేకుండా విశాఖ ఉక్కుప్రాంతీయ భావోద్వేగాలను రెచ్చగొట్టేందుకు విష ప్రచారం చేస్తున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయంటూ ఈ ఫ్యాక్ట్ చెక్ లో ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. అయితే కేంద్రం ఆర్ఐఎన్ఎల్ ప్రైవేటీకరణ విషయంలో ఇచ్చిన వివరణను మాత్రం ఎక్కడా ఇందులో ప్రస్తావించలేదు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న మాటలు వాస్తవమా లేక కేంద్రం ఇచ్చిన వివరణ వాస్తవమా అన్నది తేలడం లేదు. కార్మిక సంఘాలు మాత్రం కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణపై ముందుకెళ్తే మాత్రం మరోసారి ఉద్యమాలు తప్పవని హెచ్చరిస్తున్నాయి.గతంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ఉద్యమాలు తీవ్రంగా స్గాగుతున్న సమయంలో కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి రంగంలోకి దిగారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను సందర్శించారు. అనంతరం విశాఖ స్టీల్ ను ప్రైవేటీకరించబోమని తేల్చిచెప్పారు. ఆ తర్వాత 10 వేల కోట్లకు పైగా నిధుల్ని కూడా కేటాయించారు. దీంతో ఇక ప్రైవేటీకరణ ముందుకు సాగదని అంతా భావించారు. కానీ ఇప్పుడు విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ ఆగదని చెప్పడంతో మరోసారి అనుమానాలు మొదలయ్యాయి.

## ఏపీలో ఆ జిల్లా.. మలమల

**కడప :**నడి వేసవి రాకముందే ఏపీలో ఎండ తీవ్రతరమౌతోంది. రోజురోజుకూ అధికమౌతోంది. అటు ఉక్కపోత జనాన్ని ఊపిరాడనివ్వకుండా చేస్తోంద. అప్పుడే రాష్ట్రంలో రోళ్లు పగిలేలా ఎండలు కాస్తోన్నాయి. ప్రజలు రోడ్ల మీదికి రావాలంటే హడలిపోయే పరిస్థితి నెలకొంది. ఇప్పుడే ఇలావుంటే ఇక ఏప్రిల్, మే నాటికి ఎండ తీవ్రత ఏ స్థాయిలో ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికే దాదాపుగా అన్ని ఉష్ణోగ్రత దిమ్మతిరిగేలా చేస్తోంది. రికార్డుస్థాయిలో టెంపరేచర్ నమోదవుతోంది. 40 డిగ్రీల ఎండ కాయడం సర్వసాధారణమైంది. వీటికి వడగాల్పులు సైతం తోడవుతున్నాయి. వేడి గాలులు విజృంభిస్తోన్నాయి. జనాన్ని మరింత ఇబ్బందులకు గురి చేస్తోన్నాయి.ప్రత్యేకించి రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఈ వడగాల్పుల తీవ్రత అధికంగా ఉంటోంది. బుధవారం నంద్యాల, కడప జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. నంద్యాల జిల్లా చాగలమర్రిలో 42.3, కడప జిల్లా అట్లూరు, ఖాజీపేటలో 41.2 డిగ్రీల మేర పగటి ఉష్ణోగ్రత నమోదైనట్లు



ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది.ప్రకాశం జిల్లా గొల్లవిడిపిలో 40.7, కర్నూలు నగరంలో 40.6, అన్నమయ్య రాయచోటి జిల్లాలోని కంబాలకుంట 40.2 డిగ్రీల మేర అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపింది. ఆయా జిల్లాల్లోని ఇతర ప్రాంతాల్లో 38 నుంచి 40 డిగ్రీల వరకు ఎండ తీవ్రత రికార్డయింది. అదే స్థాయిలో వడగాల్పులు వీచాయి.నేడు మొత్తం 59 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఏపీ ఎస్డీఎంఏ హెచ్చరించింది. శ్రీకాకుళం- 15, విజయనగరం- 20, పార్వతీపురం మన్యం- 14, అల్లూరి సీతారామరాజు- 2, కాకినాడ- 3, తూర్పు గోదావరి- 5 మండలాల్లో వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు.

# అమెరికాలో భారతీయ విద్యార్థి అరెస్ట్... హమాస్ తో లింకులున్నాయా

**అమెరికా :**అమెరికాలో ఇటీవల వరుస బహిష్కరణలు జరుగుతోన్న కథనాలు వెలువడుతోన్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... ఇటీవల హెజ్ బొల్లాతో సంబంధాలు ఉన్నాయని ఆరోపిస్తూ.. కిడ్నీ మార్పిడి స్పెషలిస్టుగా పనిచేస్తున్న లెబనీస్ డాక్టర్ రాషా అలవీని దేశం నుంచి బహిష్కరించిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో ఓ భారతీయ విద్యార్థిని బహిష్కరణకు సిద్ధమైనట్లు కథనాలొస్తున్నాయి!
అవును... అగ్రరాజ్యం అమెరికాలో పోలీసులు ఓ భారతీయ విద్యార్థిని అదుపులోకి తీసుకున్నట్లు కథనాలొస్తున్నాయి. అమెరికాలో స్టూడెంట్ వీసాపై ఉంటున్న బదర్ ఖాన్ సూరి అనే రీసెర్చర్.. హమాస్ ఉగ్రవాదులతో సంబంధాలను కలిగి ఉన్నాడనే ఆరోపణల నేపథ్యంలోనే అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు కథనాలు వెలువడుతున్నాయి.వాషింగ్టన్ జార్జిటౌన్ యూనివర్సిటీలో రీసెర్చర్ గా ఉన్న బాదర్ ఖాన్ సూరిని.. సోమవారం అర్ధరాత్రి వర్జీనియాలోని ఆయన నివాసం వద్ద ఫెడరల్ ఏజెంట్లు అరెస్ట్



చేశారు. అతడిని అదుపులోకి తీసుకొన్న అనంతరం.. వీసా కూడా రద్దు చేసినట్లు యూఎస్ డిపార్ట్ మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ తెలిపింది. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది.ఇందులో భాగంగా... పాలస్తీనా ఉగ్రవాద సంస్థ హమాస్ తో ఖాన్ సూరి సంబంధాలు కలిగి ఉన్నాడని.. సోషల్ మీడియా వేదికగా యూదు వ్యతిరేకతను ప్రచారం చేస్తున్నాడని.. ఇలాంటి నేరాలకు పాల్పడినందుకే అతడిని అదుపులోకి తీసుకొని భారత్ కు పంపించే ఏర్పాట్లు చేస్తున్నట్లు యూఎస్ డిపార్ట్ మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ వెల్లడించింది.
దీంతో... ఖాన్ సూరి ఇమిగ్రేషన్ కోర్టును ఆశ్రయించారు. గతంలో తనకు ఎలాంటి నేర చరిత్ర లేదని.. తన భార్యకు పాలస్తీనా మూలాలు ఉండటం మినహా మరో కారణం కనిపించడం లేదని.. ఆ కారణంగానే తనను టార్గెట్ చేసుకున్నారని కోర్టులో పేర్కొన్నట్లు తెలుస్తోంది.
ఈ వ్యవహారంపై జార్జ్ టౌన్ యూనివర్సిటీ స్పందించింది. ఇందులో భాగంగా... బదర్ ఖాన్ సూరి డాక్టరల్ రీసెర్చర్ గా ఉన్నారని.. అతడు ఎటువంటి చట్టవిరుద్ధమైన చర్యల్లో పాల్గొంటున్నారనే విషయాలు, ఈ అరెస్టుకు గల కారణాలు ఏమిటనేది తమకు తెలియదని.. ఈ కేసుకు సంబంధించిన విచారణకు తాము సహకరిస్తామని ఓ ప్రకటనలో పేర్కొంది.

# గ్రోక్ లో ఈ బూతులు ఏంది ఎలన్ మస్క్ కేంద్రం ఆరా




**అమెరికా :**ప్రపంచ టెక్ దిగ్గజం, బిలియనీర్ ఎలన్ మస్క్‌కు చెందిన కృత్రిమ మేధ సంస్థ ఎక్స్ఏఐ అభివృద్ధి చేసిన గ్రోక్ ఏఐ చాట్‌బాట్ ఇటీవల వివాదంలో చిక్కుకుంది. ఈ చాట్‌బాట్ కొందరు వినియోగదారులు అడిగిన ప్రశ్నలకు హిందీ యాసలో అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడంతో సామాజిక మాధ్యమాల్లో దుమారం రేగింది. ఈ విషయంపై భారత ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. కేంద్ర సమాచార, సాంకేతిక మంత్రిత్వశాఖ ఈ వివాదంపై ఎక్స్ఏఐ ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతోందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఇలాంటి ఘటనలు ఎందుకు జరుగుతున్నాయో తెలుసుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.
ఎలన్ మస్క్ స్వయంగా ఈ గ్రోక్ చాట్‌బాట్‌ను 'భూమిపై అత్యంత తెలివైన సాధనం'గా అభివర్ణించారు. అయితే ఇటీవల కొందరు యూజర్లు అడిగిన ప్రశ్నలకు గ్రోక్ ఇచ్చిన సమాధానాలు ఆశ్చర్యం కలిగించడంతో పాటు విమర్శలకు కూడా దారితీశాయి. ముఖ్యంగా ఈ చాట్‌బాట్ హిందీ భాషను ఉపయోగించడం గమనార్హం. అయితే ఆ భాషలో కొన్ని అభ్యంతరకరమైన పదాలు ఉండటమే ఇప్పుడు వివాదానికి ప్రధాన కారణమైంది.సాధారణంగా చాట్‌బాట్‌లు వినియోగదారులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడానికి పెద్ద మొత్తంలో డేటాను ఉపయోగిస్తాయి. ఈ క్రమంలో కొన్నిసార్లు ఆ డేటాలో ఉండే పక్షపాతాలు లేదా అభ్యంతరకరమైన పదాలు ప్రతిబింబించే అవకాశం ఉంటుంది. గ్రోక్ విషయంలోనూ ఇదే జరిగి ఉండవచ్చని నిపుణులు భావిస్తున్నారు. అయితే ఒక ప్రముఖ టెక్ సంస్థ అభివృద్ధి చేసిన చాట్‌బాట్‌లో ఇలాంటి లోపాలు ఉండటం ఆందోళన కలిగిస్తోంది.ఈ వివాదంపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించడం ప్రాధాన్యత సంతరించుకుంది. దేశంలో సాంకేతికత వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అందుకే, కేంద్ర సమాచార, సాంకేతిక మంత్రిత్వశాఖ రంగంలోకి దిగి, ఎక్స్ఏఐ ప్రతినిధులతో సంప్రదింపులు జరపడానికి సిద్ధమైంది. ఈ సంప్రదింపుల్లో గ్రోక్‌లో తలెత్తిన సమస్యకు గల కారణాలను తెలుసుకోవడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించే అవకాశం ఉంది.మస్క్‌కు చెందిన ఎక్స్ఏఐ సంస్థ ఈ గ్రోక్‌ను అభివృద్ధి చేసింది. ఈ మోడల్ తన ప్రత్యర్థుల కంటే భిన్నంగా మరింత తెలివైనదిగా ఉంటుందని మస్క్ చాలా నమ్మకంగా చెప్పారు. అయితే ఇప్పుడు హిందీలో అభ్యంతరకరమైన పదాలు ఉపయోగించడం ద్వారా ఈ చాట్‌బాట్ తన విశ్వసనీయతను కోల్పోయే ప్రమాదం ఉంది. ఒకవైపు ప్రపంచవ్యాప్తంగా సాంకేతికత అభివృద్ధి చెందుతున్నప్పటికీ, దాని వినియోగంలో ఎదురవుతున్న సవాళ్లను ఈ ఘటన మరోసారి గుర్తు చేస్తోంది.
గ్రోక్ చాట్‌బాట్ హిందీ భాషను ఉపయోగించడం మంచి విషయమే అయినప్పటికీ ఆ భాషలోని సంస్కృతిని, మర్యాదను గౌరవించాల్సిన అవసరం ఉంది. అభ్యంతరకరమైన పదాలు ఉపయోగించడం ద్వారా ఒక భాష మాట్లాడే వారి మనోభావాలు దెబ్బతినే అవకాశం ఉంది. ఈ విషయాన్ని ఎక్స్ఏఐ సంస్థ గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించడానికి సిద్ధం కావడం హర్షణీయం.సాంకేతికతను బాధ్యతాయుతంగా ఉపయోగించడం ఎంత ముఖ్యమో ఈ ఘటన తెలియజేస్తోంది. రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వం ఎక్స్ఏఐతో జరిపే చర్చలు ఏ విధంగా ఉంటాయో, ఈ సమస్యకు ఎలాంటి పరిష్కారం లభిస్తుందో వేచి చూడాలి. అయితే ఈ వివాదం మాత్రం అభివృద్ధిలో నైతిక విలువలు, సాంస్కృతిక సున్నితత్వం ఎంత ముఖ్యమో మరోసారి ప్రపంచానికి చాటి చెప్పింది. భవిష్యత్తులో చాట్‌బాట్‌లు మరింత మెరుగైన, బాధ్యతాయుతమైన సమాధానాలు ఇవ్వడానికి ఈ ఘటన ఒక గుణపాఠం కావాలని ఆశిద్దాం.

# 1986లో అత్యాచారం కేసు... 2025లో సంచలన తీర్పు



**న్యూఢిల్లీ:**రెండు రోజుల క్రితం నాలుగు దశాబ్దాలకు పైగా నలుగుతోన్న కేసులో సంచలన తీర్పు వెలువడిన సంగతి తెలిసిందే. సుమారు 44 ఏళ్ల క్రితం జరిగిన దిహులి దళిత ఊచకోత కేసులో న్యాయస్థానం ఎట్టకేలకు తీర్పు వెలువరించింది. ఇందులో భాగంగా ముగ్గురికి మరణశిక్ష విధించింది. ఇదే క్రమంలో తాజాగా సుమారు 40 ఏళ్ల నాటి అత్యాచార కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.అవును... సుమారు 40 ఏళ్ల క్రితం అత్యాచారానికి గురైన ఓ బాధితురాలికి ఎట్టకేలకు న్యాయం లభించింది. ఇందులో భాగంగా... ఈ కేసులో నిందితుడిని నిర్దోషిగా ప్రకటిస్తూ గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును తాజాగా సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ సందర్భంగా.. నిందితుడికి శిక్ష ఖరారు చేస్తూ తీర్పునిచ్చింది. బాధితురాలు ఆనందం వ్యక్తం చేసింది.ఈ దేశంలో ఏ నేరస్తుడూ చట్టం నుంచి తప్పించుకోలేడని సమాజానికి సందేశం పంపే ఘటనలు ఇటీవల వరుసగా జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా సంచలనంగా మారిన కేసు వివరాలు ఇప్పుడు చూద్దామ్..!వివరాల్లోకి వెళ్తే.... 1986లో రాజస్థాన్ కు చెందిన ఓ మైనర్ అమ్మాయిపై 21 ఏళ్ల వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడు. దీంతో... బాధితురాలి ఫ్యామిలీ ఫిర్యాదు మేరకు నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు దర్యాప్తు జరిపారు. ఈ నేపథ్యంలో 1987లో ట్రయల్ కోర్టు నిందితుడిని దోషిగా తేల్చింది. ఏడేళ్ల జైలు శిక్ష విధించింది.దీంతో... అతడు రాజస్థాన్ హైకోర్టును ఆశ్రయించాడు. ఈ క్రమంలో సుదీర్ఘకాలం విచారణ తర్వాత.. 2013లో నిందితుడిని నిర్దోషిగా ప్రకటిస్తూ రాజస్థాన్ హైకోర్టు తీర్పునిచ్చింది. దీంతో... బాధితురాలి ఫ్యామిలీ దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై జస్టిస్ విక్రంనాథ్, జస్టిస్ సంజయ్ కరోల్ ధర్మాసనం విచారణ జరిపింది.ఈ సందర్భంగా ఈ కేసులో హైకోర్టు ఇచ్చిన తీర్పును పక్కనపెట్టిన సుప్రీంకోర్టు.. నిందితుడికి ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. అతడు నాలుగు వారాల్లోగా కోర్టులో లొంగిపోవాలని.. శిక్ష అనుభవించాలని ఆదేశించింది. ఈ సందర్భంగా ధర్మాసనం బాధితురాలి పరిస్థితిపై కీలక వ్యాఖ్యలు చేసింది.ఇందులో భాగంగా... తమ జీవితంలో జరిగిన ఈ భయానక అధ్యాయానికి ముగింపు పలికేందుకు బాధితురాలు,
ఆమె ఫ్యామిలీకి సుమారు నలభై ఏళ్లు ఎదురుచూడాల్సి రావడం బాధాకరమని.. విచారణ సమయంలో బాధితురాలు కన్నీళ్లు పెట్టుకోవడం తప్ప ఏం జరిగిందో చెప్పలేకపోవడం వాస్తవమే అని.. ఆమె వాంగ్మూలం ఆధారంగా మొత్తం విచారణ భారాన్ని ఆమె భుజాన వేయడం సరికాదని తెలిపింది.మైనర్ గా ఉన్నప్పుడు జరిగిన ఘటన కారణంగా మానసిక కుంగుబాటుకు లోనవడం వల్లే బాధితురాలు మౌనంగా ఉండిపోయిందని సుప్రీంకోర్టు ధర్మాసనం విచారం వ్యక్తం చేసింది.

# అవును వాళ్లిద్దరూ విడిపోయారు.. మరో టీమిండియా క్రికెటర్ సంచలనం

ఇటీవల కాలంలో టీమిండియా క్రికెటర్లు వరుసగా విడాకుల బాట పడుతున్నారు.సినీ సెలబ్రిటీలకు ఏమాత్రం తీసిపోని విధంగా టీమిండియా క్రికెటర్లు విడాకులు తీసుకుంటున్నారు.తాజాగా టీమిండియా స్టార్ బౌలర్ యుజ్వేంద్ర చాహల్ విడాకులు తీసుకున్నారు.చాహల్ వైవాహిక జీవితం గురించి గత కొద్ది రోజులుగా అనేక వార్తలు వైరల్ అవుతూనే ఉన్నాయి. చాహల్ అతని భార్య ధనశ్రీ వర్మ విడాకులు తీసుకొంటున్నారంటూ కొంతకాలంగా ప్రచారం జరిగింది.చాహల్ భార్య ధనశ్రీ వర్మ పాపులారిటీ గురించి కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. ఆమెకు సోషల్ మీడియాలో ఫుల్ క్రేజ్ ఉంది. ధనశ్రీ వర్మ డ్యాన్సర్‌గా, కొరియోగ్రాఫర్‌గా , సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్‌గా కూడా ఆమె ప్రత్యేక గుర్తింపు ఉంది.ధనశ్రీ వర్మ తెలుగులో హీరోయిన్‌గా కూడా నటిస్తోంది. అయితే గత కొంతకాలంగా చాహల్,ధనశ్రీ వర్మల మధ్య అభిప్రాయభేదాలు రావడంతో వీరు వీడిగా ఉంటున్నారనే ప్రచారం ఊపందుకుంది.ఇదే సమయంలో





చాహల్ తన భార్య ధనశ్రీతో ఉన్న ఫొటోలన్నింటినీ తొలగించాడు. ధనశ్రీ కూడా చాహల్‌ను అన్‌ఫాలో చేసింది. అంతకు ముందు ధనశ్రీ వర్మ తన ఇన్‌స్టాగ్రామ్‌లో తన పేరు నుంచి భర్త పేరుని తొలగించింది. దీంతో అప్పటి నుంచి వీరి విడాకుల గురించి పుకార్లు చేస్తున్నాయి.ఇద్దరూ ఒకరినొకరు అన్‌ఫాలో చేయడంతో నిజంగానే విడాకులు తీసుకోనున్నట్లు ప్రచారం జరిగింది.మొత్తానికి అందరూ అనుకున్నట్టుగానే చాహల్, ధనశ్రీ విడాకులు తీసుకున్నారు. బాంద్రా ఫ్యామిలీ కోర్టులో చాహల్,ధనశ్రీ వర్మ విడాకుల తుది విచారణ సాగుతోంది. తాజాగా ఈ జంట విడాకులు తీసుకున్నట్టు అధికారికంగా ప్రకటించారు. బాంద్రా ఫ్యామిలీ కోర్టు వీరికి విడాకులు మంజూరు చేసినట్టు చాహల్ తరపు న్యాయవాది నితిన్ కుమార్ గుప్తా వెల్లడించారు. 2022 నుంచే వారిద్దరూ వేర్వేరుగా ఉంటున్నారు. ఈ క్రమంలో 2025 ఫిబ్రవరి 5న ముంబైలోని ఫ్యామిలీ కోర్టులో విడాకుల కోసం ఇద్దరూ దరఖాస్తు చేసుకున్నట్టు న్యాయవాది నితిన్ కుమార్ గుప్తా తెలిపారు.తాజాగా ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన తుది తీర్పుతో వారి వైవాహిక బంధానికి శాశ్వతంగా ముగింపు పలికినట్టు అయింది. భరణం కింద రూ.4.75 కోట్లు ధన శ్రీకి ఇవ్వడానికి చాహల్ అంగీకరించినట్టు తెలుస్తోంది.

# చాహల్, ధనశ్రీ విడాకులు..

## ఫ్యామిలీ కోర్టు కీలక నిర్ణయం



క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్, అతని భార్య ధనశ్రీ వర్మ విడాకుల పిటిషన్‌పై తుది నిర్ణయం వెలువడింది. ఇద్దరూ చట్టబద్ధంగా విడిపోయారు. చాహల్, ధనశ్రీ కుటుంబ న్యాయస్థానం ఈ తీర్పు ఇచ్చింది. ఇద్దరి విడాకులకు బాంద్రా ఫ్యామిలీ కోర్టు ఆమోదం తెలిపింది. యుజ్వేంద్ర చాహల్, ధనశ్రీ వర్మ డిసెంబర్ 2020లో వివాహం చేసుకున్నారు. కానీ ఇద్దరూ జూన్ 2022 నుంచి విడివిడిగా నివసిస్తున్నారు. వారు కుటుంబ కోర్టులో పరస్పర అంగీకారంతో ఉమ్మడి విడాకుల పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో, వారిద్దరూ 6 నెలల కూలింగ్ ఆఫ్ పీరియడ్ నుండి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

బాంబే హైకోర్టు కీలక నిర్ణయం ఇస్తూనే.. చాహల్, ధనశ్రీ విడాకులకు 6 నెలల తప్పనిసరి కూలింగ్-ఆఫ్ వ్యవధిపై మినహాయింపును నిరాకరించిన బాంద్రా మేజిస్ట్రేట్ కోర్టు నిర్ణయాన్ని రద్దు చేసింది. విడాకుల పిటిషన్ పై తుది నిర్ణయం ఇవ్వాలని ఫ్యామిలీ కోర్టును హైకోర్టు ఆదేశించింది. 2022 నుంచే విడివిడిగా ఉంటున్నందున మళ్లీ ఆరు నెలల కూలింగ్ పీరియడ్ అవసరం లేదని హైకోర్టు స్పష్టం చేసింది. మార్చి 20 లోపు విడాకుల అంశంపై తుదితీర్పు ఇవ్వాలని ఫ్యామిలీ కోర్టును ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే గురువారం విడాకులను మంజూరు చేస్తూ తుది తీర్పును వెలువరించింది. ఐపీఎల్ లో చాహల్ పాల్గొనడంపై ఎలాంటి ప్రభావం పడకూడదనే ఉద్దేశంతో అలాంటి డిమాండ్ చేయబడింది. తాజాగా బాంద్రా ఫ్యామిలీ కోర్టు విడాకులకు ఆమోదం తెలిపింది.యుజ్వేంద్ర చాహల్, ధనశ్రీ వర్మ జూన్ 2022 నుండి విడివిడిగా నివసిస్తున్నారు. ఈ జంట రెండు సంవత్సరాలకు పైగా విడివిడిగా నివసిస్తున్నారు. ధనశ్రీకి రూ.4,75 కోట్ల భరణం చెల్లించేందుకు చాహల్ ఇప్పటికే అంగీకరించాడు. ఇందులో ఇప్పటివరకు రూ. 2.37 కోట్లు చెల్లించాడు.

# ఈసారి ఆ బ్యాన్ ఎత్తేయబోతున్న బీసీసీఐ నేడు కెప్టెన్లతో చర్చ

ఈసారి ఐపీఎల్ ను గతంలో నిర్వహించిన టోర్నీల కంటే మరింత ఆకర్షణీయంగా మార్చేందుకు బీసీసీఐ అన్ని ప్రయత్నాలూ చేస్తోంది. ఇందులో అంతర్జాతీయ క్రికెట్లో అమలవుతున్న ఓ కీలక నిబంధనను ఎత్తేసేందుకు సిద్ధమవుతోంది. అదే జరిగితే కచ్చితంగా అంతర్జాతీయ క్రికెట్లోనూ ఇదే డిమాండ్ తెరపైకి వచ్చే అవకాశాలున్నాయి. దీంతో బీసీసీఐ నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది. దీనిపై చర్చించేందుకు ఇవాళ ఐపీఎల్ కెప్టెన్లతో బీసీసీఐ కీలక సమావేశం నిర్వహిస్తోంది.ప్రస్తుతం ఐపీఎల్ తో పాటు అంతర్జాతీయ క్రికెట్లోనూ బంతికి ఆటగాళ్లు ఉమ్మి(లాలాజలం) రాసే నిబంధనపై ఐసీసీ నిషేధం ఉంది. అయితే దీన్ని తొలగించాలనే డిమాండ్లు కూడా అంతే స్థాయిలో ఉన్నాయి. గతంలో ఇలా బంతికి ఉమ్మి రాసి దాని వల్ల ఎన్నో మ్యాచ్ లలో ఎన్నో జట్లు, ఆటగాళ్లు ప్రయోజనం పొందారు. అయితే ఇది ఆటగాళ్లకు అనుచిత ప్రయోజనం కలుగజేస్తోందని, మ్యాచ్ ఫలితాన్ని ప్రభావితం చేస్తోందనే ఆరోపణలు వచ్చాయి. అయినా




కొనసాగింది.. అయితే కోవిడ్ సమయంలో మాత్రం 2022లో వైరస్ భయాలతో దీనిపై నిషేధం విధించారు.మార్చి 22 నుండి ప్రారంభమయ్యే ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో బంతిపై ఇలా ఉమ్మి పూయడంపై ఉన్న నిషేధాన్ని ఎత్తేసే అంశాన్ని బీసీసీఐ చురుగ్గా పరిశీలిస్తోంది. ఈ ప్రతిపాదనను బీసీసీఐలో ఇప్పటికే అంతర్గతంగా సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. అలాగే ఇవాళ ముంబైలో జరిగే ఐపీఎల్ కెప్టెన్ల సమావేశంలో దీన్ని బీసీసీఐ వివరించనుంది. కోవిడ్ మహమ్మారి సమయంలో ముందు జాగ్రత్త చర్యగా బంతిని మెరిపించేందుకు ఇలా ఉమ్మి పోసే నిబంధనను ఐసీసీ నిషేధించిన తర్వాత తిరిగి పునరుద్ధరించలేదు. కానీ ఐపీఎల్ ను ఆకర్షణీయంగా మార్చే ప్రయత్నాల్లో బాగంగా ఈ రూల్ పై నిషేధం తొలగించబోతున్నారు.కోవిడ్ కు ముందు వరకూ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా బంతిపై ఉమ్మి రాయడం అనేది ఆటలో భాగంగానే ఉండేదని, ఇప్పుడు మనకు ఆ ముప్పు లేదు కాబట్టి, ఐపీఎల్ లో దీనిపై నిషేధాన్ని ఎత్తివేయడంలో ఎలాంటి హాని లేదని భావిస్తున్నట్లు బీసీసీఐ అధికారి ఒకరు చెప్పినట్లు ఎన్డీటీవీ తెలిపింది. ఇది రెడ్ బాల్ క్రికెట్‌లో పెద్ద ప్రభావాన్ని చూపుతుందని తాము భావిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. వైట్ బాల్ గేమ్‌లో బౌలర్లకు కొంచెం దీని వల్ల ప్రయోజనం ఉన్నా.. దీనిని ఐపీఎల్ లో అనుమతించాలని ఆయన తెలిపారు.

# రోహిత్ సేన రుణం తీర్చుకున్న బీసీసీఐ



ఛాంపియన్స్ ట్రోఫీలో అదరగొట్టిన భారత జట్టుకు బంపర్ ఆఫర్ లభించింది. కోట్ల రూపాయల మేర క్యాష్ రివార్డు అందుకోనుంది. ప్రతిష్ఠాత్మక ఈ టోర్నమెంట్‌లో చెమటోడ్చినందుకు తగిన ప్రతిఫలాన్ని దక్కించుకుంది రోహిత్ సేన. ఈ ట్రోఫీని కైవసం చేసుకున్న నేపథ్యంలో భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు ఏకంగా 58 కోట్ల రూపాయల నగదు బహుమతిని ప్రకటించింది.దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఈ నెల 9వ తేదీన జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్స్‌లో న్యూజిలాండ్‌ను ఓడించింది టీమిండియా. తిరుగులేని విజయాన్ని అందుకుంది. ఈ టోర్నమెంట్‌లో తొలుత బంగ్లాదేశ్, ఆ తరువాత పాకిస్తాన్, చివరి లీగ్‌లో న్యూజిలాండ్‌ను ఓడించంది. మొత్తం మీద ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా చరిత్ర సృష్టించింది.ఇదే దూకుడును సెమీ ఫైనల్స్, ఫైనల్స్‌లోనూ కొనసాగించింది. సెమీస్‌లో సమవుజ్జీ ఆస్ట్రేలియాకు చుక్కలు చూపించింది. ఫైనల్స్‌లో తొలుత బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్‌ను 251 పరుగులకే పరిమితం చేయగలిగారు భారత బౌలర్లు. డారిల్ మిచెల్, రచిన్ రవీంద్ర, కేన్ విలియమ్సన్, గ్లెన్ ఫిలిప్స్ వంటి బ్యాటర్లను తక్కువ స్కోరుకే నిలువరించగలిగారు.బౌలర్లు కుల్‌దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి రాణించారా మ్యాచ్‌లో. న్యూజిలాండ్ నిర్దేశించిన లక్ష్యాన్ని అలవోకగా కొట్టిపడేసింది టీమిండియా. 83 బంతుల్లో 76 పరుగులు చేశాడు కేప్టెన్ రోహిత్ శర్మ. జట్టును విజయం దిశగా ముందుండి నడిపించాడు. శ్రేయాస్ అయ్యర్, వికెట్ కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్, ఆల్ రౌండర్ అక్షర్ పటేల్.. తమవంతు పాత్ర పోషించారు.పాకిస్తాన్‌పై జయకేతనాన్ని ఎగురవేయడంతో పాటు ఫైనల్స్‌లో ఆధిపత్యాన్ని ప్రదర్శించినందుకు భారత జట్టుకు క్యాష్ రివార్డ్ ప్రకటించింది బీసీసీఐ. 58 కోట్ల రూపాయల నగదు బహుమతిని అందజేయనుంది. భారత జట్టు ప్లేయర్లు, హెడ్ కోచ్, బౌలింగ్ కోచ్, బ్యాటింగ్, కోచ్, మెడికల్ టీమ్.. ఇతర సపోర్టింగ్ స్టాఫ్‌కు ఈ మొత్తం అందుతుంది.

# ఏప్రిల్ 1 నుంచి రానున్న మార్పులివే



2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సాధారణ బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు.ఈ బడ్జెట్‌లో మధ్య తరగతి వారికి ఆదాయపు పన్నులో భారీ ఉపశమనంతో పాటు అనేక నియమాలలో కీలక మార్పులు చేశారు. ఇవి ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి.. అంటే 2025, ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమలులోకి రానున్నాయి. ఈ మార్పులో పన్ను మినహాయింపు తోపాటు మూలం పన్ను వసూలు కోసం కొత్త నియమాలు సైతం ఉన్నాయి.వృద్ధులు,ఇంటి యజమానులకు పెద్ద ఉపశమనంసీనియర్ సిటిజన్లకు టీడీఎస్ తగ్గింపును రెట్టింపు చేసింది. గతంలో ఇది రూ. 50 వేలుగా ఉండేది. ప్రస్తుతం అది రూ. లక్షకు చేరింది. ప్రస్తుతం ఇది గొప్ప ఉపశమనంగా మారింది. అదే సమయంలో..ఇంటి యజమానులకు సైతం పెద్ద ఉపశమనం లభించింది. అదేమంటే..అద్దె ఆదాయంపై మినహాయింపు పరిమితిని ఈ ఆర్థిక సంవత్సరానికి రూ. 2.4 లక్షల నుంచి రూ.6 లక్షలకు పెంచారు.విదేశీ లావాదేవీలపై టీసీఎస్ పరిమితి పెంపువిదేశాల నుంచి లావాదేవీలు చేసే వారికి సరళీకృత రెమిటెన్స్ పథకానికి తగ్గింపు పరిమితిని కూడా పెంచారు. గతంలో విదేశాల నుంచి జరిగే లావాదేవీలపై టీసీఎస్‌ను రూ.7 లక్షలకు తగ్గించే వారు, అయితే ప్రస్తుతం దానిని రూ.10 లక్షలకు పెంచారు.విద్యా రుణంపై తొలగించబడిందినిర్దిష్ట ఆర్థిక సంస్థల నుంచి విద్యా రుణంపై మినహాయింపు తొలగించారు. గతంలో రూ.7లక్షల కంటే ఎక్కువ విద్యా రుణాలపై 0.5% తగ్గించబడేది, అయితే రూ.7 లక్షల కంటే ఎక్కువ విద్యా లావాదేవీలపై 5% %జూ% తగ్గించబడింది.డివిడెండ్, మ్యూచువల్ ఫండ్ ఆదాయాలపై పరిమితిడివిడెండ్ ఆదాయంపై టీడీఎస్ పరిమితిని రూ.5,000 నుంచి రూ.10,000కి పెంచారు, మ్యూచువల్ ఫండ్ యూనిట్ల నుంచి వచ్చే ఆదాయంపై టీడీఎస్ పరిమితిని కూడా ఆర్థిక సంవత్సరానికి రూ.5,000 నుంచి రూ.10,000కి పెంచారు. ఇది కాకుండా..బహుమతికి రూ.10,000కు పెంచారు.

గ్యాస్ ధరచమురు కంపెనీలు ప్రతి నెల మొదటి తేదీన ధరలను సమీక్షిస్తాయి. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 1వ తేదీ తెల్లవారుజామున సిలిండర్ ధరలలో మార్పులు సంభవించే అవకాశముంది.ప్రతి నెలా మొదటి తేదీన, చమురు కంపెనీలు విమాన ఇంధనం ధరలలో అంటే ఎయిర్ టర్బైన్ ఇంధనం ధరలలో సైతం కొన్ని మార్పులు తీసుకు రానున్నాయి.

# : కొనసాగుతున్న లాభాల జోరు.. సెన్సెక్స్ 900 పాయింట్లు జంప్..



ఆకర్షణీయంగా ఉన్న హెవీ వెయిట్ షేర్లలో కొనుగోళ్లు మార్కెట్లను పరుగులు తీయించాయి. అంతర్జాతీయంగా బలహీన సంకేతాలు ఉన్నప్పటికీ, చాలా స్టాక్స్ ఆకర్షణీయంగా ఉండడంతో మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపారు. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ లాభాల బాటలో పయనించాయి.ఇటీవల వరుస నష్టాలతో కునారిల్లిన దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ లాభాల బాట పట్టాయి. వరుసగా నాలుగో రోజు కూడా లాభాలతోనే ముగిశాయి. ముఖ్యంగా ఆకర్షణీయంగా ఉన్న హెవీ వెయిట్ షేర్లలో కొనుగోళ్లు మార్కెట్లను పరుగులు తీయించాయి. అంతర్జాతీయంగా బలహీన సంకేతాలు ఉన్నప్పటికీ, చాలా స్టాక్స్ ఆకర్షణీయంగా ఉండడంతో మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపారు. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ లాభాల బాటలో పయనించాయి.బుధవారం ముగింపు (75, 449)తో పోల్చుకుంటే గురువారం ఉదయం 400 పాయింట్లకు పైగా లాభంతో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కదలాడింది. మధ్యాహ్నం తర్వాత ఆ లాభాలు మరింత పెరిగాయి. ముఖ్యంగా మెటల్, ఐటీ, ఫైనాన్స్ స్టాక్స్ భారీ లాభాలను ఆర్జించాయి. దీంతో సెన్సెక్స్ చాలా రోజుల తర్వాత 76 వేలను కూడా దాటింది. చివరకు సెన్సెక్స్ 899 పాయింట్ల లాభంతో 76, 348 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది.

# సంజు శాంసన్‌కు షాక్- సన్‌రైజర్స్‌కు ఖుష్

ఇంకో రెండు రోజులే. ఎప్పుడెప్పుడా అంటూ ఎదురు చూస్తోన్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 సీజన్ 18వ ఎడిషన్ గుడువు సమీపించింది. శనివారం తొలి మ్యాచ్ జరుగనుంది. 2024లో ఐపీఎల్ టైటిల్ గెలుచుకున్న కోల్‌కత నైట్‌రైడర్స్ టీమ్.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును ఢీ కొట్టబోతోంది. నైట్‌రైడర్స్ హోమ్ పిచ్ ఈడెన్ గార్డెన్స్ దీనికి వేదిక.2008 నాటి తొలి సీజన్ తరువాత ఈ రెండు జట్లు తొలి మ్యాచ్‌లో ఎదురుపడటం ఇదే తొలిసారి. మే 20వ తేదీన తొలి క్వాలిఫయర్ ఉంటుంది. 21వ తేదీన ఎలిమినేటర్, 23వ తేదీన రెండో క్వాలిఫయర్ షెడ్యూల్ అయ్యాయి. ఇక 25వ తేదీన ఫైనల్స్ మ్యాచ్ జరుగుతుంది. క్వాలిఫయర్ 1, ఎలిమినేటర్‌కు హైదరాబాద్ ఉప్పల్ స్టేడియం దీనికి ఆతిథ్యాన్ని ఇవ్వనుంది.సన్‌రైజర్స్ హైదరాబాద్.. తన తొలి మ్యాచ్‌ను మార్చి 23వ తేదీన ఆడనుంది. తన హోమ్ పిచ్‌పై రాజస్థాన్ రాయల్స్‌ను ఢీ కొట్టనుంది. 27వ తేదీన లక్నో సూపర్ జెయింట్స్, ఏప్రిల్ 6వ తేదీన గుజరాత్ టైటాన్స్, 12న పంజాబ్ కింగ్స్, 23న ముంబై ఇండియన్స్, మే 5న ఢిల్లీ కేపిటల్స్, 10న కోల్‌కత నైట్ రైడర్స్‌ను ఎదుర్కొంటుంది. ఈ మ్యాచ్‌లన్నీ కూడా ఉప్పల్ స్టేడియంలోనే జరుగుతాయి.ఈ పరిస్థితుల మధ్య రాజస్థాన్ రాయల్స్‌లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆ జట్టు ఆడబోయే మొదటి మూడు మ్యాచ్‌లకు ఆల్ రౌండర్ రియాన్ పరాగ్ కేప్టెన్‌గా వ్యవహరించనున్నాడా జట్టుకు. రెగ్యులర్ కేప్టెన్ సంజు శాంసన్ గాయపడటం వల్ల రాజస్థాన్ రాయల్స్ టీమ్ మేనేజ్‌మెంట్‌కు ఈ మార్పు చేయాల్సొచ్చింది.సంజు శాంసన్ జట్టులోనే ఉంటాడు. అయినప్పటికీ- కేప్టెన్‌గా రియాన్ పరాగ్ సెలెక్ట్ కావడం ప్రాధాన్యతను



సంతరించుకుంది. సంజు శాంసన్ వికెట్ కీపర్ బ్యాటర్. ఈ మూడు మ్యాచ్‌లకు కూడా అతను ఒక బ్యాటర్‌గా, ఇంపాక్ట్ ప్లేయర్‌గా మాత్రమే ఆడే వీలు ఉంది.ప్రస్తుతం చూపుడు వేలి గాయంతో బాధపడుతున్నాడు సంజు. ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20 ఇంటర్నేషనల్స్ సిరీస్ సందర్భంగా శాంసన్ కుడి చూపుడు వేలికి గాయమైంది. దీనికి సర్జరీ చేసుకోవాల్సొచ్చింది. ఇందులో నుంచి అతను ఇప్పుడిప్పుడే కోలుకుంటోన్నాడు. వేలి గాయంతో వికెట్ కీపర్‌గా వ్యవహరించడం కష్టం.అందుకే ఇంప్టాక్ట్ ప్లేయర్‌గా మాత్రమే కొనసాగించాలని నిర్ణయించింది. అవసరమైన సమయంలో బ్యాటింగ్‌కూ దిగొచ్చు. తొలి మూడు మ్యాచ్‌ల తరువాత ఈ వేలి గాయం నుంచి పూర్తిగా కోలుకోగలిగితే మళ్లీ కేప్టెన్సీ పగ్గాలను అందుకుంటాడు.

ఈ నెల 23వ తేదీన ఆదివారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను ఢీ కొట్టనుంది రాజస్థాన్ రాయల్స్. 26న తన మలి మ్యాచ్‌లో కోల్‌కత నైట్ రైడర్స్, ఆ తరువాత 30వ తేదీన చెన్నై సూపర్ కింగ్స్‌తో తలపడాల్సి ఉంది. ఈ మూడు కూడా బలమైన జట్లేననడంలో సందేహాలు అక్కర్లేదు. రియాన్ పరాగ్ కేప్టెన్సీ కెపాసిటీ ఎలా ఉంటుందనేది దీనితో తేలిపోతుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఆ ఆనందాన్ని మాటల్లో చెప్పలేను



బ్రిటన్ పార్లమెంటులోని హౌస్ ఆఫ్ కామన్స్‌లో జరిగిన సత్కారంపై చిరంజీవి సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డు అందుకున్న అయన ఆనంద, వ్యక్తం చేసారు. తన ఆనందం గురించి చెప్పేందుకు మాటలు సరిపోవంటూ.. ఈ జర్నీలో భాగమైన కుటుంబ సభ్యులు, అభిమానులు, స్నేహితులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. “యూకే పార్లమెంట్ సభ్యులు, మంత్రులు, ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో.. నన్ను సత్కరించినందుకు హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది. ‘బ్రిడ్జ్ ఇండియా’ సంస్థ జీవిత సాఫల్య పురస్కారం నేను అందుకోవడం సంతోషంగా ఉంది. ఈ గౌరవం నన్ను మరింత ఉత్సాహంగా ముందుకెళ్లేలా చేస్తుంది” అని పేర్కొన్నారు.సినీ రంగానికి, సమాజానికి చిరంజీవి చేస్తున్న సేవలను గుర్తించి ఆయనకు ‘బ్రిడ్జ్ ఇండియా’ సంస్థ జీవిత సాఫల్య పురస్కారం అందజేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సినీ ప్రముఖులు చిరంజీవికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. యువీ క్రియేషన్స్, ‘విశ్వంభర’ చిత్ర బృందం సోషల్ మీడియా వేదికగా చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపాయి.

## చిరంజీవి 156 సినిమాలు చేస్తే పవన్ కల్యాణ్ కు నచ్చింది ఒకే ఒక్క సినిమా

మెగాస్టార్ చిరంజీవి అనే పేరు తెలుగు సినీ పరిశ్రమలో నాలుగు దశాబ్దాలుగా నిర్విరామంగా కృషిచేస్తోంది. క్యారెక్టర్ నటుడిగా, ప్రతి నాయకుడిగా పరిశ్రమలోకి ప్రవేశించి తర్వాత సుప్రీంహీరో అయ్యారు. ఆ తర్వాత మెగాస్టార్ చిరంజీవిగా మారిపోయారు. మెగాస్టార్ అనేది ఆయన ఇంటిపేరు అయిపోయింది. తన నృత్యాలు, పోరాటాలతో ఎంతోమంది అభిమానులు ఆకట్టుకొని తెలుగులోని అగ్ర కథానాయకుల్లో ఒకరిగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన వారసత్వాన్ని పవన్ కల్యాణ్, రామ్ చరణ్ కొనసాగిస్తున్నారు. పవన్ రాజకీయాల్లోకి వెళ్లగా, రామ్ చరణ్ పాన్ ఇండియా సినిమాలు చేస్తున్నారు. తమ్ముడి కొడుకు, చెల్లెలి కొడుకు, అల్లు కుటుంబం.. ఇలా అందరూ కలిపి 8 వరకు హీరోలుగా సినిమాలు చేస్తున్నారు.కేవలం ఒక్క సినిమానే నచ్చిందంటే ఆశ్చర్యం వేస్తుంది పవన్ కల్యాణ్ విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్న తర్వాత జనసేన పార్టీని స్థాపించి రాజకీయాల్లోకి వెళ్లారు. ప్రస్తుతం ఏపీకి ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు. చిరంజీవి



విశ్వంభర చిత్రంతో కలిపి 156 సినిమాలు చేశారు. తన 157వ సినిమాగా అనిల్ రావిపూడితో చేయబోతున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేయాలనే ప్రణాళికతో ఉన్నారు. అయితే చిరంజీవితోపాటు సినిమా షూటింగ్ లకు వెళ్లే పవన్ కల్యాణ్ తర్వాత నెమ్మదిగా తాను కూడా సినిమాల్లో నటించి పవర్ స్టార్ అయ్యారు. తన అన్న చిరు సినిమాలన్నింటిలో తనకు నచ్చింది ఒకే ఒక సినిమా అంటే ఆశ్చర్యం వేస్తుంది. పవన్ కల్యాణ్ ఓ సందర్భంలో ఈ విషయాన్ని స్వయంగా చెప్పారు.“ ఇన్నర్ వేర్ చూపించిన కీర్తి సురేశ్ ..జాకెట్ ఓపెన్ చేసి మరీ రచ్చ”చిరు అనగానే మనకు గుర్తుకొచ్చే మొదటి సినిమాచిరంజీవి అనగానే మనకు గుర్తుకొచ్చే మొదటి సినిమా ఖైదీ. చిరంజీవి కెరీర్ ను మలుపు తిప్పింది. సంచలన విజయం సాధినంచిన ఈ సినిమా అంటే పవన్ కల్యాణ్ కు బాగా ఇష్టం. ఈ తరహాలోనే ఓ సినిమా చేయాలని అనుకున్నారుకానీ కథ కుదరకపోవడంతో విరమించుకున్నారు. అటవీ నేపథ్యంలో ఓ సినిమా చేయాలని పవన్ కు ఇప్పటికీ ఉంది. కానీ భవిష్యత్తులో కూడా అది కుదిరేపనిలా అనిపించడంలేదంటున్నారు అభిమానులు. ఇప్పటికే పవన్ చేయాల్సిన సినిమాలు హరిహర వీరమల్లు, ఓజీ, ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలు పూర్తిచేయాల్సి ఉంది. అవి ఎప్పటికి పూర్తవుతాయో పవన్ కల్యాణ్ కే తెలియాలి.

# మగరాయుడిలా శోభిత .. అక్కినేని కోడలు ఇంత పని చేసింది ఏంటి..



అక్కినేని హీరో నాగ చైతన్య, తెలుగు హీరోయిన్ శోభిత ధూళిపాళ డిసెంబర్ 4న వివాహంతో ఒకటైన సంగతి తెలిసిందే. సమంతతో విడాకుల తీసుకున్న తర్వాత శోభిత ధూళిపాళతో నాగ చైతన్య రిలేషన్ మెయిన్‌టైన్ చేశారు.నాగ చైతన్య- శోభిత కలిసి చాలా చోట్ల దర్శనం ఇవ్వడంతో వీరు డేటింగ్‌లో ఉన్నారని అంతా కన్ఫర్మ్ చేసుకున్నారు. అందరు అనుకున్నట్టుగానే ఈ జంట సైలెంట్‌గా నిశ్చితార్థం చేసుకుని షాకిచ్చారు. వీరి పెళ్లి కూడా చాలా సింపుల్‌గానే జరిగింది.పెళ్లి అనంతరం శోభిత మాట్లాడుతూ ..నాగ చైతన్య భర్తగా రావడం తన అదృష్టమని తెలిపింది.పెళ్లి తర్వాత నూతన జంట టెంపుల్స్ విజిట్ చేశారు. పెళ్లి అనంతరం అటు నాగ చైతన్య తిరిగి తన సినిమాలతో బిజీగా అయిపోగా, ఇటు శోభిత సైతం సినిమా షూటింగ్‌ల్లో పాల్గొంటుంది.పెళ్లి తర్వాత ఇద్దరు తమ తమ సినిమాలతో బిజీగా మారారు.తండేల్ సినిమా విడుదల కావడంతో అటు నాగ చైతన్య కూడా ఫ్రీ అయ్యారు. దీంతో వీరిద్దరు తమ సినిమా షూటింగ్‌లకు కొంత గ్యాప్ ఇచ్చిన హనీమూన్ పీరియడ్‌ను ఎంజాయ్ చేశారు.ఇటీవలే వీరిద్దరు హనీమూన్‌కు సంబంధించిన ఫొటోలు , వీడియోలు వైరల్ అయ్యాయి. తాజాగా వీరిద్దరు ప్రఖ్యాత ‘వోగ్’ మ్యాగజైన్ కోసం ఫోజులిచ్చారు.ఈ ఫొటోలపై నెటిజన్లు తమదైనశైలిలో రియాక్ట్ అవుతున్నారు.మగరాయుడిలా శోభిత పైన కూర్చుంటే .. ఆడపిల్లలా నాగ చైతన్య కింద కూర్చున్నాడని మీలో ఎవరు భర్తనో ఎవరు భార్యనో అర్థం కావడం లేదంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తుండగా, నాగ చైతన్య బ్యూటిఫుల్.. శోభిత సో హ్యాండ్సమ్ అంటూ మరికొందరు నెటిజన్లు రియాక్ట్ అవుతున్నారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు , వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి.మరో వైపు నాగ చైతన్య తండేల్ సక్సెస్ కావడంతో, తన తర్వాత సినిమా పనుల్లో నిమగ్నమయ్యారు. విరూపాక్ష సినిమాకు దర్శకత్వం వహించినది కార్తీక్ వర్మ దండుతో ఓ సినిమా చేయడానికి నాగ చైతన్య గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు.దీంతో శోభితా ధూళిపాళ సైతం తన కెరీర్‌పై ఫోకస్ పెట్టింది. శోభితా ధూళిపాళ తన కొత్త సినిమా షూటింగ్‌లో పాల్గొంది. పెళ్లి తర్వాత శోభిత ధూళిపాళ తొలి సారిగా కెమెరా ముందుకు వచ్చారు.


# ఓటీటీలో అదరగొడుతున్న కొత్త సినిమా అసలు మిస్ కావద్దు



ఇటీవల కాలంలో ఓటీటీలో చిన్న సినిమాలు సత్తా చాటుతున్నాయి. కంటెంట్ ఉన్న సినిమాలకు ప్రేక్షకుల నుంచి మంచి ఆధారణ లభిస్తోంది. ముఖ్యంగా వెబ్ సిరీస్‌లు , చిన్న సినిమాలు, డబ్బింగ్ సినిమాలకు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ దక్కుతుంది.కంటెంట్ బాగుంటే చాలు తెలుగు ప్రేక్షకులు పరభాష సినిమాను సైతం నెత్తిన పెట్టుకుంటారనే విషయం తెలిసిందే.దీనిలో భాగంగానే బాసిల్ జోసెఫ్ నటించిన ‘పోన్‌మ్యాన్’ సినిమాకు తెలుగు ప్రేక్షకులు డిస్టెన్స్ మార్కులు ఇచ్చేశారు.’పోన్‌మ్యాన్’ సినిమా 2025 జనవరి 30న విడుదలైంది. ఈ సినిమాకి జోతీష్ శంకర్ దర్శకత్వం వహించారు. చిన్న పాయింట్‌తో అల్లుకున్న కథను , తెర మీద అద్భుతంగా చూపించారు.ఈ సినిమాకి విమర్శకుల ప్రశంసలు మరియు ప్రేక్షకుల ఆదరణ లభించింది.ఈ సినిమాలో బాసిల్ జోసెఫ్, సజిన్ గోపు, లిజోమోల్ జోస్, ప్రధాన పాత్రలు పోషించారు.ఈ సినిమా కథ కేరళలోని కొల్లాం అనే తీరప్రాంత పట్టణంలో జరుగుతుంది. చెల్లెలు స్టెఫీ పెళ్లి కోసం 25 సవర్ల బంగారం అద్దెకు తీసుకుంటారు.పెళ్లికి వచ్చిన చదివింపుల సొమ్ముతో ఆ బంగారం తాలూకు డబ్బులు తిరిగి ఇచ్చేద్దామనుకుంటారు. అయితే బంగారం కొనుగోలుకు డబ్బు సెట్ అవ్వదు. ఆ తర్వాత ఏం జరిగిందనేది మిగిలిన కథ. హీరోగా బాసిల్ జోసెఫ్ ప్రతి సినిమాతో నటుడిగా తన స్థాయిని పెంచుకుంటూ వెళ్తున్నాడు.ఈ సినిమాలో టైటిల్ పాత్ర పోషించిన బాసిల్.. తన క్యారెక్టర్‌లో జీవించిన విధానం గురించి ఎంత చెప్పినా తక్కువే. తాను నమ్మిన సిద్ధాంతం కోసం ఎంత దూరమైనా వెళ్లే ఓ సగటు మధ్యతరగతి వ్యక్తిగా బాసిల్ నటనకు ఎన్ని మార్కులు ఇచ్చిన తక్కువే అనిపిస్తోంది.ఈ సినిమాని అజిత్ వినాయక ఫిల్మ్స్ నిర్మించింది. ఈ సినిమాకి జస్టిన్ వర్గీస్ సంగీతం అందించారు.ఈ సినిమాకు సను జాన్ వర్గీస్ సినిమాటోగ్రఫీ అందించారు. నిధిన్ రాజ్ ఆరోల్ ఎడిటింగ్ బాధ్యతలు తీసుకున్నారు. మలయాళంలో సూపర్ హిట్‌గా నిలిచిన ఈ సినిమాను తెలుగులో కూడా డబ్ చేశారు. ప్రస్తుతం ఈ సినిమా జియో హాట్‌స్టార్‌లో తెలుగులో కూడా అందుబాటులో వచ్చింది.

ఈ సినిమా 3 కోట్ల బడ్జెట్ తో తీయగా, 18.30 కోట్ల వసూళు సాధించింది.మలయాళంలో సూపర్ హిట్‌గా నిలిచిన ఈ సినిమాను మీరు కూడా ఓసారి చూసేయండి.

# మార్కో’ ఫేమ్ హనీఫ్ అదేని తో దిల్ రాజు పాన్ ఇండియన్ మల్టీస్టారర్



అగ్ర నిర్మాత, తెలంగాణ ఎఫ్.డి.సి. ఛైర్మన్ దిల్ రాజు కి ఉన్న బ్రాండ్ ఇమేజ్ అందరికీ తెలిసిందే. దిల్ రాజు ప్రొడక్షన్స్ నుంచి ఓ సినిమా వస్తుందంటే క్వాలిటీ విషయంలో, కంటెంట్ విషయంలో అందరిలోనూ భారీ స్థాయిలో అంచనాలుంటాయి. అలాంటి దిల్ రాజు బ్యానర్ నుంచి ఓ క్రేజీ పాన్ ఇండియన్ మూవీ రాబోతోంది. ఈ చిత్రానికి హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మాతలుగా వ్యవహరించబోతున్నారు. సూపర్ డూపర్ హిట్ అయిన ‘మార్కో’ మూవీతో దర్శకుడు హనీఫ్ అదేని జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నాడు. ఆ క్రేజీ డైరెక్టర్‌తో దిల్ రాజు ప్రొడక్షన్స్ ఓ సినిమాను చేయబోతోంది. శిరీష్ ఈ మూవీకి సమర్పకుడిగా వ్యవహరిస్తారు. హై బడ్జెట్‌తో పాన్ ఇండియా మల్టీస్టారర్‌గా ఇది తెరకెక్కబోతోంది.

‘మార్కో’తో హనీఫ్ తనలోని మాస్, వయలెన్స్, యాక్షన్ యాంగిల్‌ను చూపించారు. ఇక ఇప్పుడు ఈయన తెలుగులోకి ఎంట్రీ ఇవ్వబోతోన్నారు. ఇక ఈ ప్రకటనతో తెలుగు ప్రేక్షకుల్లో అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. గురు ఫిల్మ్స్‌కు చెందిన సునీతా తాటి ఈ ప్రాజెక్ట్‌లో భాగస్వామి అయ్యారు. ఈ చిత్రం గురించి మరిన్ని వివరాలు త్వరలోనే తెలియజేయనున్నారు.

# టచ్ మీ నాట్ అంటున్న నవదీప్



నవదీప్ దీక్షిత్ శెట్టి ప్రధాన పాత్రలు పోషించిన మర్డర్ మిస్టరీ థ్రిల్లర్ సీరిస్ ‘టచ్ మీ నాట్’ ‘అశ్వత్థామ’ మూవీ ఫేమ్ రమణ తేజ తెరకెక్కించిన ఈ సీరిస్ లో బబ్లూ పృథ్వీరాజ్, కోమలి ప్రసాద్, సంచిత పూనాంచ, హర్షవర్ధన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఏప్రిల్ 4 నుండి ఇది జియో హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ కాబోతోంది. తాజాగా దీని ట్రైలర్ విడుదలైంది.‘టచ్ మీ నాట్’ ట్రైలర్‌ను గమనిస్తే ఈ సిరీస్ ఒక అత్యంత సున్నితమైన క్రైమ్ సంబంధిత విషయం చుట్టూ తిరుగుతుందని అర్థమౌతోంది. ట్రైలర్‌లో దీక్షిత్ శెట్టి సైకోమెట్రిక్ సామర్థ్యాలు కలిగిన పాత్రలో కనిపించాడు. అతను పోలీసులకు సహాయం చేస్తూ, బాధితుల తలలను తాకడం ద్వారా హంతకులను కనుగొనడానికి తన సైకోమెట్రీని ఉపయోగిస్తున్నట్లు చూపించారు. ఒక రహస్యం, అనేక ట్విస్ట్‌లతో సిరీస్ ముందుకు సాగుతుందని ట్రైలర్ చూస్తుంటే తెలుస్తోంది. ఈ రహస్యమైన క్రైమ్‌ను ఎవరు పరిష్కరిస్తారు? ఎవరు ఆ దెయ్యాన్ని వెంబడిస్తారు? అనేదే అసలు ట్విస్ట్. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్, ఆసక్తికరమైన క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డ్రామాగా రూపొందిన సీరిస్ పై తాజా ట్రైలర్ అంచనాలను మరింత పెంచింది.

# హీరో పాత్రకు ఆ స్టైల్ తీసుకొచ్చిందే పవన్‌కల్యాణ్..




సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా.. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ‘జాక్’ వైష్ణవి చైతన్య కథానాయిక. బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మాణంలో ఏప్రిల్ 10న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్రంలోని కిస్ సాంగ్‌ను గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర బృందం ఆసక్తికర విషయాలు పంచుకుంది. ప్రతి మనిషికి ఒక గోల్ ఉంటుంది. దాన్ని ఎలా సాధిస్తామనేది ముఖ్యం. అదే ఈ సినిమాలో చూపించారు. ఆడియన్స్‌కు వినోదాన్ని పంచడమే మా ముఖ్య ఉద్దేశం. ‘ఆరెంజ్’ సినిమాలో ఒక పాత్రలో నటించాను. ఇన్నేళ్ల తర్వాత బొమ్మరిల్లు భాస్కర్‌తో పని చేయడం అప్పటి రోజుల్ని గుర్తు చేసింది” అని సిద్ధూ జొన్నలగడ్డ అన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ“ప్రతి హీరో కెరీర్‌లో ఒక ప్రత్యేక పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుంది. నా కెరీర్‌కు టిల్లు పాత్ర అలా గుర్తుండిపోతుంది. రామ్‌చరణ్‌తో కలిసి ‘ఆరెంజ్’ సినిమాలో నటించాను. భవిష్యత్తులో అవకాశం వస్తే కచ్చితంగా చేస్తాను. ఆయనంటే నాకు చాలా ఇష్టం. నేను దర్శకుడి ప్రతిభ చూస్తాను. ఆయన హిట్ సినిమాలు తీస్తున్నారా,

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861